ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 కడప
శుక్రవారం 25 ఆగస్టు 2017

ముంచెత్తిన వాన..!

- కడప నగర లోతట్టు ప్రాంతాలు జలమయం
- పొంగిపొర్లిన మురుగు కాలువలు
- కలెక్టర్ బాబూరావు నాయుడు పరిశీలన



వర్షపు నీటితో జలమయమైన కడప ఆర్టీసీ కొత్త బస్టాండ్ రోడ్డు

వివరాలు మధ్య పేజీలలో

మోస్ట్ వాంటెడ్ ఎర్రడాన్

ఏటీఎం అరెస్టు

టీ సర్వర్‌గా జీవితం ప్రారంభించిన వ్యక్తి వందల కోట్లకు పడగలెత్తాడు. అండమాన్ దీవుల్లో ఫైవ్‌స్టార్ హోటల్‌లో టీ సప్లయర్‌గా, హౌస్‌కీపర్‌గా పనిచేసే ఈ సాధారణ వ్యక్తి ఎర్ర వాసన పసిగట్టాడు. అంతే వెనక్కు చూడకుండా ఎర్ర సామ్రాజ్యంలో అడుగు పెట్టి ఇరవైయేళ్ల పాటు యథేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగించారు. ఎర్రకోట్లకు పడగలెత్తారు. పోలీసుల కన్నుగప్పి ఎవరికీ అంతుచిక్కకుండా పలు దేశాల్లో స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకొని సుమారు 3 వేల టన్నుల ఎర్రచందనాన్ని అక్రమంగా రవాణా చేశారు. వందల కోట్ల రూపాయల విలువచేసే ఎర్ర చందనాన్ని స్మగ్లింగ్ చేస్తూ పోలీసులకు 20 ఏళ్ల నుంచి పట్టుబడకుండా తిరుగుతున్న మోస్ట్‌వాంటెడ్ ఎర్రడాన్ ఎటీ మైదీన్ (ఏటీఎం)ను కడప పోలీసులు బుధవారం రాత్రి మైదుకూరు మండలం, మైదుకూరు, బద్వేల్ రోడ్డులోని చెక్‌పోస్టు కూడలి వద్ద అరెస్టు చేశారు. ఇతని నుంచి 1.1 టన్నుల 68 ఎర్రచందనం దుంగ

(మిగతా 6వ పేజీలో)

6లో



ఏటీ మైదీన్

విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ

- జిల్లాలో 75 కేసులు
- 'ఎర్ర' కోట్లకు పడగలెత్తిన టీ సర్వర్
- 20 ఏళ్ల నుంచి స్మగ్లింగ్ దందా
- రూ.77.50 కోట్ల ఆస్తుల గుర్తింపు
- వెల్లడించిన కడప ఎస్పీ అట్టాడ బాబూజీ



1

వికాస్ హరిక్రిష్ణ వికాస్ హైస్కూల్ ఆధ్వర్యంలో



2

కడప ఎంజాయ్ ఐస్‌క్రీం ఆధ్వర్యంలో...



వివరాలు మధ్య పేజీలలో

3

కడప పతంజలి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో

పర్యావరణ హితమే 'ఆంధ్రజ్యోతి' అభిమతం

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సారధ్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ప్రజల నుంచి విశేష స్పందన

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి వినాయక చవితి నేపథ్యంలో కడప నగరంలో మూడు ప్రాంతాల్లో ఔత్సాహికుల సహకారంతో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసింది. మట్టి వినాయక విగ్రహాలు తీసుకున్న ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆంధ్రజ్యోతి చేపట్టిన కార్యక్రమం హర్షణీయమని, ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

1. కడప వికాస్ హైస్కూల్ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేస్తున్న టీడీపీ కడప నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి
2. కడప ఎంజాయ్ ఐస్‌క్రీం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపణీ చేస్తున్న పర్యాటకశాఖ జీఎం గోపాల్, కార్పొరేటర్ విజయలక్ష్మి
3. కడప పతంజలి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపణీ చేస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం రఘునాథనాయుడు

ప్రపంచ పర్యాటక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కడప, వైవీయూ : ప్రపంచ పర్యాటక దినోత్సవం 2017ను పురస్కరించుకొని యోగివేమన విశ్వవిద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ అత్తిపల్లి రామచంద్రారెడ్డి గురువారం టూరిజం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కడప జిల్లాలో పర్యాటక ప్రాంతాలు వున్నాయని, వాటిని అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టూరిజం డెవలప్‌మెంట్ అయితే ఆర్థికవనరులు సమకూరుతాయని, జిల్లా చరిత్ర, సామాజిక స్థితిగతులు తదితర అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. వచ్చే నెల 6, 7 తేదీల్లో వైవీయూ అనుబంధంగా వున్న డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాకు ఘనమైన చరిత్ర వుందని, యువత పర్యాటక పోటీలలో పాల్గొనాలని కోరారు. జిల్లా టూరిజం కోఆర్డినేటర్ కోటా మృత్యుంజయరావు మాట్లాడుతూ వారసత్వ సంపదను కాపాడడం అందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు కళలపై దృష్టి సారించాలని పోటీలలో పాల్గొనాలని కోరారు. వర్శిటీ అనుబంధ కళాశాలలో పోటీలు జరుగుతాయని అక్కడ ప్రతిభకనబరచిన వారికి వైవీయూలోని ఫైనార్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ఫైనల్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తామని అన్నారు.

పోటీల వివరాలను అన్ని డిగ్రీ కళాశాలలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం కమిటీ సభ్యులు తమ్మినేని శ్యాంస్వరూప్, డాక్టర్ బాషలు పాల్గొన్నారు.



టూరిజం 2017 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలో

కడపకు మూడోస్థానం



మూడోస్థానం కైవసం చేసుకున్న జిల్లా ఫుట్‌బాల్ జట్టు

కడప, స్పోర్ట్స్ : ఈ నెల 21వ తేదీ నుంచి 30 వరకు అనంతపురంలోని ఆర్‌డీటీలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో కడప జిల్లా మూడోస్థానం కైవసం చేసుకుంది. టోర్నమెంట్ మొదటి నుంచి చక్కటి ప్రతిభకనబరచిన టీమ్ మొదటి మ్యాచ్ నందు తూర్పుగోదావరిపై 6-1 గోల్స్, రెండోమ్యాచ్ క్రిష్ణ జిల్లాపై 6-0 గోల్స్‌తో రాణించి సెమీఫైనల్‌లో చోటు సాధించింది. అనంతరం మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో చిత్తూరుపై 4-1గోల్స్‌తో విజయం సాధించింది. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌హుసేన్ మాట్లాడుతూ జిల్లామూడోస్థానం కైవసం చేసుకోవడం గత ఇరవైఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషమని తెలిపారు. రాబోయే అండర్-17 టోర్నమెంట్‌లో క్రీడాకారులకు మరింత శిక్షణ ఇచ్చి జిల్లాలో ఫుట్‌బాల్‌లో మంచి క్రీడాకారులను తయారుచేస్తామన్నారు. శిక్షణ ఇచ్చిన కోచ్ హరి, శిక్షణకు క్రీడాపాఠశాల స్థలంను కేటాయించిన క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారికి ధన్యవాదాలు తెలిపారు. వీరితో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ మైకేల్ డానియల్ ప్రదీప్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు : ఈ నెల 31 నుంచి అనంతపురంలోని ఆర్‌డీటీలో జరుగు అండర్-14జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ముగ్గురు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

ఎంపికైన క్రీడాకారులు : పూజిత్, బన్ని, బాష.

ఖైదీలు చట్టాలపై అవగాహనను పెంపొందించుకోవాలి

సెంట్రల్ జైల్ విజిట్‌లో సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్

కడప లీగల్ : క్షణికావేశంలో తెలిసో తెలియకో తప్పులు చేసి జైలు జీవితాన్ని అనుభవిస్తున్న ఖైదీలు చట్టాలపై అవగాహనను పెంపొందించుకొని తద్వారా పరివర్తన చెందాలని సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన సెంట్రల్ జైలును విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలను సంప్రదించి వారితో మాట్లాడి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం కేంద్ర కారాగారంలోని ఉచిత న్యాయసలహా కేంద్రాన్ని సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించారు. అక్కడ ఉన్న పారాలీగల్ వాలంటీర్లకు, న్యాయవాదులకు వారు చేపట్టాల్సిన చర్యలపై తగిన సూచనలు ఇచ్చారు. అలాగే హాస్పెటల్‌ను తనకీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఖైదీలకు, ముద్దాయిలకు అందించాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చాలన్నారు. అలాగే తగు న్యాయసహాయం అందించాలన్నారు. ఖైదీల ఆరోగ్యంపట్ల తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన అహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆలీఖాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ విధుల్లోకి చేరిన డీఎస్పీ శ్రీనివాసులు

● వ్యక్తిగత కారణాలతో సెలవులో వెళ్లి వచ్చా...



విధుల్లో చేరిన డీఎస్పీ శ్రీనివాసులు

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు గురువారం తిరిగి విధుల్లో చేరారు. అనంతపురం పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చేయడం, ఆయన ఈనెల 14న బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. అయితే 19వ తేదీ ఆయన శాఖ ఉన్నతాధికారుల మౌళిక అదేశాలతో రిలీవ్ అయినట్లు వార్తలొచ్చాయి. దీనిపై డీఎస్పీ బదిలీ అంటూ అనేక కోణాల్లో కథనాలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వీటికి ఫుల్‌స్టాప్ పెడుతూ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గురువారం తిరిగి విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ తనను బదిలీ చేయలేదని, వ్యక్తిగత కారణాలతో మాత్రమే సెలవుపై వెళ్లినట్లు చెప్పారు. పత్రికల్లో వచ్చిన కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. తాను రాజకీయ నాయకుల ప్రమేయంతో డీఎస్పీగా ఇక్కడికి రాలేదని, ఉన్నతాధికారుల అదేశాలతో మాత్రమే వచ్చానని స్పష్టం చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రొద్దుటూరు వచ్చిన రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్‌ను కలిసినట్లు వివరించారు. ఉన్నతాధికారుల అదేశానుసారం విధులు నిర్వహిస్తానని, ప్రజలను, ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకుల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, అసాంఘిక కార్యకలాపాల ఏరివేతకు కృషి చేస్తానని డీఎస్పీ తెలిపారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా...


కడప, కోటిరెడ్డిసర్కిల్ : వినాయకచవితి పండుగ సందర్భంగా విగ్రహాల నిమజ్జనానికి అవసరమైనంత నీరు ఉన్న చెరువులు, కుంటలు ఎక్కడెక్కడ ఉన్నాయని వాటి ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయనే విషయాన్ని కలెక్టర్ స్వయానా పరిశీలించారు. పాత కడప చెరువును సందర్శించిన కలెక్టర్ నీటి నిల్వ ఏ మేరకు ఉందనే విషయాన్ని గ్రహించారు. ఇక్కడ తగినంత నీరు లేదని గుర్తించిన కలెక్టర్‌కు స్థానికులు కొందరు వారం రోజుల ముందుగా కేసీ నీటిని వదలితే తప్ప ఈ చెరువులోకి నీరు సమృద్ధిగా రాదనే గుర్తు చేశారు. నిమజ్జనం ఏయే రోజుల్లో చేస్తారనే విషయాలపై కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, ఆర్డీవో చిన్నరాముడు, తహసీల్దార్ ప్రేమంతకుమార్‌లతో చర్చించారు. ప్రత్యామ్నాయంగా నీరు పుష్కలంగా ఉండే ఇతర ప్రాంతాలను ఎంచుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జూదరుల అరెస్టు

కడప, క్రైం : కడప నగరం పకీరుపల్లెలో జూదమాడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఎస్ఐ యోగేంద్ర తెలిపారు. ఆయన వివరాల మేరకు చిన్నచౌకు ఎస్టీ కాలనీకి చెందిన సౌదాగిరి నాగముని, అరవిందనగర్‌కు చెందిన క్రిష్ణ, పెంచలరాజు, సుబ్బరాయుడు మరో నలుగురు జూదమాడుతున్నట్లు సమాచాంరం వచ్చింది. సీఐ రామక్రిష్ణ ఆదేశాల మేరకు సిబ్బందితో దాడి చేసి 8 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.26500లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

భూమి ఒకటే... పత్రాలు ముగ్గురికి

ముద్దనూరు: ఒకే భూమిపై ముగ్గురికి హక్కు పత్రాలున్న విచిత్రం ముద్దనూరులో బహిర్గతమైంది. ఆ భూమి ఎవరిది అనేది తేల్చే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో భూ తగాదాలు తప్పేలా లేవు. తాజాగా వెలుగుచూసిన సంఘటన వివరాలు ఇవీ... చిన్నదుద్యాల వాసి బోరెడ్డి శివశంకర్‌రెడ్డి డీకేటీ భూమిని రెవెన్యూ అధికారులు తారుమారు చేసిన విషయాన్ని వివరించారు. గ్రామంలో పంచాయితీ స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని, అధికారుల పరిశీలనలో నిర్ధారణ అయినా స్వాధీనం చేసుకోలేకపోతున్నారన్నారు. బొందలకుంట పరిధిలోని 573 సర్వే నంబర్ 3.05 ఎకరాల భూమి గతంలో బడుగువారిపల్లె వాసి కుంభకోణం వెంకటరామన్నకు ప్రభుత్వం డీకేటీ ఇచ్చింది. అయితే వారి వంశానికి చెందిన వారు ఎవరూ గ్రామంలో లేకపోవడంతో ఎటువంటి సంబంధం లేని చిన్నదుద్యాలకు చెందిన రాజశేఖర్‌రెడ్డి భూమి తనదని బొందకుంట గ్రామానికి చెందిన గాలెం సుబ్బయ్యకు విక్రయించారు. డీకేటీ భూములు అనుభవించుకోవాలే తప్ప అమ్మకూడదన్న ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కినట్లు తేటతెల్లమైందని ఆరోపణలున్నాయి. ఏవిధంగా పట్టాదారు పాస్‌బుక్ ఇచ్చారనే అనుమానాలు వెల్లడవుతున్నాయి. దీనిపై కడప గ్రీవెన్‌సెల్‌లో కలెక్టర్‌కు అర్జీ సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



రాజశేఖర్‌రెడ్డికి పిత్రార్జితంగా రెవెన్యూ రికార్డు

● తహసీల్దారు ఏమన్నారంటే...

బొందకుంటలోని 573 సర్వే భూమిపై ఆర్ఎస్ఆర్‌లో పట్టా ల్యాండ్‌గా ఉందని తహసీల్దారు రమ తెలిపారు. భూ యజమానితో మ్యుటేషన్ తీసుకుని పట్టాదారు పాస్‌బుక్ ఇచ్చామన్నారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డీకేటీ మంజూరు చేశారా అన్నదానిపై విచారిస్తున్నట్లు, డీకేటీ అని నిర్ధారణ అయితే పట్టాభూమిగా పాస్‌బుక్ పొందిన వారిపై చట్టరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అక్రమార్కులకు ఆనవాళ్లు ముగ్గురాయి గనులు

వేముల: మండల పరిధిలో లభించే ముగ్గురాయి అక్రమార్కులకు ఆనవాళ్లుగా మారాయి. ఎక్కడ ముగ్గురాయి కనిపిస్తే అక్కడ వేట మొదలుపెట్టడం అక్రమార్కులకు వెన్నతోపెట్టిన విద్య. ఇష్టానుసారంగా ముగ్గురాయిని అక్రమమార్గంలో తరలించడంలో వారికి మించిన ఘనులు మరొకరు ఉండరు. విచ్చలవిడిగా ముగ్గురాయిని అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు ముక్కునవేలేసుకుని చూడడం మినహా ఎలాంటి చర్యలు లేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు అప్పుడప్పుడూ నామమాత్రంగా దాడులు చేయడం, వారితో లబ్ధిపొందడం, ఎంతోకొంత ముగ్గురాయిని సీజ్ చేయడం, ఆ తర్వాత చేతులు దులుపుకోవడం మామూలే అనే ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. అక్రమ తవ్వకాల వలన ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో భారీగా గండిపడుతోంది. వివరాల్లోకెళితే .... వేముల, భూమయ్యగారిపల్లె, కొత్తపల్లె తదితర గ్రామాల్లో ముగ్గురాయి విరివిగా లభిస్తుంది. ముగ్గురాయి వెలికి తీయడానికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. వేముల మండల పరిధిలో అనుమతులు ఉండి తవ్వకాలు జరిపే వారికంటే అనుమతులు లేనివారే ఎక్కువగా ఉన్నారు. అనుమతులు ఉన్నా లేకున్నా చాలా మంది ముగ్గురాయిని వెలికి తీసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. అలా తరలించేందుకు సంబంధిత శాఖ నుంచి అనుమతులు, రాయల్టీలు పొందాల్సి ఉంది. వందల ఎకరాల్లో నిల్వ ఉన్న ముగ్గురాయి మార్కెట్‌కు తరలిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వా ఆదాయానికి భారీగా గండి పడుతోంది. వేల టన్నులు ముగ్గురాయి వెలికితీసి కేవలం రాయల్టీని అడ్డుపెట్టుకుని వందల టన్నులు మార్కెట్‌కు తరలిస్తున్నారని విమర్శలున్నాయి. అంతేకాకుండా మిగిలిన ముగ్గురాయి దొడ్డిదారిన రవాణా సాగిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనేది బహిరంగ రహస్యం.



అక్రమంగా వెలికితీస్తున్న ముగ్గురాయి

సర్వశక్తులు ఒడ్డినా టీడీపీదే విజయం

బ్రహ్మంగారిమఠం: నంద్యాల ఉపఎన్నికలో జగన్ సర్వశక్తులు ఒడ్డినా తెలుగుదేశం గెలుపును నిరోధించలేరని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బి.మఠం మండలం సోమిరెడ్డిపల్లె పంచాయితీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆగస్టు 9 నుంచి 21వ తేదీ వరకు 12రోజులు నంద్యాలలో మకాం వేసి నిరాటంకంగా ప్రచారం చేసినా పులివెందుల, కడప వైసీపీ శ్రేణులు, శిల్పా సమీప బంధువులు సైతం డబ్బు పంచుతూ అడ్డంగా దొరికినా మద్యం ఏరులై పారించినా, తన చానల్ ద్వారా అసత్య ప్రచారం చేపట్టినా నంద్యాలలో వైసీపీకి ఓటమి తప్పదన్నారు. తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమన్నారు. జగన్, రోజా మాట్లాడిన, నీచ, ఆటవిక భాష చంద్రబాబుపై జగన్ వాఖ్యలు, భూమా ఆఖిలప్రియపై రోజావాడిన పదజాలాన్ని సంస్కారవంతులైన, విజ్ఞులైన నంద్యాల ఓటర్లు తిరస్కరిస్తూ తీర్పు ఇవ్వబోతున్నారని జోస్యం పలికారు. నాడు కడపలో బీటెక్ రవి విజయం, నేడు కర్నూలుజిల్లా నంద్యాలలో భూమాబ్రహ్మానందరెడ్డి విజయంతో రాయలసీమ జిల్లాలో వైసీపీ పునాదులు కదలబోతున్నాయన్నారు. ఎన్నికల అనంతరం వైసీపీకి 30వేల మెజారిటీ వస్తుందని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రకటించారని, కౌంటింగ్ అనంతరం వైసీపీ ఓడిపోయాక నంద్యాల నడి వీధుల్లో ప్రజాస్వామ్యం కూని అయిందని ప్రకటిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల అనంతరం జగన్‌ను మానసిక చికిత్స కోసం మెంటల్ ఆస్పత్రికి పంపక తప్పని పరిస్థితి వస్తుందన్నారు. సమావేశంలో టీడీపీ మండలనేత పోచంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్షుడు ఆవుల దస్తగిరినాయుడు, టీడీపీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి రామానాయుడు, టీడీపీనేతలు బాలగాని నారాయణయాదవ్, పెసల మల్లికార్జునరెడ్డి, పాల్గొన్నారు.



పాత్రికేయులతో మాట్లాడుతున్న రెడ్యం

పుట్టింటికి వెళ్ళిందనీ... భర్త ఆత్మహత్య

రాజంపేట టౌన్: భార్య పుట్టింటికి వెళ్లడంతో జీర్ణించుకోలేని బాహ్మణపల్లె వాసి కసిరెడ్డి సుబ్బారెడ్డి(45) విషగుళికలు తిని మృతి చెందాడు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల్లోకెళితే... కసిరెడ్డి సుబ్బారెడ్డికి ప్రవీణతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు. మద్యానికి బానిసైన సుబ్బారెడ్డి రోజూ తాగి వచ్చి కుటుంబ పోషణను పట్టించుకోకుండా ఉండేవాడు. కాగా ఇటీవల భార్య అమ్మగారింటికి వెళ్ళింది. దీనిని జీర్ణించుకోలేక గురువారం బ్రాహ్మణపల్లెలో విషగుళికలు మింగాడు. విషయం తెలుసుకున్న స్థానికులు రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఇంట్లో కుటుంబ కలహాలు, పోషణ పట్టించుకోకపోవడంతోనే భార్య పుట్టింటికి వెళ్ళిందని బంధువులు తెలిపారు. కాగా మన్నూరు పోలీస్‌స్టేషన్‌లో మృతి విషయం తెలిసిందని ఇంకా ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

యువతి ఆత్మహత్య

కొండాపురం: తాళ్లప్రొద్దుటూరులో మల్లీశ్వరి (27) అనే వివాహిత ఉరివేసుకుని గురువారం తెల్లవారుజామున మృతిచెందింది. భర్త శేఖర్‌తో తరచూ గొడవపడుతుండేవారని, ఇందులో భాగంగా బుధవారం రాత్రి కూడా గొడవపడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరివేసుకుని మృతిచెందినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



మృతిచెందిన మల్లీశ్వరి

హత్య కేసులో మరొకరి అరెస్టు

ప్రొద్దుటూరు క్రైం: మోరగుడి వాసి మారుతీ ప్రసాద్‌రెడ్డి హత్యకేసులో ఐదో నిందితుడు రామసుబ్బారెడ్డిని అరెస్టు చేసినట్లు ప్రొద్దుటూరు డీఎస్పీ ఎ.శ్రీనివాసులు తెలిపారు. మే 25న మార్కెట్‌యార్డు సమీపంలో మారుతీ ప్రసాద్‌రెడ్డిని ప్రత్యర్థులు కిరాయిహంతకులతో కలిసి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితులను ఇదివరకే పోలీసులు అరెస్టు చేశారు. ఈ హత్యలో మారుతీప్రసాద్‌రెడ్డిని హత్య చేయాలని ప్రోత్సహించిన వారిలో రామసుబ్బారెడ్డి ఒకరని, ఇతను ఇంతకాలం అజ్ఞాతంలో ఉన్నాడని డీఎస్పీ తెలిపారు. కాగా రాబడిన సమాచారంతో రామసుబ్బారెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ రిమాండుకు అదేశించారని డీఎస్పీ తెలిపారు.

స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

కమలాపురం రూరల్: విద్యా రంగంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల దోపిడీని చట్టబద్ధం చేసేందుకు ఉపకరించే స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చట్టం అమలులోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ చట్టం ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు చెంచిరెడ్డి, జిల్లా కార్యదర్శి మునివర్ధన్ కుమార్, మండల శాఖ అధ్యక్షుడు మధుసూదనరెడ్డి, కార్యదర్శి చంద్ర ఓబుళరెడ్డి, గౌరవాధ్యక్షడు శ్రీనివాసులు, సాంబశివుడు, నారాయణ, రామచంద్రారెడ్డి, అబ్దుల్ సత్తార్, జాకీర్ హుస్సేన్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
రాజంపేట
4
కడప • శుక్రవారం 25 ఆగస్టు 2017
రాజంపేట • సిద్ధవటం • ఒంటిమిట్ట • నందలూరు • వీరబల్లి • టి.సుండుపల్లె

మట్టిగణపతి ప్రతిమలు పంపిణీ



రాజంపేట టౌన్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజంపేట సాయి నగర్‌కు చెందిన సుంకర సుబ్బరాయుడు, గంగనపల్లె వెంకటరమణలు గురువారం మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. మట్టి గణపతి మహాగణపతి అంటూ 1000మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, హైమావతి, భరత్, మౌనిక, సురేష్, వేమయ్య పాల్గొన్నారు.

రాజంపేట, రైల్వేకోడూరులలో భారీ వర్షం

●జలమయమైన లోతట్టుప్రాంతాలు ● స్తంభించిన జనజీవనం ●చెరువులు, కుంటల్లోకి ఒక మోస్తరుగా చేరిన నీరు ●అన్నదాతల్లో ఆనందం



రాజంపేటలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం



వర్షంతో చెరువును తలపిస్తున్న పట్టణంలోని ఓ వీధి



రాజంపేట మండలం తాళ్ళపాక చెరువులో చేరిన వరదనీరు

రాజంపేట

రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 9గంటల వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో జనజీవనానికి తీవ్ర ఇబ్బందులు కలిగాయి. కాగా వర్షంతో చెరువులు, కుంట ల్లో ఒక మోస్తారుగా నీరు చేరింది. వాగుల్లో, వంకల్లో కూడా కొద్దిపాటి నీరు చేరడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వారం రోజులుగా రాజంపేట, కోడూరు ప్రాంతంలో ప్రతి రోజూ వర్షం కురుస్తూనే ఉండడంతో ఈ ప్రాంత నేల బాగా తడిసి ఉండడంతో గురువారం కురిసిన వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచి వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలి గాయి. ఇటీవల వర్షాలు లేక చేతికి పంట చేతికందే సమ యంలో అరటి, బొప్పాయి తోటలు పార్శికంగా దెబ్బతిన్నా యి. బోరుబావుల్లో నీరు 1000అడుగులకు ఇంకిపోయింది. ఈ సమయంలో వర్షాలు కురుస్తూ ఉండటంతో బోరు బావుల్లో భూగర్భజలాలు పెరిగాయి. దీని వల్ల పండ్లతో టల రైతులకు సాగు నీరు ఇబ్బంది లేకుండా పోయింది. అదే విధంగా పల్లెల్లో పుష్కలంగా తాగునీరు లభించనుం ది. ఖరీఫ్ సీజన్‌లో భాగంగా బోరుబావుల కింద భూగ ర్భజలాలు పెరగడంతో అరటి తదితర పంటలను సాగు చేయనున్నారు. స్వల్పకాలిక పంటలైన నూగులు, సజ్జలు తదితర పంటలు సాగు చేయడానికి అన్నదాతలు సంసిద్ధులవు తున్నారు.

ఎడతెరిపిలేని వర్షం

కాగా గురువారం రాత్రి 10 గంటల నుంచి రాజంపేట పట్టణంలో ఉరుములు, మెరుపుల తో భారీవర్షం కురిసింది. మధ్యలో కాస్త వర్షం తగ్గినట్లుయి కనిపించినా శుక్రవారం తెల్లవా రు జామువరకు కురుస్తూనే ఉండడంతో చె రువులు, కుంటలకు భారీగా నీరొస్తోంది.

ఆ భూమికి పట్టా ఉంది

ఒంటిమిట్ట : మండలంలోని పెద్దకొత్తప ల్లె గ్రామంలో తాను ఎలాంటి భూ ఆక్రమ ణకు పాల్పడలేదని సర్వేనెంబర్ 240/2, 152/1లలోని భూమి ప్రభుత్వానిది కాదని, తమకు పట్టా ఉందని అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఒకప్రకటనలో తెలిపారు. తమ గ్రామానికి చెందిన కొందరు గిట్టని వ్యక్తులు తనపై జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారంతో ఫిర్యాదు చేశారని ఆయన వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు

సుండుపల్లె: గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్క రించేందుకే రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డీటీ పరమేశ్వరరావు తెలిపారు. గురువారం తిమ్మసముద్రంలో రెవెన్యూశాఖలో రైతు సేవల కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్, భూమి కొలతలు వంటి వాటిపై 16 వినతులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంతి, వీఆర్‌వో శంకర్‌స్వామి, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాగ్రైడ్

రాజంపేట

సమద్ :వివేకం
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మ
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

క్లస్టర్ గ్రామకార్యదర్శులకు సెల్‌ఫోన్‌లు

సిద్దవటం : మండల పరిధిలోని క్లస్టర్ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామ కార్యద ర్శులకు ప్రభుత్వ నిధులతో సెల్‌ఫోన్ లు మంజూరు చేస్తున్నామని ఎంపీడీవో జయసింహ, ఈవోపీఆర్‌డి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం ఎంపీడీవో కార్యాలయం లో గురువారం మాధవరం గ్రామ పంచాయ తీ కార్యదర్శి వెంకటేశ్వర్లకు సెల్‌ఫోన్ పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 7 క్లస్టర్‌లు ఉన్నాయని వారందరికీ ఆయా గ్రామ పంచా యతీ నిధులతో సెల్‌ఫోన్‌లు మంజూరు చేస్తామన్నారు.
ఈ పంచాయతీలలో భాగంగా గ్రామ పం చాయతీకి సంబంధించి పనులు ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు సెల్‌ఫోన్ ద్వారా పనులు చేయాలని ప్రభుత్వ ఆదేశా లు ఇచ్చార న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.నరసిం హారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జవహార్‌బాషా పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో డీఆర్‌డీఏ పీడీ పల్లె నిద్ర



పల్లె నిద్రలో గిరిజనులతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

ఓబులవారిపల్లె : మండలంలోని బాలిరె డ్డిపల్లె పంచాయతీ బాలాజీనగర్ గిరిజన కాలనీలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజె క్టు డైరెక్టర్ వై.రామచంద్రారెడ్డి గురువారం రాత్రి పల్లె నిద్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా పీడీ గిరిజనులతో పలు సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీ, తాగునీరు విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాధమిక విద్య, ఆరోగ్యం, పోషణ, సీహెచ్‌జీల పనితీరు రుణాలు, గృహని ర్మాణం, పారిశుధ్యం రేషన్‌కార్డులు, పింఛన్ లు, భూ సమస్యలు, ఉపాధి తదితర సమస్య లపై చర్చించారు. ఇందుకు కొన్ని సమస్య లపై డీఆర్‌డీఏ పీడీకి గ్రామస్తులు వివరిం చారు. పరిష్కారం కాని సమస్యలపై పీడీ స్పందించారు. కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్టు అభివృద్ధి సంస్థ యాంకర్ పర్సన్ మల్లికార్జునరాజు ఏపీఎం రామచం ద్రయ్య క్లస్టర్ ఏపీఎం నరసింహులు, సీసీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభిస్తున్న నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శనం

సుండుపల్లె: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్య దర్శి డాక్టర్ వై. సుదర్శనం, మహాజన సో షలిస్టు పార్టీ నాయకుడు పల్లం నాగేంద్ర, మాలమహానాడు అధ్యక్షుడు నారాయణ, వైసీపీ నాయకుడు ఆరెంరెడ్డిలు తెలి పారు. గురువారం రాయవరం గ్రామ పం చాయతీ బండివాండ్లపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వై. సుద ర్శనం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు బీఆర్ అంబేద్కర్ అని తెలి పారు. అంటరాని తనాన్ని అనుభవించి అగ్రవర్ణాల ఆధిపత్యానికి గురై ఎన్నో అవమా నాలు ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని ర చించి ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చిన మహనీయుడు డాక్టర్ బీఆ ర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఎం ఎస్‌పీ రాష్ట్ర నాయకుడు పల్లం నాగేంద్ర గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో వాడవాడలా రాజ్యాంగ ని ర్మాత విగ్రహాలు వెలిసేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు మంగిరి రమణయ్య, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకుడు పల్లం తాతయ్య, దళిత నాయకులు యల్లయ్య, గాలి ప్రతాప్, న్యాయవాదులు రెడ్డెయ్య, ఈశ్వరయ్య, పల్లం సురేష్, జయరాం, ప్రభాకర్, రామచంద్ర, సందీప్, రాజ్‌కుమార్, మాలమహానాడు నాయకులు మనోహర్, దండోర నాయకులు రామాంజు లుమాదిగ పలువురు ప్రజా సంఘ నాయ కులు, స్థానికులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు సర్వం సిద్ధం



ర్యాలీ నిర్వహిస్తున్న రీజెన్సీ నలందా విద్యార్థులు

రాజంపేట టౌన్ : వినాయక చవితి పండుగ పర్వదిన వేడుకలకు రాజంపేట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయి. శుక్రవారం పట్టణంలోని కొలిమివీధి, విద్యుత్‌నగర్, ఎర్రబల్లి, మన్నూరు, అమ్మవారి శాల, శివాలయం ఎదురు వీధి, బోయపాలెం, ఈడిగపాలెం, మంగళమిట్ట తదితర చోట్ల నిర్వాహకులు వినాయక మండపాలు ముస్తాబు చేసి విగ్రహాల ప్రతిష్ఠ చేస్తున్నారు. ఇప్పటికే వినాయక విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేశారు. ప్రజలు వినాయక పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవడానికి గురువారం ఉదయం నుంచే చవితి వేడుకలకు పూలు, పండ్లు పత్రి తదితర వస్తు సామగ్రి కొనుగోలు చేశారు. పండగ పర్వదినం సందర్భంగా రాజంపేటలోని దుకాణాలు, పండ్లషాపులు కళకళలాడాయి.

రీజెన్సీ నలందాలో ముందస్తు చవితి వేడుకలు

వినాయక చవితిని పురస్కరించుకొని రాజంపేట రీజెన్సీ నలందాలో గురువారం ముందస్తుగా సీఏవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. చిన్నారులచే స్వయంగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఏవో మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతిలో బాగాలన్నారు. రసాయనలు కలిపిన వినాయక ప్రతిమలను వాడటం వలన వాతావరణ కాలుష్యం జరుగుతుందని, అందువల్ల విద్యార్థులచే మట్టితో ప్రతిమలను తయారు చేయించామన్నారు. మట్టి వినాయక ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వెంకటేష్‌నాయుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టి గణపతి.. మహా గణపతి

రాజంపేట ఫ్యూచర్‌మైండ్ స్కూల్ విద్యార్థులు రాజంపేటలో మట్టి గణపతి.. మహా గణపతి అంటూ ర్యాలీ నిర్వహించి కరస్పాండెంట్ నందకిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్‌ఆఫ్‌ప్యారిస్, రసాయనిక మందులతో తయారు చేసిన విగ్రహాలతో భూగర్భజలా లు, వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలు వివిద జబ్బులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలకు తరలిన గణనాథులు

సుండుపల్లె: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలకు గణపయ్యలు గురువారం తరలివెళ్లారు. ట్రాక్టర్లు, వాహనాల్లో గ్రామస్తులుమండల కేంద్రానికి వచ్చి వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన బొజ్జగణపయ్యల ప్రతిమలను తరలించారు. గణపతిపప్పా మోరియా అంటూ గణనాధుని స్మరించుకుంటూ ఎంతో ఉత్సాహంగా గణపతి ప్రతిమలను తీసుకెళ్లారు. మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రానికి సుమారు 50 మంది వినాయక ప్రతిమల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు.



రాజంపేటలో ర్యాలీ చేస్తున్న ఫ్యూచర్‌మైండ్ విద్యార్థులు

ఉత్సవాలకు మండపాలు ముస్తాబు



ఒంటిమిట్టలో గణేష్ ఉత్సవాల కోసం ఏర్పాటైన మండపం

ఒంటిమిట్ట : మండలంలో శుక్రవారం నుంచి జరిగే గణపతి ఉత్సవాలకు వాడవాడలా మండపాలు ముస్తాబయ్యాయి. కడప, రాజంపేట, మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి గణనాథుని విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా 5నుంచి 10అడుగుల వరకు ఎత్తు కలిగిన విగ్రహాలకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు కొనుగోలు చేసి మండపాలకు తీసుకువచ్చారు. ఒంటిమిట్ట, కొత్తమాధవ రంలలో అత్యధికంగా సుమారు 20 విగ్రహాలను ఏర్పాటు చేస్తుండగా మండల వ్యాప్తంగా మరో 30 నుంచి 40దాకా విగ్రహాలను కొలువు దీర్చుతున్నారు. ఉత్సవాలలో ముగ్గుల పోటీలు, ఉట్టి, కబడ్డీ పోటీలతో భరత నాట్యం, సంగీత విభావరి ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాలకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్‌ఐ ధనుంజేయుడు సూచించారు.


విప్ మేడా చవితి శుభాకాంక్షలు



మాట్లాడుతున్నప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట : రాజంపేట నియోజకవర్గ ప్రజలకు రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలను గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాల న్నారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా దేవుడు కరుణించాలన్నారు. నియోజకవర్గంను అన్ని రకాల అభివృద్ధి చేసేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించి అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

వినాయక నిమజ్జన మడుగులను పరిశీలించిన డీఎస్పీ



పెనగలూరు వద్ద మడుగు, సిద్దవటం పెన్నానదిలో నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రాజేంద్ర

రాజంపేట : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పలు చోట, గ్రామాల్లో, మండలాల్లో ఏర్పాటు చేసి ఉన్న వినాయక ప్రతిమలను నిమజ్జనం సందర్భంగా మడుగులను రాజంపేట డీఎస్పీ రాజేంద్ర గురువారం పరిశీలించారు. ఉదయం హత్యరాల, సిద్దవటం, పెనగలూరు ఎన్.ఆర్.పురం మడుగులతో పాటు తదితర మడుగులను డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీసులకు సూచనలు ఇవ్వడం జరిగిందని, రూట్ల వారీగావినాయక నిమజ్జనాలు చేసుకోవాలని,అందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగే విధంగా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మన్నూరు సీఐ మురళీనాయక్, ఒంటిమిట్ట సీఐ రవికుమార్‌తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

విగ్రహాలకు అనుమతి తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

నందలూరు : వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని ఒంటిమిట్ట సీఐ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఏ గ్రామంలో ఎక్కడ, ఎవరి ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్ని అడుగుల ఎత్తు విగ్రహాలు తెప్పిస్తున్నారు, ఎన్ని రోజులు పూజలు నిర్వహిస్తారనేది ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమాచారం ఇవ్వాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో వినియోగించే మైకులు, ఊరేగింపులకు డీఎస్పీ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. భక్తి శ్రద్ధతో శాంతియుత పద్ధతులతో పండుగలు చేసుకోవాలన్నారు. వేడుకల్లో అల్లరి చేసినా, గొడవలు సృష్టించినా ఉత్సవ కమిటీ ప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం ఎక్కడ చేసేది ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శివాజీగణేషన్‌రావు, పోలీసులు హేమాద్రి, శివనాగేంద్రలు పాల్గొన్నారు.

వరకట్నంపై కేసు నమోదు

సుండుపల్లె: సుండుపల్లె పంచాయతీ పెద్దబలిజపల్లెకు చెందిన భానుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త ప్రకాష్‌తో పాటు అత్తపైన వరకట్నం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు... భానుప్రియ, ప్రకాష్‌లకు 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. అయితే భర్త కువైట్‌లో ఉంటున్నా తనను, తన పిల్లలను పట్టించుకోకుండా పోవడంతో పాటు తనను అదనపు కట్నం తెమ్మని తన అత్త, భర్త తీవ్రంగా వేధిస్తున్నారని తెలిపారు. భానుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరకట్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మోస్ట్ వాంటెడ్ ఎర్రడాన్ ఏటీఎం అరెస్టు



మైదీన్‌ను తీసుకువస్తున్న పోలీసుల

స్వాధీనం చేసుకున్న దుంగలు, వాహనాలు, నగదు





(మొదటి పేజీ తరువాయి)

లతోపాటు రూ.కోటి విలువైన రెండు బీఎం డబ్ల్యు కార్లు, రూ.13 లక్షలు విలువైన రెండు నిస్సాన్ కార్లు, రూ.6 లక్షలు విలువైన టాటా జినాన్‌పికప్ వాహనంతో పాటు రూ.54640 నగదు, 13 ఏటీఎం కార్డులు, నాలుగు సెల్ ఫోన్లు, ఒక వాచ్, విలువైన మూడు జతల చలువ కళ్లద్దాలు, ఒక క్యాలిక్యులేటర్, సూట్‌కేసుతోపాటు వివిధ బ్యాంకులకు చెందిన 12 చెక్‌బుక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఏటీ ఎంతో పాటు తమిళనాడు, పాండిచ్చేరి కరైకల్ జిల్లాకు చెందిన ఎ.జహబర్‌సాధిక్, ఏజే కమాల్‌బాషలను అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్పీ అట్టాడ బాబూజీ, ఏఎస్పీ (పరిపాలన) శ్రీనివాసరెడ్డి, ఫ్యాక్షన్‌జోన్ డీఎస్పీ శ్రీనివాసులు, మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటీఎంకు సంబంధించిన పలు వివరాలు వెల్లడించారు. ఎస్పీ బాబూజీ వివరాల మేరకు ఏటీ మైదీన్ పలు దేశాలకు చెందిన స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకున్నాడు.

తమిళనాడు రాష్ట్రం నాగపట్నం జిల్లా నాగూరుకు చెందిన ఈయన ప్రస్తుతం చెన్నైలోని ఎగ్మోర్‌లో నివాసం వుంటున్నాడు. పదోతరగతిలో ఫెయిలైన ఆయన 1987లో అండమాన్‌కు వెళ్లి అక్కడ ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో టీ సప్లయర్‌గా, హౌస్‌కీపర్‌గా పనిచేసేవాడు. హోటల్‌లో పనిచేసే కాలంలో సింగపూర్ నుంచి వ్యాపార రీత్యా వచ్చి ఆ హోటల్‌లో బస చేసే భార్యాభర్తలతో పరిచయాలు ఏర్పడ్డాయి. తరువాత సింగపూర్ వ్యాపార జంట సహాయంతో సముద్రపు చిప్ప (సీషెల్స్)లను విదేశాలకు ఎగుమతి చేయడం ప్రారంభించి అనుభవం సంపాదించాడు. 1990లో అండమాన్ నుంచి తిరిగి చెన్నైకు చేరుకొని మైదీన్ ఎక్స్‌పోర్టు అండ్ ఇంపోర్ట్స్ పేరిట ఎగుమతి దిగుమతి వ్యాపారం ప్రారంభించారు. ఆ సమయంలో మయన్మార్ నుంచి చెన్నై రెడ్‌హిల్స్‌కు వచ్చి స్థిరపడ్డ ఎర్ర చందనం స్మగ్లర్‌తో పరిచయం ఏర్పరచుకున్నాడు. ఆ స్మగ్లర్లు ఏటీఎం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం గురించి తెలుసుకొని ఎర్రచందనాన్ని చైనా, దుబాయ్, మలేసియా, సింగపూర్, హాంకాంగ్ తదితర దేశాలకు తరలించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏటీ మైదీన్ అక్కడ నుంచి ఎర్రచందనం ఎగుమతి చేయడంతో పాటు చైనాలో ఎర్రచందనాన్ని విక్రయించడంలో అనుభవం గడించాడు.



విదేశీ స్మగ్లర్లతో సంబంధాలు

ఎర్రచందనం స్మగ్లింగ్ ప్రారంభించాక చెన్నైకు చెందిన విదేశాల్లో స్థిరపడ్డ స్మగ్లర్లు, చైనాకు చెందిన సంతానమీరన్ అలియాస్ చందన్‌మీరన్, దుబాయ్‌కు చెందిన సాహుల్ అమీన్ అలియాస్ సాహుల్‌బాయ్ అలియాస్ కసిమేరు సాహుల్, సింగపూర్‌కు చెందిన సుబ్రమణ్యం, జవహర్ హుసేన్, హనీఫాలతో పాటు హాంకాంగ్, మలేషియా దేశాలకు చెందిన స్మగ్లర్లతో సంబంధాలు నెరిపాడు. చైనా, హాంకాంగ్, సింగపూర్, మలేషియా, దుబాయ్‌లోని స్మగ్లర్లకు ఇండియాలోని పలువురు అంతర్జాతీయ స్మగ్లర్ల మధ్య కీలకంగా మారాడు. 20 ఏళ్లుగా ఎర్రచందనం స్మగ్లింగ్ సాగిస్తూ వచ్చాడు. దేశంలోని తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాల్లోని స్థానిక స్మగ్లర్ల నుంచి దుంగలను కొనుగోలు చేసి దుబాయ్, సింగపూర్, మలేషియా, నేపాల్, భూటాన్, టిబెట్, చైనా దేశాలకు అక్రమంగా తరలించి వందల కోట్ల రూపాయలు సంపాదించాడు. అంతేకాదు చైనా స్మగ్లర్లతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని కంటైనర్లలో హాంకాంగ్, మలేషియా, సింగపూర్, దుబాయ్‌లకు ఎర్రచందనం తరలించేవాడు. అక్కడ సాహుల్‌బాయ్, దావూద్‌జాకీర్, సింగపూర్ సుబ్రమణ్యం తదితర స్మగ్లర్లకు దుంగలను విక్రయించేవాడు. ఎర్రచందనం స్మగ్లింగ్ కార్యకలాపాల ద్వారా అంతర్జాతీయ స్మగ్లర్ అయిన చైనాకు చెందిన చెన్, లీ, చాయ్, జస్‌బర్గ్, హాంగ్‌కాంగ్‌కు చెందిన జిమ్మి,అరుణ్‌తో పాటు సింగపూర్‌కు చెందిన అలీమ్, కాశీనాథన్, హనీఫా, సాధిక్ జేమ్స్, దుబాయ్‌కు చెందిన మౌలా, ఇర్ఫాన్, శంకర్, సాహుల్, హమీద్‌లతో సంబంధాలు ఏర్పరచుకున్నాడు.

విలాసవంతమైన జీవనం

ఏటీ మైద్దీన్ విలాసవంతమైన జీవితం గడుపుతుంటాడు. అతి ఖరీదైన కార్లలో తిరుగుతూ స్టార్ హోటళ్లలో బసచేస్తూ బంగ్లాలలో గడిపేవాడు. ఇప్పటివరకు దుబాయ్, మలేషియా, సింగపూర్, హాంకాంగ్, చైనా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నేపాల్, బర్మా, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్ తదితర 11 దేశాల్లో తిరిగాడు. 40 సార్లకు పైగా సింగపూర్‌కు, 20సార్లు దుబాయ్‌ను సందర్శించాడు. టీ అమ్మే స్థాయి నుంచి వందల కోట్లకు అధిపతి అయ్యాడు.

ఏటీ మైదీన్ జిల్లాలోని పేరుమోసిన స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డితో కూడా సంబంధాలు కలిగి వున్నాడు. అలాగే దర్బార్‌బాషతో పాటు మరి కొందరితో సంబంధాలు వున్నాయి.

ఏటీ మైదీన్ ఆస్తుల వివరాలు

నాగపట్నంలో..... ఏటీ మైనుద్దీన్‌కు భారీగా ఆస్తులు వున్నట్లు కడప పోలీసులు గుర్తించారు. నాగపట్నంలో 6 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో డ్రీమ్‌ప్యాలెస్, మూడో అంతస్తులో స్విమ్మింగ్‌పూల్ వుంది. మరోచోట 7 వేలు చదరపు అడుగులలో అర్కాట్ అపార్టుమెంట్స్, మరోచోట 8 వేల చదరపు అడుగుల ఏటీఎం టవర్ అపార్టుమెంట్లు, మరోచోట 2200 చదరపు అడుగుల ఏటీఎం ప్యాలెస్ లాడ్జి, మరో చోట 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏటీఎం ఎన్‌క్లేవ్ ఇలా కోట్ల రూపాయల ఆస్తులు వున్నాయి.

పాండిచ్చేరిలో.... 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏటీఎం రెసిడెన్సీ (లాడ్జి) తిరుణాల్వార్, కరైకల్‌లో వుంది. వీటి విలువ రూ.4 కోట్లు వుంటుంది. అలాగే కరైకల్ విలుత్తియార్‌లో 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.3 కోట్లు విలువైన గార్డెన్‌హౌస్ (గెస్టుహౌస్). కరైకల్‌లో రూ.4 కోట్లు విలువైన ఫార్మ్ హౌస్ (కొబ్బరి, మామిడితోట) వుంది. అదే ప్రాంతంలో రూ.3 కోట్లు విలువ చేసే 7 వేల చదరపు అడుగుల్లో 25 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లతో అపార్టుమెంట్ ఉంది.

చెన్నైలో.... చెన్నైలోని వ్యాసరపాడిలో రూ.10 కోట్లు విలువ చేసే 4400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏటీఎం కన్వెన్షన్ హాల్ (జీ ప్లస్‌టు) భవనం వుంది. అలాగే చెన్నైలోని ఎగ్మోర్‌లో రూ.2.5 కోట్లు విలువ చేసే 600 చదరపు అడుగుల్లో ఇల్లు, చెన్నైలోని కొణంబాకంలో 7200 చదరపు అడుగుల్లో ఏటీఎం పేరుతో బిల్డింగ్ వుంది. ఈ బిల్డింగ్‌ను ఓ ప్రైవేటు ఫైనాన్స్‌కు 9 లక్షలకు బాడుగకు ఇచ్చాడు. దీని విలువ రూ.18 కోట్లు వుంటుంది. పెరంబదూర్‌లో రూ.3 కోట్లు విలువ చేసే మౌంట్ బిల్డింగ్, చెన్నైలోని కానత్తూరులో 5 కోట్లు విలువ చేసే బంగ్లా వుంది.

ఆస్తులు అటాచ్‌మెంట్ : ఎస్పీ

ఏటీ మైదీన్ ఆస్తులను 1967 అటవీ చట్టం ప్రకారం ఈడీకి అటాచ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈయనకు పలు దేశాల్లో స్మగ్లర్లతో వున్న సంబంధాలపై ఆరా తీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంత మేరకు ఎర్రచందనం స్మగ్లింగ్ చేశాడో పూర్తి స్థాయిలో విచారిస్తామన్నారు. గతంలో ఈయన్ను డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్సీ, చెన్నై, ఢిల్లీ, కోల్‌కత్తాలలో అరెస్టు చేశారని, అలాగే ట్యుటుకోరిన్ ఓడరేవుల్లో కస్టమ్స్ అధికారులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇరవై ఏళ్లుగా అక్రమ రవాణా చేస్తున్న ఈయన్ను మొదటిసారి కడప పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. కడప జిల్లాలో ఈయనపై 75 కేసులు వున్నాయని తెలిపారు. ఇటీవల చైనాకు చెందిన పలువురు స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేసి విచారించగా ఆ విచారణలో ఏటీ మైదీన్ పేరు వారు వెల్లడించడంతో అప్పటి నుంచి నిఘా వుంచి ఆయన్ను అరెస్టు చేశామని తెలిపారు. ఈయన అరెస్టుతో పాటు 1.1 టన్నుల ఎర్రచందనం దుంగలను, రూ.కోటి విలువైన రెండు బీఎం డబ్ల్యు కార్లు, రూ.13 లక్షలు విలువైన రెండు నిస్సాన్ కార్లు, రూ.6 లక్షలు విలువైన టాటా జినాన్ పికప్ వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈయన ఇప్పటి వరకు 8 ఓడరేవులను స్మగ్లింగ్‌కు ఉపయోగించుకున్నారని హవాలా ద్వారా ఏజెంట్ల నుంచి డబ్బులు వసూలు చేసుకునేవారని తెలిపారు. ఏటీమైదీన్‌తో పాటు జబహర్ సాధిక్, కమాల్‌బాష అనే ఇద్దరు అనుచరులను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ బాబూజీ అట్టాడ

అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ ఏటీ మైదీన్‌తో పాటు అతని అనుచరులను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ శ్రీనివాసులు, మైదుకూరు డీఎస్పీ బీఆర్ శ్రీనివాసులు, మైదుకూరు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, సీకేదిన్నె ఎస్ఐ హేమకుమార్, ఎస్బీ ఎస్ఐ ఆర్వీ కొండారెడ్డి, సిబ్బంది శివరామనాయడు, సాగర్, రాజేష్, కొండయ్య, రమణ, గోపీనాయక్, సుధాకర్, సురేష్, శ్రీకాంత్‌లను ఎస్పీ బాబూజీ అట్టాడ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు. మరికొంతమంది ఎర్రచందనం స్మగ్లర్లపై నిఘా వుంచామని, త్వరలో వారిని అరెస్టు చేయనున్నట్లు తెలిపారు.

కడప క్రైం



జిల్లా ఎస్పీ బాబూజీ నుంచి రివార్డు అందుకుంటున్న డీఎస్పీ శ్రీనివాసులు



వెంకటేశ్వర్లు- సీఐ   హేమకుమార్, ఎస్ఐ



కొండారెడ్డి, ఎస్ఐ   విద్యాసాగర్, పీసీ



రాజేష్‌కుమార్, పీసీ

ఆగని అక్రమ ఇసుక రవాణా

● పీడీ యాక్టుకు భయపడని అక్రమార్కులు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

ప్రొద్దుటూరు సమీప పెన్నానదిలో నుంచి ఇసుక అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. ఇసుకను ఉచితం చేసినా అక్రమ రవాణా మాత్రం ఆగడంలేదు. ఎద్దులబండ్లు, ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లలో ప్రతిరోజు ఇక్కడి నుండి ఇసుక రవాణా అవుతూనే ఉంది. పెన్నానదిలో భారీ యంత్రాలను ఉపయోగించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు ఈ ఇసుకను స్థానిక అవసరాల కోసం కాకుండా బయటి ప్రాంతాలకు తరలించి అమ్మకుంటున్నారు. తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు లారీల్లో ఇసుకను రవాణా చేస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు. ఇసుక ద్వారా రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. ఒక్కో లారీ ఇసుకను రూ.లక్ష వరకు బయట అమ్ముకుంటున్నారు. ప్రతిరోజు ఇక్కడి నుంచి సుమారు 25 లారీల్లో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోంది. ఇందులో ఆరు లారీలను మంగళవారం ప్రొద్దుటూరులో పోలీసులు పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణాలో పెద్దల హస్తం ఉండడంతో స్థానిక అధికారులు చూచీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు మొక్కుబడి దాడులు జరుపుతున్నారు. ఇసుక మాఫియాలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఇరువురికి సంబంధాలున్నాయి. ఇసుక అక్రమ రవాణా జోలికొస్తే జిల్లాస్థాయి అధికారులను సైతం బదిలీ చేయిస్తున్నారు. దీంతో ఇసుక మాఫియాపై చర్యలకు అధికారులు సాహసించడంలేదు. జంకుతున్నారు. ప్రొద్దుటూరు-జమ్మలమడుగు మధ్యన పెన్నానదిలో స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు ఎవరికి బలమున్నచోట్ల వారు గేట్లు వేసుకొని ఇసుకుని తవ్వుకుంటున్నారు. అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ పనులకు, పేదల పక్కాగృహాల నిర్మాణాలకు, ప్రైవేటు కట్టడాలకు సూతం ఇసుకను తీసుకోవడానికి అనుమతించడంలేదు. దీంతో ప్రభుత్వ పనులు, ఇళ్ల నిర్మాణాలు సాగడంలేదు. ఇసుక అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి పీడీ చట్టం అమలును ప్రకటించిన రోజునే ప్రొద్దుటూరులో ఒకేసారి ఒకే ప్రాంతంలో వరుసగా ఆరు ఇసుక లారీలు పట్టుబడ్డం చూస్తే ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా ఎంత భారీగా సాగుతుందో అర్థమవుతోంది.



గందరగోళంగా బీసీ, కాపు రుణాల స్క్రీనింగ్

● 1083 యూనిట్లకు 8896 దరఖాస్తులు ● 50 శాతానికి పైగా హాజరు


గందరగోళంగా వున్న సమావేశ మందిరం



స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి


సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేస్తున్న బ్యాంకు అధికారులు

కడప, ఎర్రముక్కపల్లె : కడప కార్పొరేషన్ పరిధిలో బీసీ, కాపు, మైనార్టీ రుణాల స్క్రీనింగ్ ప్రక్రియ గందరగోళంగా జరిగింది. నాలుగు కార్పొరేషన్లకు సంబంధించి 1083 యూనిట్లకు 8896 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 50 శాతం మంది హాజరయ్యారు. కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ రుణాలకు సంబంధించి స్క్రీనింగ్ టెస్టు జరిగింది. బుధవారం నగరంలో కురిసిన వర్షం కారణంగా పరిస్థితి గందరగోళంగా మారింది. మీసే కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ ప్రక్రియను వర్షం కారణంగా కార్పొరేషన్ సమావేశ మందిరంలోకి మార్చారు. దీంతో సమావేశం హాలులో తగినంత స్థలం లేని కారణంగా అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ బ్యాంకర్ ఎక్కడ వున్నాడో ఏ కార్పొరేషన్‌కు ఎక్కడ ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితి. అభ్యర్థులు అటు ఇటు తిరుగుతూ కొంత ఆందోళన కలిగించే విధంగా ప్రవర్తించారు.


స్క్రీనింగ్‌పై మేయర్ ఆగ్రహం : స్క్రీనింగ్ టెస్టు ఏర్పాట్లపై మేయర్ సురేష్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం పడుతుందని తెలిసి కూడా ఏర్పాట్లను పట్టించుకోలేదని అధికారులపై దుయ్యబట్టారు. దీనిపై మేయర్ చాంబరులో కమిషనర్, కార్పొరేషన్ అధికారులను పిలిపించి సమీక్షించారు. దాదాపు 9వేల మంది స్క్రీనింగ్‌కు వస్తారని తెలిసి కూడా ఏర్పాట్లను చేయక పోవడంపై మండిపడ్డారు. కొంత ఆలస్యమైనా అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా వైఎస్ఆర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసి వుంటే సరిపోయి వుండేదని సూచించారు.

8896 దరఖాస్తులు : బీసీ కార్పొరేషన్, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు సంబంధించి మొత్తం 8896 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చాయి. బీసీలకు సంబంధించి 330 యూనిట్లు మంజూరు కాగా కార్పొరేషన్ పరిధిలో 1536 దరఖాస్తులు వచ్చాయి. కాపు కార్పొరేషన్‌కు 300 యూనిట్లకు గాను 1095 దరఖాస్తులు, ముస్లిం మైనార్టీలకు 436కు 6242 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనార్టీలకు 17 యూనిట్లకు 23 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.



వల్లూరులో వర్షం - రైతుల్లో హర్షం

వల్లూరు : మండల పరిధిలో బుధ, గురువారాల్లో వర్షం బాగా కురవడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఇప్పటికే వల్లూరు, కొప్పోలు, కొట్లూరు ప్రాంతాల్లో వరి నాట్లు వర్షం పడడంతో రైతుల్లో ఉత్సాహం వచ్చింది. మరికొన్ని చోట్ల కంది, పత్తి, కంకులు వేశారు. దానికి వర్షం మేలు చేకూరుతుంది. గోటూరు, కొప్పోలు చెరువులకు నీరు రావడంతో చుట్టుపక్క పరీవాహక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువులలో నీరు చేరడంతో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. నీరు-చెట్టు ద్వారా పనులు చేయడంతో పుత్తా నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు.





పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

పాహిమాం.. పర్యావరణ గణపతి...

పర్యావరణ హితమే 'ఆంధ్రజ్యోతి' అభిమతం | ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సారధ్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ | ప్రజల నుంచి విశేష స్పందన



మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం...



కడప, కల్చరల్

పర్యావరణాన్ని సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి వినాయక చవితి నేపథ్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తూ వస్తోంది. ఈ ఏడాది కడప నగరంలో మూడు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఔత్సాహికుల సహకారం తో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు అందించింది. మట్టి వినాయక విగ్రహాలు తీసుకున్న ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆంధ్రజ్యోతి చేపట్టిన కార్యక్రమం హర్షణీయమని, ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ఆంధ్రజ్యోతి కృషి ప్రశంసనీయం

ఐటీఐ సర్కిల్‌లోని వికాస్ ఉన్నత పాఠశాలలో వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణం కోలుకోలేనంతగా దెబ్బతిందని, ఇప్పటికైనా ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. అయితే మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు ఆంధ్రజ్యోతి ఎప్పుడో శ్రీకారం చుట్టిందని,వారు చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి, ఆంధ్రజ్యోతి ప్రకటనల విభాగం మేనేజర్ అబ్బిగారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులతో సంప్రదాయం.. పర్యావరణ పరిరక్షణ

మట్టి వినాయకులతో సంప్రదాయానికి విలువ ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని, ఆంధ్రజ్యోతి చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయమని పర్యాటకశాఖ జనరల్ మేనేజర్ గోపాల్ అన్నారు. గురువారం ఎంజాయ్ ఐస్‌క్రీమ్, ఎంజాయ్ ఫుడ్స్ అధినేత టి.రవీంద్రనాధ్‌రెడ్డి, 21వ డివిజన్ కార్పొరేటర్ టి.విజయలక్ష్మీల ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ రఘునాధనాయుడు, ఎడిషన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, బ్యూరో ఇన్‌ఛార్జి శివరాంల సమక్షంలో ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపాల్ మాట్లాడుతూ ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు ఇవ్వడం అభినందనీయమన్నారు.

పతంజలి ఆరోగ్యకేంద్రంలో..

పతంజలి ఆరోగ్యకేంద్రం, మిత్రబృందం ప్రతినిధులు మల్లికార్జున, జగదీష్‌ల ఆధ్వర్యంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సిబ్బంది సమక్షంలో మట్టి వినాయక విగ్రహాలను ఆరోగ్యకేంద్రం వద్ద పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ రెడ్డి, వైద్యులు రంగనాధ్‌రెడ్డిలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పంపిణీ ఎంతో ఉపయోగకరంగా వుంటుందని, ఈ విషయంపై ప్రజల్లో మరింత అవగాహన తేవాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు.



మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న పర్యాటక జీఎం గోపాల్









కడపలో ఎంజాయ్ ఐస్ క్రీం, వికాస్ స్కూల్, పతంజలి ఆరోగ్య కేంద్రంల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమ చిత్రాలు



తడిచి ముద్దయిన కడప

వాగులైన వీధులు.. ఏరులైన రహదారులు



ఎన్జీవో కాలనీలో ..



వర్షపునీటితో నిండిన పెద్దదర్గా రోడ్డు



వానచ్చొనంటే.. వరదొస్తది.. అనే పాట వినేందుకు బాగానే ఉన్నా కడప నగరానికి మాత్రం శాపంగా పరిణమిస్తోంది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షానికి నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీరు పల్లపు ప్రదేశాల్లోకి వెళ్లేందుకు వీలులేక రహదారుల్లోనే మోకాటిలోతు వరకు నిలిచిపోయి వరద ప్రవాహాన్ని తలపించాయి. మురుగు కాలువలు పొంగిపొర్లాయి. పలు వీధులు వర్షపు నీటితో ఛిద్రంగా మారాయి. పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

కడప, కోటిరెడ్డిసర్కిల్

కడప నగరం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ స్థాయికి విస్తరించినా అందుకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు వచ్చినపుడు కష్టనష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఇళ్లల్లో నుంచి వెలువడే మురుగునీరు సక్రమంగా ముందుకు వెళ్లేందుకు కాలువలు లేవు. కాలువలు ఆక్రమణలకు గురి కావడం, చెత్తతో నిండి పూడిపోవడంతో వర్షపునీరు పల్లపు ప్రదేశాల్లోకి ప్రవహించేందుకు అవకాశం లేదు. వర్షం వచ్చిన ప్రతిసారి రోడ్లన్నీ జలమయంగా మారడం, నామమాత్రపు చర్యలతో పాలకవర్గాలు, అధికారులు వ్యవహరిస్తుండంతో ప్రజా సంఘాలు పెదవివిరుస్తున్నాయి. ఆర్టీసీ రీజనల్ కార్యాలయం వర్షపు నీటిలో చిక్కుకుంది. ఫలితంగా ద్విచక్రవాహదారుల అవస్థలు చెప్పనలవి కాదు. కొందరు నీటిలోనే వాహనాన్ని వదలిపెట్టడం, తమ వాహనాల ఇంజన్‌లోకి నీరు వెళ్లడంతో స్టార్ట్ కాక ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితి పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, మృత్యుంజయకుంట, చిన్నచౌకు, నెహ్రూనగర్, కొండాయపల్లె, జయనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, శంకరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్, టీటీడీ కల్యాణమండపం, మున్సిపల్ సేడియం, బళ్లారిరోడు, అక్కాయపల్లె, నబీకోట, రవీంద్రనగర్, అల్మాస్‌పేట, ఖలీల్‌నగర్, మాసాపేట బస్టాండ్, గుర్రాలగడ్డ, వైజంక్షన్ నుంచి బైపైస్ వెళ్లేదారిలో ఎడమవైపున ఉన్న వీధుల్లో రోడ్లపై వర్షపునీరు నిలిచి బురదమయంగా మారాయి. కాలువల్లో పూడిక తీయకపోవడంతో వర్షపునీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోంది.

కలెక్టర్ జలమయ ప్రాంతాల పరిశీలన..

కడప నగరంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయం కావడంతో జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు గురువారం పరిశీలించారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండు వద్ద మోకాటిలోతు వరకు నిలిచిన నీటిని పరిశీలించి ఈ పరిస్థితికి దారితీసిన కారణాలను ఆరాతీశారు. ప్రధాన మురుగుకాలువలు లోతు లేకపోవడంతో పాటు ఉన్న వాటిలో పూడిక పేరుకుపోయి నీటి ప్రవాహానికి వీలులేకుండా పోయిందనే అంశాన్ని కలెక్టర్ గ్రహించి అందుకు తగ్గట్టుగా తాత్కాలిక చర్యలు చేపట్టాలంటూ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని ఆదేశించారు. ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం వద్ద ఇటీవల నిర్మించిన కల్వర్టు వద్ద నీరు నిలిచిఉండటంతో కారణాలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ నగరంలో ప్రధాన మురుగునీటి కాలువలు ఎక్కడి నుంచి ఎక్కడికి ఉన్నాయనే విషయాన్ని తెలుసుకునేందుకు కమిషనర్‌ను వెంటపెట్టుకుని పరిశీలించారు. వర్షపు నీరు పల్లపు ప్రదేశాల్లోకి వెళ్లేందుకు వీలుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిషనర్‌తో చర్చించారు.





ఆర్టీసీ బస్టాండు రోడ్డులో నిలిచిన వర్షపునీటితో వాహనదారుల ఇబ్బందులు





నీటమునిగిన వాహనాలు



జయనగర్‌కాలనీలో నిలిచిన వర్షపునీరు

- ముంచెత్తిన వానతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- జల దిగ్బంధంలో ఆర్టీసీ రీజనల్ ఆఫీసు
- రోడ్డుపై మోకాటిలోతున వర్షపు నీరు
- రాకపోకల్లో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు
- పొంగిపొర్లిన మురుగు కాలువలు



వర్షపు నీటిలో మునిగిన కడప కొత్త ఆర్టీసీ బస్టాండ్ రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు, నగర కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి



వర్షపునీటిలో మునిగిన కడప కటికవీధి





నకాష్‌లో వర్షపునీరు



వర్షపు నీటిలో సైకిల్ తోసుకుంటూ వెళుతున్న చిన్నారులు



అప్సర నుంచి ఆర్టీసీ బస్టాండుకువెళ్లేదారి





శంకరాపురంలో కూలిన ఇంటి నుంచి అవ్వను తీసుకెళుతున్న యువకుడు



What is "Reverse Repo" ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (EoIs) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఏ/ ఎస్ఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఏసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: **26**
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **40**
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: **25**
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: **16**
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

రైల్వేకోడూరులో వర్షం

రైల్వేకోడూరు: మండలంలో గురువారం వర్షంకురిసింది. దీంతో పాదచారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. అదేవిధంగా భవననిర్మాణ కార్మికులు, బొప్పాయి కూలీ లు, అరటి కూలీలు పనులు దొరక్కపోవడంతో తదితరులు ఇక్కట్లుపడ్డారు. రైల్వే స్టేషన్ రూటు, పొట్టిశ్రీరాములువీధి, పోలీస్‌స్టేషన్‌వెనకవీధి, నరసరాంపేట తదితర వీధి రోడ్లు జలమయం అయ్యాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


రైల్వేస్టేషన్‌రూటులో వర్షపునీరు

వర్షపు నీటిలో పునరావాస కేంద్రం.. ఇక్కట్లలో జనం

ఓబులవారిపల్లె

మండలంలోని మంగంపేట పునరా వాస కేంద్రం చుట్టూ బుధ, గురువారాల్లో కురిసిన వర్షాలకు వర్షపునీరు వచ్చి చేరింది. దీంతో వృద్ధులు, ప్లిలలు నివాసాలకే పరిమితమయ్యారు. మంగంపేట బెరైటీస్ గనుల విస్తరణలో భాగం అయ్యపురెడ్డిపల్లె నిర్వా సితులకు కొర్లకుంట పంచాయతీ సర్వే నెంబర్ 1029 లో సుమారు 300కుటుంబాలకు పునరావాసం కల్పించి గ్రా మాన్ని ఖాళీ చేయించారు. పునరావాస స్థలంలో నిర్వాసిత కుటుంబాలకు స్థలాలు కేటాయించి ఏపీఎండీసీ వారు మౌలిక వసతులు కల్పించడంతో నిర్వాసితులు విడతలు విడతలుగానివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు కల్పించిన పునరావాస స్థలం సంజీవపురం చెరువు అంచున ఉండటంతో వర్షపు నీరు ఎటూపోకుండా వీలు లేక నిల్వ ఉంటుంది. 2015వ సంవత్సరం చివరిలో కురిసిన భారీ వర్షాలకు నివాసాల చుట్టూ నీరు చేరి చెరువును తలపించింది. దీంతో మూడవ పునరావాస కేంద్రం వారు నివాసాల చుట్టూ నీరు చేరిన విషయం ఏపీఎండీసీ అధికారుల దృష్టికి తీసుకురాగా అప్పట్లో తాత్కాలిక పనులు చేపట్టారు. అప్పటి నుంచి వర్షాలు కురవక పోవడంతో సమస్య మరుగున పడింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి నివాసాల చుట్టూ నీరు గుట్టలు, పొలాల నుంచి వచ్చిన నీటిలో విష పరుగులు రావడంతో పునరావాస కేంద్ర ప్రజలు భయాందోళనకు గురై చంటి పిల్లలు ఉన్న కుటుంబీకులు జాగారం చేస్తున్నారు. గౌరీ శంకర్ ఏపీఎండీసీ ఎండీగా ఉన్నప్పుడు పునరావాస కేంద్రంలో నిలిచిన వర్షపు నీటిని స్వయంగా పరిశీలించినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏపీఎండీసీ అధికారులు స్పందించి వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


చెరువును తలపిస్తున్న పునరావాస కేంద్రం


వర్షపు నీటితో నిండిన
పునరావాసంలో పిల్లలు కేరింతలు

వినాయక విగ్రహాన్ని వెనక్కి పంపాం



వినాయక చవితికి పునరావాస కేంద్రంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి చవితిని ఘనంగా నిర్వహించాల నుకున్నాం. వర్షపు నీటితో గ్రామం నిండిపోవడంతో విగ్ర హం నిలుపుకునేందుకు స్థలం లేదు. చేసేది లేక కొనుగో లు చేసిన వినాయక విగ్రహాన్ని వెనక్కి పంపాం. నీటి ని ల్వలతో గోడలు కుంగి బీటలు బారుతున్నాయి. ఏపీ ఎండీసీ అధికారులు చొరవ చూపి పునరావాస కాలనీలో చర్యలు చేపట్టకపోతే చెరువులో సంసారంలా ఉంటుంది. కాలినడకన బయటికి వెళ్ళాలంటే మోకాటిలోతు పైనే నీటిలో వెళ్ళాల్సి ఉంది.

-లావలూరి దామోదర్, పునరావాస కాలనీవాసి

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే వర్షపు నీరు వస్తోంది



మంగంపేట మూడవ పునరావాస కేంద్రం నివాసాల చుట్టూ మట్టితో ఎత్తులేపుటకుసుమారు రూ.23లక్షలు కేటాయించాం. కొంత పనులు పూర్తి అయ్యాయి. ప్రస్తు తం వర్షపు నీరు నిల్వ ఉన్నచోట మట్టి తోల లేదు. ఇంకా 6లక్షల రూపాయలతో పనులు చేయాల్సి ఉంది. కాంట్రాక్టు పనులు దక్కించుకున్న వ్యక్తి మిగిలిన మొ త్తానికి పనులు పూర్తి చేస్తే నీటి నిల్వలను నివారించ వచ్చు. కాంట్రాక్టర్ ద్వారా పనులు పూర్తి చేయించి సమస్య పరిష్కరిస్తాం.

-రాచమల్లు కేధార్‌నాద్‌రెడ్డి,
జనరల్ మేనేజర్, ఏపీఎండీసీ, మంగంపేట శాఖ

ఉత్సవాలకు సిద్ధమైన గణనాథులు

● విద్యుత్ దీపాలతో ముస్తాబైన మండపాలు ● చవితికి పండ్లు, అరటిపిలకలు తదితరాలకు ధరలకు రెక్కలు


వినాయక మండపం వద్ద విద్యుత్ దీపాల కాంతులు


కోడూరులో వినాయక ప్రతిమలు విక్రయాలు చేస్తున్న మహిళలు

రైల్వేకోడూరు: వినాయక చవితి ఉత్సవాలకు పట్టణంతోపాటు మండలంలోని గ్రామాలు సర్వం సిద్ధమయ్యాయి. బుధవారం నుంచే విగ్రహాలు వినాయక మండపాలకు చేరుకోవడంతో ఉత్సవాల సందడి నెలకొంది. ఇప్పటికే వినాయక మండపాలను కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతివీధిలో యువకులు కమిటీగా ఏర్పడి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం నుంచే చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతుండడంతో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. బలిజవీధి, కొత్తబజారు, పొట్టిశ్రీరాములువీధి, రంగనాయకులపేట, నరసరాంపేట, పగడాలపల్లె, ధర్మాపురం, శ్రీరాంనగర్, ఆంజనేయ స్వామిగుడివీధి తదితరవీధుల్లో వినాయకుని ప్రతిమలు ఏర్పాటుచేశారు. ఇందుకోసం భారీఏర్పాట్లు, అన్నదానాలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దగ్గుతూ పోతే సొంఠి ప్రియమైనట్లు చవితిని పురస్కరించుకున పండు పత్రి వినాయక ప్రతిమలు పతివాటి ధరలను అమాంతంగా పెంచి ప్రజల నుంచి వ్యాపారులు దోచుకుం టున్నారు. విక్టరీస్కూలు కరస్పాండెంట్ విక్టరీ నరసింహారెడ్డి విద్యార్థులకు మట్టివిగ్రహాలు పంపిణీచేశారు.


వివిధరకాల పూజా సామగ్రి విక్రయిస్తున్న వ్యాపారులు


మట్టివిగ్రహాలను పంపిణీచేస్తున్న విక్టరీనరసింహారెడ్డి

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

చిట్వేలి : వినాయక చవితిని పురస్కరించుకొని గురువారం చిట్వేలి పాతబస్టాండులో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. చిట్వే వేమన విజ్ఞానశాల ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పర్యావరణ హితం కోరి ఈ మట్టి విగ్రహాలను వితరణ చేశామన్నారు. కార్యక్రమంలో కామటం వెంకటేశ్వర్లు, వేమన విజ్ఞానశాల అధ్యక్షుడు అశోక్‌కుమార్, వీరాంజన రాజు, మహేశ్వరరెడ్డి, రెడయ్యానాయుడు, భాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నరసింహరాజు, రకీబ్, షషావళి, అన్సర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలుపంపిణీ చేస్తున్న దాత

చిట్వేలి హైస్కూలుకు క్రీడా ప్రతిభా అవార్డు


కడపలో జిల్లా కలెక్టర్ నుంచి క్రీడాప్రతిభాఅవార్డు అందుకుంటున్న
చిట్వేలి హైస్కూల్ ఉపాధ్యాయులు

చిట్వేలి : చిట్వేలి జడ్పీ ఉన్నత పాఠశాలకు క్రీడాప్రతిభా అవార్డు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌తెలిపారు. 2016-17 విద్యాసంవత్సరంలో రాజంపేట జోనల్ స్థాయిలో 130పాయింట్లు సాధించడంతో ఈ అవార్డు దక్కిందని గత 7సంవత్సరాలుగా చిట్వేలి ఉన్నత పాఠశాలకు ఈ అవార్డు దక్కడంవిశేషమన్నారు. కడప కలెక్టరేట్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, డీఈవో శైలజ, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, భానుమూర్తి రాజు లచేతులమీదుగా అవార్డు అందజేశారు. కార్యక్రమంలో పీడీ డేవిడ్ ప్రసాద్, పీఈటీ ప్రసాద్, నరసింహ పాల్గొన్నారు.

సుండుపల్లె ఉన్నత పాఠశాలకు మైకుసెట్టు వితరణ

సుండుపల్లె: సుండుపల్లె ఉన్నత పాఠశాలకు సుండుపల్లె వెల్ఫేర్ సొసైటీ ద్వారా మైక్‌సెట్టును వితరణ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు హబీబ్, రియాజ్, సలీం, చానుల ఆర్థిక సహాయంతో ఈ మైకుసెట్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు పాలకొండమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమని దాతలను అభినందించారు. వారి స్ఫూర్తితోనే దాతలు మరింత ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ముగిసిన వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు





స్వామివారిని దర్శించుకుని పూజలు చేస్తున్న భక్తులు, వెంకయ్యస్వామిని పూలతో అలంకరణ చేసిన దృశ్యం

రైల్వేకోడూరు

స్థానిక గుంజననది వొడ్డున వెలసిఉన్న వెంకయ్యస్వామి ఆలయంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిసాయి. ఆలయ కమిటీచైర్మన్ కారుమంచిచంద్రయ్య, కోశాధికారి గౌనూతలప్రభాకర్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూలతో అలంకరణలు, స్వామివారి జీవిత చరిత్ర తదితరవి నిర్వహించారు. బత్తినరాజగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన ధర్మపత్ని సునీతమ్మ కుమారులు శ్రీకాంత్‌రెడ్డి, శశికుమార్‌రెడ్డి, కుమార్తె శ్రీలత, ముద్దావెంకటసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో 1000మందికి అన్నదానంచేశారు. అలాగే స్వామివారి ఉత్సవవిగ్రహాలు గ్రామోత్సవం చేశారు. బొజ్జావారిపల్లెకుచెందిన రామక్రిష్ణయ్య బృందంచే చెక్కభజనలు చేశారు. వేలాదిమంది భక్తులు పూజాకార్యక్రమాలు చేశారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న దాతలు

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధతపై హర్షం

సిద్దవటం : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై మండల తెలుగు నాడు కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరబద్రుడు, సెక్రటరీ వై.వి.చలపతి హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు గుర్తింపునివ్వడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. 40సంవత్సరాల నుంచి చేస్తున్న ప్రయత్నాలు నెరవేరా యన్నారు.

గుర్తింపు చారిత్రకం

ఒంటిమిట్ట : రాష్ట్రంలోని ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తూ సీఎం చంద్రబాబు ఉత్తర్వులను జారీ చేయించడం చారిత్రక నిర్ణయమని జిల్లా టీఎన్‌సీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.శివకుమార్ అన్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు 6నెలల మెడికల్ కళాశాలలో శిక్షణ ఇప్పించడం అభినందనీయమన్నారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్‌ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

ఉపాధ్యాయుల అంకిత భావంతో పనిచేయాలి

నందలూరు : ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో పనిచేసిన అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో నాగస్వర్ణలత కోరారు. గురువారం మండలంలోని నల్లదిమయ్యగారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు పుల్లయ్య, లక్ష్మీరాజ్యం, సుబ్రమణ్యంలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, తల్లిదండ్రులతో పాటు దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం జరుగుతుందని దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం పూర్వ హిందీ పండిట్ నిర్మళ ఆధ్వర్యంలో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పుష్పలత, మల్లీశ్వరి, లక్ష్మీకాంతం, రెడ్డయ్య, సంజీవప్రసాద్, ప్రసన్న లక్ష్మీ, నాయక్, షఫీ, అల్లం అశోక్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మెన్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నాగస్వర్ణలత

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

నందలూరు : రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని నూకినేనిపల్లెలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివరాలను ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కొన్ని సర్వే సబ్‌డివిజన్ నెంబర్లు వెబ్‌లాండ్‌లో నమోదు కానందున వాటి నమోదుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 8అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సతీష్, సర్వేయర్ వెంకటసుబ్బయ్య, వీఆర్వోలు బోగాదయ్య, వైకాపా మండల అధ్యక్షులు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్

వైఎస్ హయాంలోనే కోడూరు అభివృద్ధి

రూ.1000కోట్లు తెండి.... రాజీనామా తీసుకోండి

టీడీపీకి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రతిసవాల్



కోడూరుపార్టీకార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులు

రైల్వేకోడూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే రైల్వేకోడూరు అభివృద్ధి సాధించిందని స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యేలకు రాజీనామాలు ప్రజలకోసం చేయడం కొత్తకాదని, కోడూరులో ఎంపీడీవో కార్యాలయం, న్యాయస్థానం, తహసీల్దార్, ట్రెజరీ, కొత్తకోడూరు తదితర అభివృద్ధికార్యక్రమాలు దివంగతనేత వైఎస్ పుణ్యమేనన్నారు. ం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోడూరులో ఏమిచేశారా? చెప్పాలన్నారు. తెలుగు దేశంపార్టీ నాయకులు ఎక్కువగా నీరు-చెట్టు పనులు చేసుకుని సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశంపార్టీ వచ్చిన తర్వాత మంగంపేటలో ఉన్న పల్వరైజింగ్ మిల్లులను మూతవేసి 20వేలమంది కార్మికులను వీధినపడేసిందన్నారు. టీడీపీకి చిత్తశుద్ధిఉంటే శాశ్వతంగా బైపాస్‌రోడ్డు, శీతల గిడ్డంగులు, మంగంపేటకార్మికులకు న్యాయం, రైల్వేఅండర్‌బ్రిడ్జి, ఏనుగులురాకుండా చర్యలు, రైతులకు నష్టపరిహారం, కోడూరు-వెంకటగిరి, రైతులకు పూర్తిగా పరిహారం చేయాలని ఆయన డిమాండుచేశారు. రూ.1000కోట్ల నిధులు రాష్ట్రప్రభుత్వం నుంచి జీవోతీసుకుని తగిన పత్రాలతో వస్తే తాను రైల్వేకోడూరు ప్రజలు, రైతులు, విద్యార్థులు, దళితులు తదితరులకోసం రాజీనామాకు సిద్ధంగా ఉంటామని కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలుగుదేశంపార్టీ నాయకులకు సవాల్ విసిరారు. వైఎస్ మరణించిన తర్వాత ఆయన కుటుంబానికి తోడునీడగా ఉండాలని చాలమంది ఎమ్మెల్యేలు జగన్‌వెంట ఉన్నామన్నారు. తెలుగుదేశంపార్టీలో నీకు ఉన్న స్థానంఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయులకు డిమాండు చేశారు. నియోజకవర్గ నాయకులు ముద్దాబాబుల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, జిల్లా ప్రధానకార్యదర్శి పంజంసుకుమార్‌రెడ్డి, మండలకన్వీనర్ గుంటిమడుగుసుధాకర్‌రాజు, పట్టణకన్వీనర్ సీహెచ్‌రమేష్‌బాబు, నియోజకవర్గ అధికార ప్రతినిధి మందలనాగేంద్ర, సీనియర్‌నాయకులు చెవ్వుశ్రీనివాసులురెడ్డి, వత్తలూరిసాయికిషోర్‌రెడ్డి, పట్టణ ఉపకన్వీనర్ రౌఫ్, రామక్రిష్ణ, గంగయ్య, సుదర్శన్‌రాజు, డి.రమణ, సుబ్బిరామిరెడ్డి, ఎంపీటీసీసభ్యులు మందల శివయ్య, రవియాదవ్, రవి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రైవేటు విద్యాసంస్థల బంద్

రైల్వేకోడూరు: విద్యాసంస్థలకు ప్రత్యేక చట్టం తీసుకునిరావాలని గురువారం ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ అన్-ఎయి డెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీకుమార్, నాయకులు విక్టరీ నరసింహారెడ్డి, గోపీనాధ్, ఆదర్శస్కూలు అధినేత కంచిరాజుచంగల్రాజులు గురువారం ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. విద్యా సంస్థలపై దౌర్జన్యంగా బంద్ చేయించడం, చందాల రూపంలో బలవంతపు వసూళ్లుచేయడం, విద్యాసంస్థల యాజమాన్యాలపై, ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు చేపట్టడం, పాఠశాలల ఆస్తులకు నష్టం కలిగించడం సరైందికాదన్నారు. అసాంఘీక శక్తులను ఎదుర్కొనుటకు విద్యాసంస్థలకు ప్రత్యేకరక్షణాచట్టాన్ని కావాలని కోరుతూ ప్రైవేటువిద్యాసంస్థలు బంద్ చేశామని తెలిపారు. రైల్వేకోడూరు మండలవిద్యాశాఖాధికారి రామయ్య, సీఐ సాయినాధ్‌లకు వినతిపత్రాలు సమర్పించారు.



మండలవిద్యాశాఖాధికారి రామయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమాను బంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

29 నుంచి పల్లె నిద్ర చేపట్టాలి

ఏదో ఒక గ్రామంలో నేనూ నిద్ర చేస్తా ● కలెక్టర్ బాబూరావునాయుడు వెల్లడి



కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో పల్లె నిద్ర, వనం-మనం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, కోటిరెడ్డిసర్కిల్: జిల్లా అధికారులు ఈ నెల 29 నుంచి 31వ తేదీలోపు పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టి అక్కడి మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, ఇంకా చేపట్టాల్సిన పనులపై తనకు నివేదిక అందించాలని కలెక్టర్ బాబూరావునాయుడు వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో పల్లె నిద్ర, వనం-మనం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఈ నెల 29వ తేదీన జిల్లాలోని ఏదో ఒక గ్రామంలో పల్లె నిద్ర చేస్తానన్నారు. జిల్లాలోని ఓబుళవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లె పంచాయతీ బాలజీనగర్ ఎస్టీ కాలనీలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి పల్లె నిద్ర చేస్తున్నారంటూ అభినందించారు. ఎస్టీ కాలనీకి సంబంధించి ప్రొఫార్మాలో పొందుపరచిన సమస్యలు, వివరాలు సరిగ్గానే ఉన్నాయన్నారు. సేకరించిన వివరాల మేరకు చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులకు పంపామన్నారు. వనం- మనం కార్యక్రమంలో మొక్కలు నాటే అంశానికి సంబంధించి చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, కళాశాలలు, వసతి గృహాలు, రహదారులకు ఇరువైపులా, దోబీఘాట్ల వద్ద, ఆస్పత్రుల ప్రాంగణాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణాలతో పాటు రోడ్డుకు ఇరువైపులా కిలో మీటరు మేర మొక్కలు నాటే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలు పెంచుతున్న అటవీశాఖ అధికారులకు అవసరమైన మేరకు మొక్కల ఇండెట్ ఇచ్చి ఆ మేరకు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కల వివరాలు ఎప్పటికపుడు నివేదిక ద్వారా తెలపాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో నరసింహారావు, డీపీఓ సుబ్రమణ్యం, సీపీఓ తిప్పేస్వామి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రామచంద్రారెడ్డి, విజయకుమార్, కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

జిల్లాలో ఆశాజనకంగా వర్షాలు

● రాయచోటిలో అత్యధికంగా 70.4 మి.మీ

● కోడూరులో 62.2 మి.మీ ● జిల్లా సగటు వర్షపాతం 24.3 మి.మీ

కడప, ఐటీఐసర్కిల్: జిల్లాలో గత మూడు రోజులుగా ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు పలు మండలాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. రాయచోటలో అత్యధికంగా 70.4 మిమీ, కోడూరులో 62.2 మిమీ, మైదుకూరులో 49.4 మిమీ వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలో గురువారం సరాసరి 24.3 మిమీ వర్షపాతం నమోదైంది. సింహాద్రిపురంలో వర్షం కురవలేదు. కడప డివిజన్ పరిధిలో కడప 62.6, వల్లూరు 47.4, సీకేదిన్నె 33.2, చెన్నూరు 60.4, ఖాజీపేట 49.2, కమలాపురం 65, ఎర్రగుంట్ల 43, వీఎన్‌పల్లె 12.6, రాయచోటి 70.4, చిన్నమండెం 32, సంబేపల్లె 23, వీరబల్లి 17.8, టి.సుండుపల్లె 32.6, ఎల్‌ఆర్‌పల్లె 16.4, చక్రాయపేట 19.4, రామాపురం 20, గాలివీడు 29.4 మీమీ వర్షం కురవడంతో డివిజన్‌లో 661.8 మిమీ సరాసరి 36.8 వర్షపాతం నమోదైంది. రాజంపేట డివిజన్ పరిధిలోని రాజంపేట 26.2, నందలూరు 19.4, పెనగలూరు 12.2, కోడూరు 62.2, ఓబులవారి పల్లె 29.8, పుల్లంపేట 40, చిట్వేలి 35.2, పోరుమామిళ్ల 6, బికోడూరు 8.2, బద్వేల్ 13.4, గోపవరం 10.8, కలసపాడు 8.2, కాశినాయన 8, బిమఠం 12.8, సిద్ధవటం 13.4, అట్లూరు 6.2, ఒంటిమిట్ట 6.4 మీమీ కురవడంతో డివిజన్‌లో 316.4 మిమీ వర్షపాతంతో డివిజన్ సరాసరి 18.6 మిమీ నమోదైంది. అలాగే జమ్మలమడుగు డివిజన్ పరిధిలో జమ్మలమడుగు 28.4, మైలవరం 16.4, పెద్దముడియం 22.4, ముద్దనూరు 9.4, కొండాపురం 1, ప్రొద్దుటూరు 25.6, చాపాడు 34.2, దువ్వూరు 36.2, మైదుకూరు 49.4, రాజుపాలెం 14, పులివెందుల 3.4, లింగాల 1.2, వేంపల్లి 17.2, వేముల 2.2, తొండూరు 2.2 వర్షపాతం నమోదైంది.

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు: 5, 7 (26.08.2017)

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుంటారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగ ధ్యానాలపై దృష్టి పెడతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): విద్యారులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వాయిదాపడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసోదరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూనియన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి. సమావేశాల్లో గౌరవ మన్ననలు అందుకుంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

రంగులు నింపండి



ఔనా!



ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

● మండల సమావేశంలో ఎంపీపీ సులేఖ

కమలాపురం రూరల్: స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని మండలాధ్యక్షురాలు రోళ్ల సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన మండల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల పలు వ్యాధులు సంక్రమిస్తాయని వాటి నిర్మూలన కోసం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై దృష్టి సారించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధికి అధికారులందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీలపై ఉందన్నారు. ఉపాధి ఏపీవో శైలజ మాట్లాడుతూ ఈ సంవత్సరం రూ.3.45 కోట్ల రూపాయలు కర్చు చేశామన్నారు. సర్పంచులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. విద్యుత్ శాఖ సబ్ ఇంజనీరు వేణుగోపాల్, జన్మభూమి కమిటీ సభ్యుడు సుబ్రమణ్యం, ఎంఈవో ఇబ్రహీం, డాక్టర్ గిరిధర్ సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉరుములు.. మెరుపులతో నగరంలో భారీ వర్షం



పాత మార్కెట్‌లో నిలిచిన నీరు

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరంలో గురువారం రాత్రి 8-45 గంటల నుంచి ఉరుములు.. మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ శబ్దాలతో ఉరుములు రావడంతో నగర వాసులు భయాందోళనకు గురయ్యారు. పిడుగుపాటును తలపించే విధంగా మెరుపులు ఒక్కసారిగా రావడంతో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందనే భయం గుప్పెట్లో నగర ప్రజలు గడిపారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికే కడప నగరంలోని పలు ప్రాంతాలు జలయమయంగా మారాయి. గురువారం మధ్యాహ్నం కొంత మేరకు తెరపి ఇచ్చి ఎండ తగలడంతో కొంత మేరకు వెసులుబాటు లభించిందనే ఆశతో ఉన్న ప్రజలకు రాత్రి కురిసిన భారీ వర్షంతో నగరం అతలాకుతంగా మారింది. రోడ్లపై వర్షపు నీరు వరదల్లా వచ్చి ప్రవహిస్తోంది. కాలువలు మరోసారి పొంగిపొర్లాయి. వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యాపార సంస్థలు మూసివేసే సమయానికి వర్షం ప్రారంభమైంది. ఫలితంగా దుకాణదారులు, పనిచేసే కార్మికులు తమ ఇళ్లకు చేరుకునే క్రమంలో అవస్థలకు గురయ్యారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ఏర్పడిన పరిస్థితిలో ఎలాంటి మార్పులేదు. ఇక్కడ వాహనాల రాకపోకల్లో కొందరు బురద నీటిలో చిక్కుకుని వాహనాలు నిలిచిపోవడంతో వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వర్షానికి కొన్ని చోట్ల పాత ఇళ్ల ప్రహరీలు కూలాయి. సహాయక చర్యలకు అధికార యంత్రంగం చర్యలు తీసుకోవాలని ఆయా డివిజన్ల ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

జలమయమైన రహదారులు

నగరంలో గురువారం కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు జలమయమై నదులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో చెరువులను తలపించాయి. ముఖ్యంగా రహదారులపై నీరు నిల్వడంతో వాహనదారులు ఎక్కడ గుంత వుందో తెలియక చాలా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో వర్షపునీరు చేరడంతో కొన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ముఖ్యంగా నగరంలో కటికవీధి, నకాష్, మృత్యుంజయకుంట, ఎన్జీవో కాలనీ, జయనగర్‌కాలనీ, శంకరాపురం, మాసాపేట, మద్రాసురోడ్డు, మాచుపల్లె రోడ్డు శివారులోని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో జలమయమయ్యాయి.









ఆర్టీసీ బస్టాండు రోడ్డులో నిలిచిన వర్షపునీరు, కొత్త హీరోహోండా షోరూం వద్ద నిలిచిన వర్షపునీటిలో యువకులు, ఓ ఇంటిలోకి చేరిన వర్షపునీరు, నీట మునిగిన వాహనాలు

బెల్టుషాపులు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు

● అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్వాతి

చెన్నూరు: మండలంలో మూడు మద్యం దుకాణాల యజమానులు అధిక ధరకు మద్యం అమ్మినా, బెల్టుషాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని కడప ప్రొహిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ స్వాతి అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ సిబ్బంది



పరిశీలిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ స్వాతి

మండల పరిధిలోని బెల్టుషాపులపై గతంలో దాడులు చేసి స్వాధీనం చేసుకుని ఎక్కువ రోజులు నిల్వ వున్న మద్యం బాటిళ్లను పగులకొట్టడం, ప్లాస్టిక్ బాటిళ్లలోని మద్యం పారబోసి కాల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ సాధారణంగా మద్యంబాటిళ్లు బెల్టుషాపుల వద్ద పట్టుబడితే వాటిని కోర్టు ద్వారా తిరిగిమద్యం గోడౌన్‌కు ఇచ్చి వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆ మద్యం బాటిళ్లు నిల్వ కాలం కొంత వుంటుందన్నారు. ఎక్కువ రోజులు జరిగితే అవి తిరిగి గోడౌన్‌కు ఇస్తే అవి తాగిన వారు అనారోగ్యం పాలవుతారన్నారు. అందుకే బాటిళ్లను పగులగొట్టామన్నారు. బెల్టుషాపు నిర్వహిస్తూ మద్యం దొరికితే పట్టుబడిన వ్యక్తితో పాటు ఆ బాటిళ్లు ఏ షాపు నుంచి వచ్చాయో ఆ షాపు యజమానిపై కూడా కేసులు నమోదు చేయడం, కోర్టుకు హాజరుపెట్టడం, రిమాండ్‌కు పంపడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి, ఎస్ఐ వినోద్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతతో మెలగాలి





మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం, విగ్రహాలను పంపిణీ చేస్తున్న వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ

కడప, మారుతీనగర్: పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని ఆ మేరకు వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన వినాయకులను పూజించి తదుపరి కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని జనసేన సేవాదళ్ నాయకులు రంజిత్ అన్నారు. జనసేన సేవాదళ్, భారత్ గ్రూప్ సం యుక్త ఆధ్వర్యంలో గురువారం నాగరాజుపేటలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయడం ఉత్తమమన్నారు. కార్యక్రమంలో జనసేన సేవాదళ్ సభ్యులు ఎం.శివ, శివప్రసాద్, చలపతి, చంద్ర, గిరి, నాగరాజు, చిన్న, నరసయ్య, మున్నా పాల్గొన్నారు.

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్ద ఉచిత మట్టి విగ్రహాలను ఏర్పాటు చేశారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు గణనాథుని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.

వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

ఒంటిమిట్ట : రామనామ సంకీర్తనలు.. మంగళవాయిద్యాలు.. చతుర్వేద మంత్రోచ్చారణల మధ్య గురువారం కోదండపాణికి పాంచరాత్ర ఆగమోక్తంగా పవిత్ర కుంభ సంప్రోక్షణ జరిగింది. ఒంటిమిట్టలోని కోదండరామస్వామి దేవాలయంలో రాములవారి నిత్యకైంకర్యాల్లో దోషనివారణకు, భక్తులు, ఆలయ ఉద్యోగులు, అర్చకులు తెలిసీ తెలియక చేసే తప్పుల పరిహార్థం తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో ఈ నెల 21 నుంచి నాలుగు రోజుల పాటు పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం సంపంగి ప్రాకారంలోని శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యాగశాలలో బాలభోగం, భగవతారాధన, సంభానఫలము, మహావేద స్వస్తి, పవిత్రోత్సవ ఫలాలతో పాటు ఉత్సవాల్లో ముఖ్యమైన మహాపూర్ణాహుతి హోమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం టీటీడీ డిప్యూటీ ఈవో సుబ్రమణ్యం, ఆలయ పర్యవేక్షకుడు నాగరాజు, ఇన్స్‌పెక్టర్ కృష్ణప్రసాద్, ప్రధాన అర్చకులు వీణారా ఘశాచార్యులు, అర్చకులు నరసింహాచార్యులు, శ్రావన్, పవన్, మనోజ్‌లు కలిసి మంగళ వాయిధ్యాల మధ్య యాగశాలలోని కలశాలను ప్రదక్షిణగా సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ సుగంధ పరిమళ భరితమైన జలంతో శ్రీ సీతారామలక్ష్మణ సమేత మూలవిరాట్‌కు వేదోక్తంగా కుంభ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.



ఒంటిమిట్టలోని మాడవీధుల్లో విహరిస్తున్న కోదండపాణి



తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 29న 50, 30న 290, 31న 70, సెప్టెంబర్ 1న 170, 4న 40 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

- **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 24, అక్టోబర్10న 13, 11న 16, 12న 7, 16న 108 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.500 రూములు**

సెప్టెంబర్ 19న 23, అక్టోబర్ 11న 28, 12న 29, 16న 40, 18న 6 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు**

(శ్రీనివాసం) తిరుపతిలో

సెప్టెంబర్ 6న 3, 13న 13, 18న 33, 19న 9, 20న 40 గదులు ఖాళీగా ఉన్నాయి.

- టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

- ప్రతి మంగళవారం సెలవు
- సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

మహా గణపతిం.. మనసా స్మరామి...

విఘ్నాలు తొలగించు వినాయకా.. వివేకం కలిగించు గణనాయకా.. నేడు వినాయక చవితి



పండుగ పూజా కార్యక్రమాలకు అవసరమైన సామగ్రి కోసం భక్తుల సందడి



కడప, కల్చరల్ : జ్ఞానప్రదాతగా సర్వకార్యాలకు శుభుడుగా హిందువులు వినాయకుని పూజిస్తారు. ప్రతిఏటా భాద్రపద శుద్ధచవితి నాడు వినాయకచవితిని ఘనంగా జరుపుకుంటారు.

ఎలుక వాహనం : ఎలుక దంతాలు నిరంతరం పెరుగుతూనే వుంటాయి. కనుక ఎలుకలు నిరంతరం ఏదో ఒక దానిని కొరుకుతూనేవుంటాయి. అలాగే మనిషికి ఆలోచనలు నిరంతరం వస్తుంటాయి. అవి మనిషిని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. ఆలోచనలకుమూలం మనసు కావున దీన్ని అదిమిపట్టాలని ఎలుకను వినాయకుడు తొక్కిపట్టి భక్తులకు వరాలను కలిగిస్తాడని విశ్వాసం.

యజ్ఞపవీతం: అహంకారాన్ని వీడాలని దీని అర్థం. ఒక లక్ష్యం కోసం యజ్ఞాలు ఆచరిస్తారు. ఏలక్ష్యమైనా సాధించాలంటే కఠోర దీక్షఅవసరం. పరమపదాన్ని అందుకోవాలంటే అన్ని రకాల అజ్ఞానానికి మూలమైన అహంకారాన్ని వీడితే ముక్తి లభిస్తుంది.

పత్రిపూజ : 21 రకాల ఆకులు పర్యావరణలో జీవులకు శుభ్రమైన ప్రాణవాయువు అందిస్తాయి. పీల్చేగాలి స్వచ్ఛమైనప్పుడు ఆలోచనలు స్వచ్ఛతను పొందుతాయి. చేసే పనులు సంపూర్ణమవుతాయి.

నైవేద్యం : ఆవిరితో చేసే వంటకాలు ఆరోగ్యదాయకాలు కుడుములు, ఉండ్రాళ్లు వినాయకునికి ఇష్టమని చెప్పడంలో ఉద్దేశ్యం ఆరోగ్యం పెంచుకోమనే నైవేద్యాన్ని అందరికీ పంచడమంటే జ్ఞానానికి అందరికీ పంచాలని ప్రజలంతా కలిసిమెలిసి వుండాలన్నదే సందేశం.

వినాయక చవితి సందడే సందడి

హిందువులకు అతిముఖ్యమైన పండుగలో వినాయకచవితి ఒకటి. ఈ పండుగకు సరంజామా చాలా ఎక్కువే. కావున భక్తుల కోలాహలం హడావుడి మొత్తంగా జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం సందడిసందడిగా కొనసాగింది. పోటాపోటీగా వివిధ ఆకులతో తీర్చిదిద్దిన విగ్రహాలను భక్తులు పరిగించి ఎంచి తమ ప్రాంతాల్లో కొలువుదీర్చుటకు వివిధ వాహనాల్లో తరలివచ్చారు.

పూజా కార్యక్రమాలకు అవసరమైన సామగ్రికి పట్టణాలకు రావడంతో సందడి నెలకొంది.మామిడి ఆకులు, అరటితోరణాలు, మొక్కజొన్న, గరిక, వివిధ రకాల పండ్లు, పూలు కొనుగోళ్లతో వైవీస్ట్రీట్, మద్రాసురోడ్డు, రాజీవ్‌పార్కు, అప్సర సర్కిల్, ఎర్రముక్కపల్లె, ఐటీఐ కూడళ్లు జనంతో కళకళలాడాయి.





చిన్నసింగాయపల్లెలో మోకాళ్ళలోతు నిలిచిన వర్షపు నీరు

గ్రామాల్లో అధ్వాన్నంగా వీధులు

దువ్వూరు: మండల పరిధిలోని చిన్నసింగాయపల్లెలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గ్రామంలోని బీసీ కాలనీలో మోకాళ్ళ లోతు వర్షపు నీరు నిల్వడడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే మండల పరిధిలోని సంజీవయ్యరెడ్డిపల్లె పంచాయతీ పుల్లారెడ్డిపేటలో వీధులు జలమయమయ్యాయి. రైస్‌మిల్లు ఎదురుగా ఉన్న వీధిలో వర్షపు నీరు అధికంగా నిలుస్తూ ఇళ్ళలోకి వెలుతున్నాయి. రోడ్డు, కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



జలమయమైన పుల్లారెడ్డిపేట



నవరత్నాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లండి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, పాల్గొన్న కార్యకర్తలు.

మైదుకూరు రూరల్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు పథకాలను ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు తెలియజెప్పాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అకేపాటి.అమర్‌నాద్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కోన్నాడు.స్థానిక వనిపెంట రోడ్డులోని డీసీఎల్ పంక్షన్ హాల్‌లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నవరత్నాల సభను అకేపాటి.అమర్‌నాద్‌రెడ్డి, రఘురామిరెడ్డిలు నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 100కు పైగా వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారన్నారు. రైతు, డ్వాక్రా మహిళల రుణమాఫీ చేస్తామని 88వేల కోట్ల రుణమాఫీలో కేవలం 11వేల కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి వారిని అప్పుల్లో కూరుకపోయేలా చేశారని ఎద్దేవా చేశారు. బూత్‌స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తామని, వారు గ్రామల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓపిగ్గా కూర్చోని వై.యస్ పాలన, చంద్రబాబు పాలన తీరును ప్రజలకు అర్థమైయ్యేలా తెలియజేస్తారని తెలిపారు. అక్టోబర్ 25,26 తేదీలలో ఇడుపులపాయ నుంచి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి 6నెలల పాటు పాదయాత్ర చేయబోతున్నారని, ఆయన నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోనున్నారని తెలిపారు. అనంతరం కార్యకర్తలు బైక్‌లలో ర్యాలీగా జయలుదేరి కడప రోడ్డులోని వై.యస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముగ్గురు పీ.కె బృందంతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ గ్రామ సభలు

మైదుకూరు రూరల్ : మండలంలో వనిపెంట గ్రామంలోని గ్రామ సచివాలయంలో గురువారం రైతుసేవలో-రెవెన్యూశాఖ కార్యక్రమం తహసీల్దార్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల రోజులుగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారంతో ముగిశాయి. ఈ గ్రామసభలలో ముఖ్యంగా చాలా మంది రైతులు కొత్త పాస్‌బుక్కులు, పాస్‌బుక్‌లలో పేర్ల తప్పులను సరిదిద్దాలని విజ్ఞప్తి చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామసభ నిర్వహణలో భాగంగా తహసీల్దార్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతులు తమ రెవెన్యూ సమస్యలను గ్రామంలో తీర్చుకునేందుకు ఇది ఒక మంచి అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఏకాంత్, వీఆర్‌ఓలు రమణారెడ్డి, నిర్మల, సర్వేయర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఏర్పాట్లు

మైదుకూరు / రూరల్ : తొలి పూజాధిపతి వినాయకుడిని వాడవాడలా కొలువుదీర్చేందుకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తు న్నారు. మైదుకూరులో ఒక అడుగు నుంచి 15 అడుగల ఎత్తుగల వినాయక విగ్రహాలను తయారు చేశారు. వారి వద్ద నుంచి కొనుగోలు చేసి వాహనాల ద్వాదా విగ్రహాలను తరలిస్తున్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పండుగ కావడంతో గురువారం పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయల్ సర్కిల్‌లోని ప్రధాన రహదారులపై వినాయక విగ్రహాలతో పాటు పూజా సామగ్రి చెరుకులు, పండ్లు, జొన్నకంకులు, యలక్కాయలు, పత్తి తదితర వస్తువులను బండ్లపై పెట్టుకొని అమ్మకాలు సాగించారు. వీధుల్లో యువకులు ఒక టీంగా ఏర్పడి చందాలు పోగు చేసుకొని భారీ విగ్రహాలు ఏర్పాటుచేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేగాక పండుగ దినాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

మట్టి విగ్రహాలపైనే మొగ్గు : కాలష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ కొరకు చాలామంది మట్టి విగ్రహాలనే కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలోని వివేకానంద చైతన్యసమితి వారు ప్రత్యేకంగా చిన్నవి మట్టి విగ్రహాలను తయారు చేయించారు. వాటిపై పట్టణంలో ప్రచారం చేపట్టి మట్టి విగ్రహాలనే కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు.

కొలువయ్యేందుకు వెళుతున్న గణనాథులు

గణపతి మహరాజ్‌కు జై..అంటూ యువత మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప తదితర ప్రాంతాలకు ట్రాక్టర్లు, ఆటోలు, లారీలలో వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసి వినాయక విగ్రహాలు తెచ్చి గ్రామాలకు తీసుకెళ్లారు. కుల మతాలకు అతీతంగా అందరు పండుగను ఘనంగా ఉత్సాహంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గురువారం గణనాథుల్ని రంగులు చల్లు కుంటు, కేరింతలు కొడుతూ విగ్రహాలను గ్రామాలకు తీసుకెళుతున్నారు.

దువ్వూరు మండలంలో...: వినాయకచవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాట్లను పూర్తి చేశారు. శుక్రవారం చవితిని పురస్కరించుకొని యువకులు ఉత్సాహంగా విగ్రహాలను కొనుగోలు చేసి తరలించారు. వాడవాడలా విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పందిళ్లను సిద్ధం చేశారు. పోలీసు, విద్యుత్ శాఖ అనుమతిని తప్పనిసరిగా పొందాలని ఆదేశించడంతో నిర్వహకులు అనుమతి పత్రాలను సమర్పించారు.



క్రేన్ సహాయముతో భారీ విగ్రహాలను వాహనాల్లోకి ఎక్కిస్తున్న యువకులు



గ్రామాలకు వినాయకున్ని తీసుకెళుతున్నయువకులు

మట్టివిగ్రహలను పూజించాలి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయకచవితిన మట్టివినాయక విగ్రహలను పూజించాలని ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి సూచించారు. గురువారం దువ్వూరులోని వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రఘురామిరెడ్డి, వాసవి క్లబ్ సభ్యులు పట్టాభిరామయ్య, ఆరవేటి రవీంద్ర, సత్యం, నాగేశ్వరరావు, కిశోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాల కొరకు మూడవ దఫా ప్రవేశాల కోరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాధికారి ఒక ప్రకటనలో తెలిపారు 25వ తేదీనుంచి దరఖాస్తులు 25వ తేదీనుంచి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు 28వ తేదీలోపు ఎర్రగుంట్ల ఐటీఐ నందు ఇవ్వాలన్నారు.30వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయని ఇతర వివరాలకు ఐటీఐ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

మట్టి వినాయకుల విగ్రహాలు పంపిణీ



విగ్రహాలను పంపిణీ చేస్తున్న వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: పండుగ సందర్భగా మట్టి వినాయకున్ని పూజించే పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. పండుగ సందర్భంగా నల్లబోతుల చిట్స్ ఆధ్వర్యంలో గాంధీరోడ్డులో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా నల్లబోతుల చిట్స్ ఎండి నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రెండేళ్ళ నుండి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. 3వేల విగ్రహాలను పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ ఆసంరఘురామిరెడ్డి, డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

పండుగ సందడితో విక్రయాల జోరు

ప్రొద్దుటూరు కల్చరల్: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కొత్తమార్కెట్ వినియోగదారులతో సందడిగా మారింది. గురువారం ఉదయం నుండి మామిడాకులు, వినాయక విగ్రహాలు, చెరకు గడ్డలు, వివిధ రకాల పూలు, పండ్లను మార్కెట్ ఆవరణమైన శివాలయం రోడ్డంతా కొనుగోదారులు ఏర్పాటు చేశారు. పట్టణానికి ఈ ఏడాదిఇ చెరకు గడ్డలు అధికంగా వచ్చాయి. కిలో రూ120-170రూ.లను గతంలో విక్రయించగా ఈ ఏడాది అధిక సంఖ్యలో చెరకు గడ్డలు వచ్చాయి. కిలో రూ.60లచొప్పున విక్రయించడం జరుగుతోంది. మామిడాకులు కట్ట పది రూపాయలతో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. వివిధ రకాల పూలను కిలో రూ250ల చొప్పున ఖిక్రయాలు చేశారు. వినాయక విగ్రహాలను రంగు, సైజును బట్టి రూ.200-70ల దాకా విక్రయాలు చేశారు. మట్టి వినాయక విగ్రహాలను రూ.70లకు విక్రయిస్తున్నారు. శివాలయం రోడ్డంతా పండుగ సందడితో వినియోగదారులతో కళకళలాడుతోంది.

దెబ్బతిన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

● ఇబ్బంది పడుతున్న డాక్యుమెంట్ రైటర్లు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని ఆవరణం రిజిష్టర్లకోసం వచ్చి న ప్రజలతో కిటకిటలాడుతుంటుంది. కార్యాలయ పైకప్పు దెబ్బతినడంతో డాక్యుమెంట్ రైటర్లు భయపడుతున్నారు. డాక్యుమెంట్ రైటర్లు ఊడిపోయిన పెంకుల వరండాలోనే డాక్యుమెంట్లను రాయడం, స్టాంపులు విక్రయించడం నిత్యకృత్యమైంది. మౌలిక వసతులు లేవు. ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణంలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.



వరండాలో పైకప్పు పెంకులూడిన దృశ్యం



డాక్యుమెంట్లు రాస్తున్న రైటర్లు



సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజలు, వ్యాపారులు

వానొస్తే చెరువే...



రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

మైలవరం: కర్మలవారిపల్లెలో మురికినీరు రోడ్డుపై నిలబడడంతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుపై నీరు నిలబడుతుండడంతో గ్రామంలోకి వెళ్లాలన్నా, జమ్మలమడుగువైపు రావాలన్నా ఈ నీటిలోంచే రావాల్సి ఉందని, గ్రామంలో అన్ని వీధుల్లో సిమెంటు రోడ్లు వేశారని గ్రామస్థులు తెలిపారు. ఈ కొంచెం కూడా వేస్తే నీరు రోడ్డుపై నిలబడకుండా వెళ్లే అవకాశం ఉందని, తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విన్నవిస్తున్నారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ :	లై
వెంకటేశ్వర :	జయ జానకి నాయకి
బీవీఎస్:	గౌతమ్ నంద
ఆరవేటి:	నేనే రాజు నేనే మంత్రి
అర్చన :	లక్ష్మీకటాక్షం
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	నేనే రాజు నేనే మంత్రి
స్క్రీన్ -2 :	జయ జానకి నాయకి
స్క్రీన్ -3 :	ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

ప్రొద్దుటూరు డిపోకు 'పల్లెవెలుగు'లే బలం



పల్లెవెలుగు బస్సుక్కెతున్న ప్రయాణికులు

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆర్టీసీకి ఆధారం పల్లెవెలుగు బస్సు. రాష్ట్రంలోనే 2వస్థానంలో నష్టాలో ఉన్న ప్రొద్దుటూరు డిపోకు పల్లెవెలుగు బస్సులు ఆధారంగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు. జిల్లాలో 8ఆర్టీసి డిపోలు ఉన్నాయి. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరు డిపోలో 81 పల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. ప్రొద్దుటూరులో 153 బస్సులు ఉండగా సగం పైగా పల్లెవెలుగు బస్సులు ఉండడం గమనార్హం. ప్రొద్దుటూరు డిపో నుండి మైదుకూరు మీదుగా కడపకు 16, వేంపల్లెకు 16, పులివెందులకు ఆరు, కమలాపురం మీదుగా కడపకు 11, ఆళ్ళగడ్డకు 10, తాడిపత్రికి ఆరు పల్లెవెలుగు బస్సులు ఏర్పాటు చేశారు. ఈపల్లెవెలుగు బస్సులు ప్రయాణికులకు తక్కువ ఛార్జిలతో దూర ప్రాంతాలకు చేర్చడం, వివిధ పల్లెవాసులకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వలన ప్రయాణికులు పల్లెవెలుగులపై ఆధారపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారులలో ఉండే గ్రామీణులందరికి ప్రొద్దుటూరు డిపో బస్సులు రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతోంది. యర్రగుంట్ల నుండి వేంపల్లె మార్గం వరకు ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికి ప్రొద్దుటూరు డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సులు మాత్రమే ఆధారంగా ఉన్నాయి. ప్రయాణికులతో పాటు వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి ప్రొద్దుటూరులోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులందరికి పల్లెవెలుగులు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని చెప్పవచ్చు.

● నష్టాలను పూడుస్తున్న పల్లెవెలుగు బస్సులు- పల్లెవెలుగు బస్సుల ద్వారా స్థానిక డిపోకు ఉన్న నష్టాలను పల్లెవెలుగు బస్సులు పూడుస్తున్నాయని చెప్పవచ్చు. ఈమార్గంగుండా ఈనెల ఒకటవ తేదీ నుండి 17వ తేదీ వరకు 93లక్షల 37వేల 942రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. కిలో మీటరుకు రూ.32లు రావల్సి ఉండగా రూ.28 నుండి రూ.29లు మాత్రమే ఆదాయం వస్తోంది. ప్రస్తుతం ఉన్న నష్టాల నుండి కొంత మేర ఉపశమనంగా పల్లెవెలుగుల ఆదాయాన్ని అందిస్తున్నాయి.

జనం ఆదరిస్తేనే లాభాలు- డీఎం

ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణించినప్పుడే సంస్థకు లాభం వస్తుందని డీఎం హరి ఆంధ్రజ్యోతికి చెప్పారు. కడపలాంటి సుదూర ప్రాంతాలకు ద్విచక్ర వాహనాలపై వెళ్ళడం వల్ల బస్సుల్లో ఎక్కే వారి సంఖ్య తక్కువ అవుతోందన్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం బస్సులను అధికంగా ఏర్పాటు చేశామని, వినియోగించుకోవాలని కోరారు.

మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించండి

కలెక్టర్‌ను కోరిన ఛైర్మన్ శివారెడ్డి

చెన్నూరు: కడప మార్కెట్‌యార్డు అభివృద్ధి పరంగా బాగా వుండడంతో పాటు వచ్చిన రైతులు నష్టాలపాలు, దళారులపాలు కాకుండా సహకరించాలని ఛైర్మన్ ఐ.శివారెడ్డి కలెక్టర్ బాబూరావునాయుడును కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. మార్కెట్‌యార్డులో వసతులు, జరగాల్సిన అభివృద్ధి, వున్ననిధులు, రాబోవు నిధులు విషయమై మాట్లాడడంతో పాటు రైతులకు ప్రత్యేకించి చేయాల్సిన పనులు, రైతుల సమస్యలపై వివరించారు. గతం కన్నా ప్రస్తుతం యార్డు పనితీరు మెరుగయ్యేలా తనవంతు గట్టి కృషి చేస్తానని కలెక్టర్‌కు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి మధ్యనే వినాయక విగ్రహ ఏర్పాట్లు

కడప, ప్రకాష్‌నగర్: నేడు జరిగే వినాయక చవితి ఉత్సవాలకు భక్తులు వర్షపు నీటిలోనే ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం కురిసిన జడివాన కారణంగా ప్రకాష్‌నగర్‌లో వర్షపునీరు ఎక్కడ చూసినా దర్శనమిస్తోంది. అయినా భక్తులు వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వర్షంలోనే ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఎక్కడ చూసినా వర్షపునీరు నిల్వలు వుండడంతో చేసేదేమీ లేక వర్షపునీటి మధ్యలోనే భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.



వర్షపునీటి మధ్యనే వినాయక విగ్రహ ఏర్పాట్లు

క్రికెట్ టోర్నమెంట్ వర్షార్పణం

కడప, స్పోర్ట్స్: నగరంలోని మూడు క్రీడా మైదానాల్లో జరుగుతున్న మూడురోజుల అండర్-16 క్రికెట్ అంతర్ జిల్లా పోటీలు వర్షం కారణంగా రెండో రోజు పూర్తిగా జరగలేదు. శుక్రవారం మూడోరోజు మ్యాచ్ జరగనుంది.

ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

కడప, ఎర్రముక్కపల్లె: ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించి ప్రత్యేక పరిరక్షణ చట్టం తీసుకురావాలని ప్రైవేటు విద్యాసంస్థల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు గురువారం ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ నేపథ్యంలో ఐక్యవేదిక నాయకులు కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. కర్నూలు జిల్లాలో శ్రీనివాసులరెడ్డిపై జరిగిన దాడుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు ఎంవీ రామచంద్రారెడ్డి, ఇలియాస్‌రెడ్డి, గంగయ్య, రాజగోపాల్‌రెడ్డి, పీవీ రమణ, రమేష్‌రెడ్డి, పీవీ రమణారెడ్డి, శివశంకర్‌రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఐక్యవేదిక నాయకులు

లోకహితం.. ఆరోగ్యప్రదం... వినాయక వ్రతం - ఎమ్మెల్యే



రాయచోటిటౌన్: వినాయక వ్రతం వల్ల లోకహితం, ఆరోగ్యప్రదం కలుగుతాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకల విఘ్నాలు తొలగించే దేవుడు విఘ్నేశ్వరుడన్నారు. వినాయకుడి ఆశీస్సులతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, కరువు పోవాలని, ప్రజలందరికీ ఆయురోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో సుఖ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

వినాయక చవితి సందర్భంగా...

కిటకిటలాడిన దుకాణాలు

● తరలిన గణనాధులు ● పండ్లు, పూలకు పెరిగిన గిరాకీ

రాయచోటిటౌన్/చిన్నమండెం: ఈనెల 25వ తేదీ శుక్రవారం వినాయక చవితి పండుగను పురష్కరించుకుని గురువారం రాయచోటి పట్టణంలోని దుకాణాలు, పండ్లు, పూల అంగళ్లు, అరటి పిలకల దుకాణాలు ప్రజలతో కిటకిటలాడాయి. అరటి కొమ్మలతో పాటు వినాయకునికి ఇష్టమైన గరిక, ఎలక్కాయలు, జామపండ్లు, చెరుకుగడలు తదితర వస్తువుల కొనుగోలుకు ఎగబడ్డారు. బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన అరటి కొమ్మల విక్రయాలు జోరుగా సాగాయి. అలాగే పండ్లు, పూలకు మంచి గిరాకీ లభించింది. వ్యాపారులు రెండు రోజులు ముందుగానే అరటికొమ్మలు, చెరుకు గడలు, గరిక, ఎలక్కాయలను పట్టణానికి తరలించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పట్టణ ప్రజలు వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలకు తరలించడంతో విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో అవసరమైన వస్తువుల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. దీనికితోడు పల్లె ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఆటోలు, వాహనాల్లో తరలివచ్చి వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలిస్తున్నారు. వాతావరణ కాలుష్య నివారణ తో పాటు పూజకు మేలన్న ఉద్దేశ్యంతో మట్టి వినాయకుడి విగ్రహాల విక్రయాలు జోరుగా సాగాయి. హిందూ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం మొదటగా గణపతిని పూజించిన అనంతరం ఇతర దేవుళ్లకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా వినాయక చవితి ఉత్సవాలకు ప్రజలు ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో, వీధుల్లో చందాలు సేకరించి విగ్రహాలను ఏర్పాటు చేసి 3, 5, 7, 9, 11 రోజులు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం జరుగుతుంది. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లను చేపట్టారు.

గ్రామాలకు తరలుతున్న గణనాధులు

రామాపురం: శ్రీగణేష్ చతుర్థి పండుగ పురష్కరించుకుని గణేష్ ప్రతిమలను పలు వాహనాలలో గ్రామాలకు నిర్వాహకులు తరలిస్తున్నారు. తొలుత గ్రామాల్లో స్తబ్దతగా ఉన్నప్పటికీ వారం, పది రోజులుగా నిర్వాహక కమిటీలు అత్యుత్సాహంతో ప్రతిమలను కొనుగోలులో భాగంగా భారీ విగ్రహాలకు అడ్వాన్సు ఇచ్చి బుకింగ్ చేసుకున్నారు. దీంతో గురువారం ఉదయం ఒకింత వర్షం వస్తున్నా ట్రాక్టర్లు, ఇతరత్రా వాహనాల్లో భారీ గణేష్ ప్రతిమలను ఆయా గ్రామాలకు చెందిన కమిటీ సభ్యులు, యువకులు పట్టణ ప్రాంతాల నుండి తీసుకెళుతున్నారు. వీటిని గ్రామాల్లో కొలువుదీర్చడానికి ఏర్పాట్లు కూడా ముమ్మరంగా చేస్తున్నారు. ఆలయాల వద్ద, మూడు రోడ్ల సర్కిల్‌లోను, చలువ పందిర్లు, ప్రజలు స్వామిని దర్శించుకోవడానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో ప్రతి గ్రామంలోను ఈ మారు గణేష్ ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ రక్షణ

గాలివీడు: మట్టి విగ్రహాలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని మాదాసి వెంకటప్ప మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రముఖ న్యాయవాది, రిటైర్డ్ లెక్చరర్ కానాల బయారెడ్డి పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ప్రతి ఊరిలోను, ప్రతి వీధిలోను, పాఠశాలల్లోను, కళాశాలల్లోను మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేవారని, ఆ తరువాత రాను రాను ఇతర వస్తువులతో తయారయ్యే విగ్రహాలు వస్తున్నాయని, వీటి వల్ల పర్యావరణం, నీటి కాలుష్యం పెరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.





మట్టి వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న మహిళలు



వినాయకుడి కోసం అరటి పిలకలు, చెరుకు గడలు కొనుగోలు చేస్తున్న దృశ్యం



గణనాధుడికి ప్రియమైన వెలగ పండు, చెరుకు గడలు



లారీలో వినాయకుడి విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం



మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమ వద్ద నూలివీడు సరస్వతి పాఠశాల విద్యార్థులు

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం



విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

చిన్నమండెం: ఎంఆర్ (మీజిల్స్, రుబెల్లా) వ్యాక్సిన్‌తో తట్టు రుబెల్లా వ్యాధులు దూరవుతాయని ఉపాధ్యాయుడు కుమార్ అన్నారు. మండలంలోని దేవగుడిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరములలోపు పిల్లలందరికి ఈ వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రమణ నాయక్, చక్రపాణి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల విద్యుత్‌కు అనుమతి తీసుకోవాల్సిందే

చిన్నమండెం: వినాయక మండపాలలో విద్యుత్ వినియోగం కోసం నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ రామక్రిష్ణ పేర్కొన్నారు. విద్యుత్ వాడకాన్ని బట్టి ముందస్తు కరెంటు చార్జీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వినాయక ఉత్సవం పరిమిత కాలం కాబట్టి ఆ మేరకు విద్యుత్ చార్జీలు చెల్లించి వినియోగించుకోవాలంటున్నారు. మండపం నమోదుకు రూ.100 చెల్లించాలన్నారు. అనంతరం 250 వాట్స్‌కు రూ.500, 500వాట్స్‌కు రూ.1000, 1000వాట్స్‌కు రూ.2250, 1500 వాట్స్‌కు రూ.3వేలు. 2000 వాట్స్‌కు రూ.3750, 2500 వాట్స్‌కు రూ.4500, ఇలా వాట్స్ పెరిగేకొద్దీ ఎక్కువ చార్జీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నిర్వాహకులు ఈ వివరాలను గుర్తుంచుకొని తమ కార్యాలయంలో సంప్రదించి చార్జీలు చెల్లించాలన్నారు. అక్రమ వినియోగాన్ని అనుమతించబోమన్నారు.

రైతు సమస్యల కోసమే గ్రామ సదస్సులు

లక్కిరెడ్డిపల్లె: భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ కృపావతి పేర్కొన్నారు. గురువారం మద్దిరేవుల ఈడిగపల్లెలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను అక్కడికక్కడికే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న రెండు అర్జీలను తొందరలో పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ సోమశేఖర్, వీఆర్వో సీతారామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



అర్జీలను తీసుకొంటున్న ఆర్ఐ

గ్రామాలకు బయలుదేరిన గణనాధులు

సంబేపల్లె: ఊరూవాడా ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేపట్టే వినాయక చవితి పండుగకు గణనాధులను తరలించారు. 9 రోజుల పాటు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. గణనాధులను నిలపెట్టేందుకు మండపాలను సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా భక్తులు పట్టణం నుంచి పల్లెలకు ట్రాక్టర్లపై, ఆటోల్లో వినాయక విగ్రహాలను తరలించారు.



ఆటోలో తరలిస్తున్న దృశ్యం

స్కూలు యాజమాన్యంపై దాడి బాధ్యులను అరెస్టు చేయాలి

● ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం

రాయచోటిటౌన్: కర్నూలు జిల్లాలో ఈనెల 19న ప్రైవేటు స్కూల్స్ కరస్పాండెంట్లు పుల్లయ్య, శ్రీనివాసులరెడ్డిపై విద్యార్థి సంఘ నాయకుల దాడిని నిరసిస్తూ గురువారం నిర్వహించిన ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా బీపీఈడీ కళాశాలల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎస్ఎన్‌కాలనీ నుంచి పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నేతాజీ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కుటుంబ, వ్యక్తిగత సమస్యల వలన బాలికలు ఆత్మహత్య చేసుకుంటే విద్యాసంస్థల కరస్పాండెంట్లు బాధ్యత వహించాలంటూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు దాడికి పాల్పడడం దారుణమన్నారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి, సీఐ మహేశ్వర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల, కళాశాలల కరస్పాండెంట్లు వీఆర్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, జనార్థన్, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్‌నాధరెడ్డి, నాగేశ్వరరావు, ఇషాక్‌అలీఖాన్, శ్రీనివాసులరెడ్డి, రామాంజులు, ఖాదర్‌వల్లి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



నేతాజీ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసిన ప్రైవేటు స్కూళ్ల కరస్పాండెంట్లు

ఉచిత వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

పోరుమామిళ్ల : స్థానిక ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు, విద్యార్థుల సౌకర్యార్థం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో వీరారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ నాయకులు కొండా రామక్రిష్ణారెడ్డి తెలిపారు. విజయమ్మ గతంలో ఆర్టీసీ అధికారులు స్థలం కేటాయిస్తే వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇందుకు సంబంధించి గురువారం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో రామసుబ్బయ్య, టీడీపీ నాయకులు స్థలపరిశీలన చేశారు.

నిబంధనలు పాటించి.. ప్రమాదాలను అరికట్టండి

పోరుమామిళ్ల : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిం చి ప్రమాదాలను అరికట్టాలని బద్వేలు ఆర్టీఏ అధికారి మధుసూదన్ అన్నారు. గురువారం పోరుమామిళ్లలో స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ లైసెన్స్‌లు కలిగి, హెల్మట్లు తప్పని సరిగా వాడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకొని ప్రమాదాల బారిన పడరాదన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కూడా రోడ్డు దాటినప్పుడు నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పాండురంగారెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌నాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్టీఏ అధికారి మధుసూదన్

మహానంది కృషి అభినందనీయం

పోరుమామిళ్ల : తోకలపల్లె పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు మహానంది చేసిన కృషి అభినందనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు. తోకలపల్లెలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి బదిలీ అయిన సందర్భంగా గురువారం గ్రామస్థుల ఆధ్వర్యంలో సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సన్మానసభలో గ్రామపెద్దలు రావూరి నాగభూషణం, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు బాలరాజు, రత్నస్వామి, వీరయ్య, దశరథరామయ్య, రమణారెడ్డి, తదితరులు మాట్లాడుతూ మహానంది విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, సీడీల ద్వారా విద్యాబోధన చెప్పి మండలంలోనే తోకలపల్లె పాఠశాల అంటే ప్రాధాన్యత సంతరించుకునేలా చేశారని కొనియాడారు. దీంతో విద్యార్థులతోపాటు గ్రామస్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వెంకటయ్య, గుర్రయ్య, విద్యాకమిటీ చైర్మన్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు

వరిగట్లపై కందిసాగు రైతులకు లాభదాయకం

కాశినాయన : వరిసాగు చేసుకునే రైతులు గట్లపై కందినాటినట్లు అయితే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ విస్తరణాధికారి రవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బసనపల్లెలో రైతు వెంకటసుబ్బారెడ్డి వరిపొలం గట్లపై కందినాటించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిగట్లపై నాటే కంది మొక్కలపై అకింతల పురుగు సంతతి జరిగి వరిలో వచ్చే గోదమ, ఉకుపచ్చ దోమల ఉధృతి తగ్గుతుందన్నారు. కందిసాగు చేయడం వలన కలుపుతగ్గుతుందన్నారు. రైతులు వరిగట్లపై కందిసాగుచేసుకుంటే మిశ్రమ ఆదాయంతోపాటు వరిపైరుకు కూడా చీడపీడల నివారణకు ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ పావని, నాగరత్నం, స్థానిక రైతులు పాల్గొన్నారు.


వరిగట్లపై కందినాటిస్తున్న వ్యవసాయాధికారులు

మృతుల కుటుంబాలకు విజయజ్యోతి పరామర్శ

గోపవరం : మండలంలో ఇటీవల మృతి చెందిన ఇరువురి కుటుంబాలను టీడీపీనేత, వైఎస్‌యా పాలకమండలి సభ్యురాలు ఎన్‌డి విజయజ్యోతి గురువారం తన అనుచరులతో కలసి పరామర్శించారు. బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన మాజీ మల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వల్లెల భాస్కర్‌రెడ్డి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే సంగసముద్రం గ్రామానికి చెందిన పెంచలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న విజయజ్యోతి గురువారం ఆయా గ్రామాల్లో వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లాయర్ గోపాల్‌రెడ్డి, టీడీపీనేతలు జయరామిరెడ్డి, ఈర్ల రంగయ్య, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.


బ్రాహ్మణపల్లెలో భాస్కరరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న విజయజ్యోతి

వర్షం వస్తే.. తోకలపల్లె రోడ్డు మురికిమయం

పోరుమామిళ్ల : మండల పరిధిలోని తోకలపల్లె రోడ్డు మురికిమయంగా మారడంతో దుర్వాసన వస్తోందని గ్రామానికి చెందిన మహిళలు వాపోయారు. వర్షం వస్తే చాలు గ్రామంలోని ప్రధాన రహదారి అంతా వర్షపునీరు చేరి మురికికుంటను తలపిస్తుంది. దీంతో గ్రామస్థులు ఈరహదారిలో రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్నా ఆ మురికినీటిలో వెళ్లాల్సిన దుస్థితి. దాదాపు 150 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో ఆ దారే ప్రధాన దారి కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు, నాయకులకు తెలిపినా ఫలితం శూన్యం.

వర్షాకాలంలో మురుగు నీటిలో దోమలు ఆవాసాలు ఏర్పరుచుకొని, రోగాలు వస్తాయని గ్రామానికి చెందిన వెంకటమ్మ, ధనమ్మ, మరి కొందరు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకు దగ్గర నుంచి స్కూలు భవనం వరకు సిమెంట్ రోడ్డు వేస్తే మాకు తిప్పలు ఉండవని చెబుతున్నారు. మాగ్రామంపై నాయకులు, అధికారులకు ఎప్పుడు కనికరం కలుగుతుందో, ఎప్పుడు సిమెంట్‌రోడ్డు వేస్తారోనని గ్రామస్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు.


తోకలపల్లెలో మురుకికుంటగా మారిన ప్రధాన రహదారి

రిజిస్టర్ల నిర్వహణపై శిక్షణ

పోరుమామిళ్ల : మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద జరిగే పనులకు సంబంధించి గ్రామస్థాయిలో రిజిస్టర్ల నిర్వహణపై ఏపీడీ మొగల్‌చండు సురేష్ శిక్షణ ఇచ్చారు. గురువారం స్థానిక ఉపాధి కార్యాలయంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాల ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను తనిఖీ చేశారు. మండలస్థాయిలో ప్రతి పనికి సంబంధించిన ఫైల్ తయారుచేసి దానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఉండేలా చూడాలన్నారు. సోషల్‌ఆడిట్‌లపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఏపీడీఓ హరిబాబు, ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఏపీఓ శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

గోపవరం : రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందు కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తహసీల్దార్ నరసింహులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాలువపల్లె పంచాయతీ కార్యాలయంలో రైతుసేవలో రెవెన్యూశాఖ సదస్సు నిర్వహించారు. రైతులకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూముల ఆన్‌లైన్, ఈ పాస్‌పుస్తకాలకు 11 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హరి, సర్వేయర్ ఓబయ్య, మహేష్, వీఆర్వో నరసింహ, సర్పంచ్ బాలఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

పోరుమామిళ్లలో రెవెన్యూ సదస్సులు

పోరుమామిళ్ల : స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ హబీబున్నీసా అధ్యక్షతన రైతు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ అయూబ్‌ఖాన్, ఆర్‌ఐ దక్షణామూర్తి, వీఆర్వోలు డేవిడ్, వెంకటసుబ్బయ్యలు పాల్గొని రైతుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

బద్వేలు : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపాలెంలో రైతుసేవలో రెవెన్యూశాఖను గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల భూముల వివరాల్లో తప్పులు ఏమైనా ఉంటే సవరించుకోవాలన్నారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న భూమి వివరాలను సరిచేసుకునేందుకు రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సత్యమూర్తి, సర్వేయర్ శ్యామల, వీఆర్వో చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

కలసపాడు : కలసపాడులో వైఎస్‌యా పాలక మండలి సభ్యురాలు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. నేలటూరి రామక్రిష్ణారెడ్డి అనారోగ్యానికి గురికావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 20వేలు మంజూరైందని, ఇందుకు సంబంధించిన చెక్కును బాధితుడు క్రిష్ణారెడ్డికి విజయజ్యోతి అందజేశారు. కార్యక్రమంలో కలసపాడు మాజీ ఎంపీటీసీ రామసుబ్బయ్య, అబ్బిరెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న వైఎస్‌యాపాలక మండలి సభ్యురాలు విజయజ్యోతి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

సినిమా గైడ్

బద్వేలు

శేఖర్ : నేనే రాజు, నేనేమంత్రి

నౌషాద్ : జయ జానకి నాయక

లక్ష్మీనరసింహ : లై

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర : జయ జానకి నాయక

దేశాయి : నేనే రాజు, నేనేమంత్రి

నెరవేరనున్న పేదోడి సొంతింటి కల



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరద, మునిసిపల్ చైర్మన్ ఆసం

ప్రొద్దుటూరు అర్బన్: పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి సిఎం చంద్రబాబు పక్కా గృహాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారని, ప్రొద్దుటూరులో 26న ఉదయం భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరదరాజులరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డిలు తెలిపారు. మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పిఎంవైఆవాసాల కింద రామేశ్వరంలో సర్వే నెంబరు 147, 148, 149, 154లో 35.75 ఎకరాలలో జీప్లస్ త్రీ పద్ధతిలో పక్కా గృహాలను నిర్మిస్తారన్నారు. మునిసిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్దిదారుల నుంచి అంగీకార పత్రాలను తీసుకున్నామన్నారు. రెండు విడతలుగా 4157 ఇళ్ళు నిర్మిస్తారన్నారు. మొదటి విడతలో 2వేల ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు. మూడు రకాల గృహాలు నిర్మిస్తారని లబ్దిదారుల నుండి పైసా కూడా వసూలు చేయకుండా గృహ నిర్మాణం ప్రారంభిస్తున్నామన్నారు. టిట్కో ఆధ్వర్యంలో నాణ్యతతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తారన్నారు. భూమి పూజకు మంత్రులు ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరు అవుతారన్నారు.

ప్రొద్దుటూరులో వర్షం

ప్రొద్దుటూరు కల్చరల్: ప్రొద్దుటూరులో బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. రాత్రి 11గంటల నుంచి ఉదయం 7 వరకు 25.6మి.మీ వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పలు వీధుల్లో వర్షపునీరు నిలిచాయి. లోతట్టు ప్రాంతాలతో పాటు పట్టణంలో ఉన్న మడూరు, కొత్తపల్లె, ప్రొద్దుటూరు కాలువలు వర్షపు నీటితో పొంగాయి. గత రెండు రోజుల నుండి తీవ్రమైన ఎండకాయడంతో ఈవర్షం కొద్ది పాటి ఉపశమనాన్ని కలిగించినట్లైంది. కెసి కెనాల్‌కు నీరు రాకపోవడంతో వరుసగా కురుస్తున్న వర్షపు నీరు కాలువల్లో నిల్వ ఉండడంతో ఆనీటిని పొలాలకు రైతులు డీజల్ ఇంజన్ ద్వారా నీటిని పైపుల ద్వారా తోడుకుంటున్నారు.

పక్కా గృహాల్లో ప్రభుత్వ మోసం



కమిషనర్‌రకు వినతిపత్రం అందిస్తున్న ఫ్లోర్ లీడర్ మురళి

ప్రొద్దుటూరు అర్బన్: పీఎంవైగృహాల కింద చేపట్టిన పక్కాగృహాల్లో ప్రభుత్వ మోసం దాగిఉందని, పేదలకు మూడు సెంట్ల స్థలంలో ఉచితంగా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని వైసిపి ఫ్లోర్ లీడర్ మురళిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కమిషనర్ శేషన్నకు పక్కా గృహాల నిర్మాణం, భూమి పూజకు వ్యతిరేకంగా, 26న ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు వినతిపత్రం సమర్పించారు. మురళీ .మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో 3సెంట్ల స్థలంలో ఉచితంగా ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చిందన్నారు. చేనేతలకు లక్షా 50వేలతో పక్కా గృహం, మగ్గం షెడ్డు నిర్మిస్తామన్నారు. దీనికి విరుద్ధంగా సెంటు, అరసెంటు స్థలంలో లక్షలు వెచ్చించి నిర్మించే ఇళ్ళకు పేదల నుండి లబ్దిదారుని వాటాగా రూ.50వేలు, లక్ష రూపాయలను వసూలు చేస్తున్నారన్నారు. బ్యాంకు రుణాన్ని కూడా లబ్దిదారునిపై భారం మోపుతున్నారన్నారు. ప్రభుత్వం పేదలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందన్నారు. కౌన్సిలర్లు శివకుమార్ యాదవ్, వైసిపి నాయకులు బంగారురెడ్డి, పోసాభాస్కర్, వరలక్ష్మి, రమాదేవి, శాంతి , సరస్వతిలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

కొండాపురం : చామలూరు, ఎర్రగుడి గ్రామాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే జరుగుతోందని తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఏదైనా సమస్యలుంటే సంబంధిత తహసీల్దార్లు సరిదిద్దేందుకు సర్వేలోనే పాల్గొంటున్నారని ఆయన వివరించారు.

చదువుతో పాటు సంస్కారమూ అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: విద్యార్థులు చదువవుతో పాటు సంస్కారం అలవరచుకోవాలని మునిసిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గోల్డెన్ పార్కులో గీతం జూనియర్ కళాశాలవిద్యార్థులు ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతున్న క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నంత స్థానాలకు చేరుకోగలమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించకొని ప్రణాళికబద్దంగా కృషి చేస్తే విజయం సాధించవచ్చున్నారు. బాగాచదువుకొని తల్లిదండ్రులు, కళాశాలకు పేరు తేవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకుడ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్‌మీడియట్ కీలకమని వ్యాపకాలను పక్కన పెట్టి విద్యపై దృష్టిసారించాలన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ విశ్వనాధరెడ్డి, రిటైర్డు ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, రిటైర్డు అధ్యాపకుడు రామిరెడ్డి, ప్రిన్సిపల్ మనోహర్, డైరెక్టర్లు రామిరెడ్డి, లోకేష్, రమేష్, కృష్ణమూర్తి, లక్ష్మినారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల ఎంపికలో అక్రమాలు

ప్రొద్దుటూరు అర్బన్: సబ్సిడీ రుణాల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, టీడీపీ అనుకూల వ్యక్తులనే స్క్రీనింగ్ కమిటీ ఎంపిక చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్రె శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలను స్కీనింగ్ కమిటీలో వేసి ఎంపిక చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. స్కీనింగ్ సెలెక్షన్ కమిటీ టీడీపీ కార్యకర్తలను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎంపికకు ప్రమాణాలేమిటని, స్కీనింగ్ కమిటీ స్పష్టం చేయాలని ఆయన ప్రశ్నించారు. లేదంటే స్క్రీనింగ్ సెలెక్షన్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 28న మునిసిపల్ కార్యాలయం ముట్టడి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్, ఓబయ్య, ప్రసాద్, గోవిందు, కొండయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

కొండాపురం : స్వచ్ఛభారత్ కింద ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి తెలిపారు. ఎంపీపీ అనురాధ అధ్యక్షతన గురువారం కొండాపురం మం డల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి సర్పంచు వంట పాత్రలకు గాను రూ. 5 వేలు ఇవ్వాలన్నారు. దత్తాపురం సర్పంచు మాధవరెడ్డి మా ట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో పశుగ్రాసం ఏర్పాటుచేసుకునేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాలన్నారు. అదేవిధంగా చెత్తను నిల్వ చేసేందుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. రేగడిపల్లె సర్పంచు నరసింహారెడ్డి మాట్లాడుతూ మొక్కలు పెంచుకునేందుకు వెలుగు కింద విధివిధానాలను తెలపాలని ఏపీఎంను కోరారు. పునరావాస కేంద్రాల్లో టాయిలెట్లు ఏర్పాటుచేసుకునేందుకు స్వచ్ఛభారత్ కింద నిధులు ఇవ్వాలని దత్తాపురం సర్పంచు కోరారు. ఎంఈఓ ఓబులేసు మాట్లాడుతూ జిల్లాలో విద్యాపరంగా కొండాపురం మండలం మొదటి మూడు స్థానాల్లో ఉందన్నారు. బెడుదూరు సర్పంచు మాట్లాడుతూ తమ గ్రామంలో పాఠశాలకు కేటాయించిన ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌కు ఏ విధంగా పంపించారని ఎంఈఓను కోరారు. అది తమ పరిధిలో లేదని డీఈఓను అడుగుతామని ఎంఈఓ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో డీటీ గుర్రప్ప, మండలం లోని వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెమిస్టర్ విధానం అమలు

కడప, ఎర్రముక్కపల్లె : అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో 2017-18 విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యూనివర్శిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ సి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు సీబీసీఎస్ కింద సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ, అడ్మిషన్ల గడువు ఈ నెల 24 వరకు వుందని సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కోర్సు కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

కడప, రవీంద్రనగర్: జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని పార్లమెంట్‌లో వెంకన్న సాక్షిగా ప్రధాని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని ప్రైవేటు ఐటీఐ కళాశాలల జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో గురువారం 49వ రోజు ఉక్కు దీక్షలు చేస్తున్న వారికి పూలమాలలు వేసి మాట్లాడారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలనేది వ్యక్తిగత కోర్కె కాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే విభజన చట్టంలో రాసుకున్నాయని మూడేళ్లు గడుస్తున్నా ఉక్కు పరిశ్రమ పేరు ఎత్తడం లేదన్నారు. జిల్లాలో ఐటీఐ కళాశాలలలో సంవత్సరానికి వేలమంది విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వెళుతున్నారని, అదే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపిస్తే జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలచెన్నయ్య, తస్లీమ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్ల కోసం

28న వైవీయూలో ఇంటర్వ్యూలు

కడప, వైవీయూ: ఈ నెల 28న వైవీయూలో వివిధ విభాగాల్లో అకడమిక్ కన్సల్టెంట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వైవీయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విభాగాల వారీగా వివరాలు వైవీయూ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని, ఆసక్తి గల అభ్యర్థులు గమనించాలని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడు తమ పూర్తి బయోడేటాతో పాటు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్స్, అర్హత నకలుతో 28న ఉదయం 10 గంటలకు సంబంధిత విభాగాల అధిపతిని కలవాలని అభ్యర్థులకు సూచించారు.

మాసాపేట స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శిగా చమర్తి వెంకట్రామరాజు



రాయచోటిటౌన్: పట్టణంలోని మాసాపేటలో ఉన్న సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ (పాఠశాల సముదాయం) కార్యదర్శిగా చమర్తి వెంకట్రామరాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ ఎంపిక జరిగింది. పాఠశాల సముదాయ కార్యదర్శిగా ఎంపికైన వెంకటరామరాజు ఇందుకూరుపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల ఏపీసీపీఎస్ ఈఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎన్. లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో కంటి వైద్య పరీక్షలు

రాయచోటిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం రాయచోటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మదనపల్లెకు చెందిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ డీఈ సుబ్రమణ్యం, ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్‌రఫీ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివే గ్రామీణ పేద బాలికలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేయడం హర్షిందగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సగీర్, జామియా మసీదు కమిటీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నడిచేదెలా..?

- చెరువు మరమ్మతులతో రోడ్డుకు విఘాతం
- నిత్యం ప్రమాదాలు
- జారుతున్న వాహనాలు



పాపాయి చెరువు కట్టపై ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

చిన్నమండెం: చెరువు మరమ్మతుల పనులు చేశారు సరే... చెరువు మట్టి కట్టపై ఉన్న రోడ్డుపై వేయడంతో రోడ్డుకు విఘాతం కలిగిందంటున్నారు పడమటికోన కమ్మపల్లె వాసులు. ఈ దారిలో నిత్యం వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయట. ద్విచక్రవాహనాలు, ఆటోలు జారిపోతున్నాయని మొత్తుకుంటున్నారు. ఒకసారి ఆ వివరాలను పరిశీలిస్తే... నీరు-చెట్టు పనులలో భాగంగా రామనాధపురం, కమ్మపల్లెకు మధ్య ఉన్న పాపాయి చెరువు మరమ్మతులకు పనులు వచ్చాయి. కమ్మపల్లెకు వెళ్ళాలంటే పాపాయి చెరువు కట్టపై నుంచే రోడ్డు. ఇటీవల చెరువు మరమ్మతుల పనులు చేసిన గుత్తేదారులు కటవను చదును చేసి చెరువులోని మట్టిని తోలారు. ఈ బంకమట్టి వర్షానికి తడిచి ప్రమాదకంగా మారింది. కట్టపై ద్విచక్రవానాలు, ఆటోలు వెళ్లాలన్నా ప్రమాదకరంగా ఉంది. బంకమట్టిలో వాహనాలు జారిపోతున్నాయని గ్రామస్తులంటున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు, గుత్తేదారులు స్పందించి ఎర్రమట్టి తోలి ప్రమాదాల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

కళకళలాడుతున్న చెరువులు, కుంటలు

- రాయచోటిలో 70.4 మి.మీ వర్షపాతం నమోదు

రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం 70.4 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలుల్లోకి వర్షపునీరు చేరడంతో పలు చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. గడిచిన పది రోజుల్లో ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవడంతో చెరువులకు, కుంటలకు వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గురువారం కురిసిన వర్షానికి గ్రామాల్లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వర్షపు నీటితో నిండి పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా నీరు-చెట్టు కింద చేపట్టిన వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు వర్షంతో జళకళను సంతరించుకున్నాయి. ఖరీఫ్ సీజన్ వేరుశనగ సాగుకు ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులు వేరుశనగ పంటను అరకొరగా సాగుచేశారు. అయితే ఖరీఫ్ సీజన్ అదును దాటాకా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొర్లి చెరువులు, కుంటల్లోకి నీరు చేరడంతో అన్నదాత ఆశలు చిగురిస్తున్నాయి. దీంతో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల కింద వరి పంటను సాగుచేసేందుకు రైతన్నలు సమాయత్తం అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బోర్లు, బావుల కింద వేసిన నారు మడులను తీసి ఇప్పటికే వరినాట్లకు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్‌కు ఆశించిన వర్షం లేకపోయినా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వరి పంట సాగుకు అనుకూలంగా ఉంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



శిబ్యాల చెరువుకు చేరిన వర్షపునీరు



వర్షపునీటితో నిండిన దిగువ అబ్బవరం చెక్‌డ్యాం

బీమా పాఠశాలగా మాసాపేట హైస్కూల్

రాయచోటిటౌన్: మాసాపేటలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బీమా పాఠశాలగా ప్రకటించనున్నామని రాయచోటి ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు అతి తక్కువ ప్రీమియంతో కనీసం 25 మంది పాలసీ తీసుకున్నట్లయితే ఆ పాఠశాలను బీమా పాఠశాలగా ప్రకటించి రూ.7500 నగదును బహుమతిగా చెల్లిస్తామన్నారు. పాఠశాల నుంచి 50 మంది పాలసీ తీసుకున్నట్లయితే రూ.15 వేలు చెల్లిస్తామన్నారు. మాసాపేట పాఠశాలలో త్వరలో రూ.25 వేలు విలువజేసే వాటర్‌కూలర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఎల్ఐసీ అనేది ఆర్థిక భద్రతను చేకూర్చే నేస్తమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, ఎస్ఐసీ అసిస్టెంట్ మేనేజర్ హరినాథ్, సిబ్బంది మునయ్య, ఆధునిక యువకవి వేంపల్లి రెడ్డినాగరాజ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ వెంకటసుబ్బయ్య

యర్రగొండ అటవీ భూముల్లో వనసంరక్షణ పనులు

సంబేపల్లె: మండలంలోని పీఎన్‌కాలనీ గ్రామం యర్రగొండ అటవీ భూముల్లో అటవీశాఖ అధికారులు వనసంరక్షణ పనులను చేపట్టారు. మొక్కలను నాటేందుకు సిద్ధం చేశారు. గతంలో యర్రగొండ అటవీభూముల్లో నాటిన మొక్కలు వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోయాయి. ఈ ఏడాది మళ్లీ వర్షాలు కురవడంతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలను తరలించారు. సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ అటవీ భూముల్లో మొక్కలు నాటి అడవులను పెంపొందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా యర్రగొండ చుట్టూ అటవీ భూముల సరిహద్దులను తెలియజేస్తూ సరిహద్దు కందకాలను చేపట్టారు. కొండ ప్రాంతంలో నీటి నిల్వలే భాగంగా కొండపై కందకాల పనులను చేపట్టారు. ప్రధానంగా అడవుల సంరక్షణే ప్రధాన ధ్యేయంగా ఈ పనులను చేపడుతున్నారు. పురాతన కాలం నుంచి హద్దులను చూపిస్తూ గతంలో తాటి చెట్లను కూడా ఈ ప్రాంతంలో నిర్మించారు.







సినిమా గైడ్

రాయచోటి

ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక

గాలివీడు

పావని	: బాహుబలి-2


బద్వేలు నాలుగు రోడ్ల కూడలిలో గణనాథుడి పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున వచ్చిన జన

బద్వేలులో చవితి సందడి

బద్వేలుటౌన్ : వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని బద్వేలు పట్టణ నాలుగురోడ్ల కూడలిలో సందడి నెలకొంది. గురువారం వినాయకుడికి కావాల్సిన ఫలాలు, పత్రాలు కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున జనం గుమికూడారు. పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రతిమలను ఏర్పాటు చేసి పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలు గణనాథుల విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లలో తీసుకెళ్లారు. ఇక పట్టణంలోని వాడ వాడలా వినాయక విగ్రహాలను నెలకొల్పి నవ రాత్రులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఇప్పటికే నిర్వాహకులకు పలు సూచనలు, హెచ్చరికలు చేసింది.

గ్రామాలకు ట్రాక్టర్లలో వినాయక విగ్రహాలను తీసుకువెళుతున్న దృశ్యం



వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

కూలి డబ్బులు చెల్లించండి

పోరుమామిళ్ల : పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు బాలు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా కరువు వచ్చి ఉపాధి కూలీలు పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని, ఇప్పటికే జిల్లాలో ఉపాధి పనులు చేసినా బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో 7మండలాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులను చెల్లించకపోతే సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామన్నారు.

'కళాశాలల తనిఖీలో అధికారులు విఫలం'

బద్వేలు టౌన్ : కళాశాలలను తనిఖీ చేయడంలో అధికారులు విఫలమయ్యారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని ఆరోపించారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీసీ కళాశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, ఏ ఒక్క కాలేజీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడవటం లేదన్నారు. అంతేగాకుండా ఫీజుల దోపిడీని కూడా అరికట్టాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు భరత్, రమేష్, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు


ప్రమాదంలో గాయపడ్డ కిరణ్‌కుమార్

గోపవరం : జిల్లా సరిహద్దు ప్రాంతంలో జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మైదుకూరుకు చెందిన కిరణ్‌కుమార్‌తో పాటు మరొకరు ద్విచక్రవాహనంలో నెల్లూరుకు వెళుతూ సరిహద్దు ప్రాంతంలో ఆగి ఉన్న ఆటోను తప్పించే క్రమంలో ప్రమాదానికి గురయ్యాడు. ఈప్రమాదంలో కిరణ్‌కుమార్ కుడి కాలు విరిగింది. మరో వ్యక్తి సురక్షితంగా బయట పడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది కిరణ్‌కుమార్‌ను బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ టోర్నమెంట్‌లో సగిలేరు విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బి.కోడూరు : రాష్ట్రస్థాయి బేస్‌బాల్ టోర్నమెంట్ ఇటీవల జమ్మలమడుగులో జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మండల పరిధిలోని సగిలేరు గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రేమ్‌చంద్, చంద్రశేఖర్ కడప జిల్లాజట్లుకు ప్రాతినిత్యం వహించారు. ఈ పోటీల్లో కడప జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచింది. వీరు సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. గురువారం రాష్ట్రస్థాయిలో ప్రతిభకనపరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ చెన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ మూర్తిలు అభినందంచారు. ఈ కార్యక్రమంలో రచయిత బొల్లు రామ్మోహన్, రత్నం, ప్రేమకుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు విష్ణుప్రసాద్‌లు అ భినందించారు.

మంచి మార్కులు సాధించాలి

పోరుమామిళ్ల : విద్యార్థులు క్రమశిక్షణ కలిగి, మంచి ప్రతిభను కనపరిచి అత్యధిక మార్కులు సాధించాలని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 75మంది బాలికలకు ఎంపీపీ తన సొంత ఖర్చులతో బస్సుపాసులను ఇప్పించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రామసుబ్బయ్య, ప్రిన్సిపాల్ శ్రీలత తదితనేలే పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తులు

పోరుమామిళ్ల : 2017-18 విద్యాసంవత్సరానికి ఓపెన్ ఇంటర్ పరీక్షలకు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయసుబ్బారెడ్డి తెలిపారు. ఇంటర్ ఫెయిల్ అయినవారు, 10వ తరగతి పాసైన వారు అర్హులన్నారు. వివరాలకు 9494077885ను సంప్రదించాలన్నారు.

పొలాల్లో పంటకుంటలను నిర్మించుకోవాలి

Interview ఇంటర్వ్యూ — ఏపీఓ పెంచలయ్య



అట్లూరు : పొలం ఉన్న ప్రతి రైతు పంట కుంటలను ఏర్పాటు చేసుకున్నప్పుడే నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల్లో నీరు తగ్గకుండా ఉపయోగపడుతాయని ఏపీఓ పెంచలయ్య తెలిపారు.

ప్రశ్న : మండల పరిధిలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి?

జ : మండల పరిధిలో 8807 జాబ్‌కార్డులు ఉన్నాయి

ప్రశ్న : ఎన్ని జాబ్‌కార్డులకు ఉపాధి పనులు కల్పించారు ?

జ : మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించి 2621 జాబ్‌కార్డులకు పని కల్పించాం.

ప్రశ్న : ఉపాధి పనుల కోసం ఎన్ని లక్షలు ఖర్చుచేశారు ?

జ : మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించి ఇప్పటి వరకు 214 లక్షలు ఉపాధి పనులకు ఖర్చుచేశాం.

ప్రశ్న : ఎంత మంది కూలీలకు పనిదినాలు కల్పించారు ?

జ : మండలంలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి 1,20,788మంది కూలీలకు ఉపాధి కల్పించాం.

ప్రశ్న : మండలంలో ఎన్ని ఫారంపాండ్స్ గుంతలను ఏర్పాటు చేశారు ?

జ : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి 1100 టార్గెట్ ఇవ్వగా, 688 నిర్మాణ పనులు చేపట్టగా 447 పూర్తి చేశాం.

ప్రశ్న : మండల పరిధిలో ఎన్ని వర్మీకంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు ?

జ : అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి 167వర్మీ కంపోస్టు యూనిట్లు మంజూరు కాగా, 46 పనులు చేపట్టి 11 పూర్తి చేశాం.

మట్టి గణపతే.. మహా గణపతి


మట్టివిగ్రహాలను తయారుచేస్తున్న విద్యార్థులు

కలసపాడు : మట్టి విగ్రహాలనే పూజించాలని సెయింట్ ఆంటోనీస్ విద్యాలయం కరెస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం కలసపాడులోని సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హానికారక రసాయనిక రంగులు వాడటం వలన పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారీస్‌తో భూమి విషతుల్యమవుతుందన్నారు. మట్టివిగ్రహాలు సహజసిద్ధమైన రంగులు వాడితే పర్యావరణానికి మేలుచేసిన వారమవుతామన్నారు.

ఆంధ్రజ్యోతి 12
జమ్మలమడుగు
కడప। శుక్రవారం 25 ఆగస్టు 2017
జమ్మలమడుగు • పెద్దముడియం • మైలవరం • కొండాపురం • ముద్దనూరు • ఎర్రగుంట్ల

సోలార్ బాధితులకు న్యాయం చేయాలి

జమ్మలమడుగు రూరల్: సోలార్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శివనారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోలార్ బాధితులు జిల్లాలో అధికంగా ఉన్నారని వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రైతుల నుంచి భూములు సేకరించి వారికి నష్టపరిహారం చెల్లించడంలో అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అవీ.. ఇవీ..

మెగా అభిమానులకు పురస్కారం


హీరో వరుణ్‌తేజ్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న విక్రం, రామారావు

ప్రొద్దుటూరు క్రైం : మెగా అభిమానులుగా ప్రొద్దుటూరు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎం.విక్రం, ఎ.రామారావుకు మెగా కుటుంబం పురస్కారం అందించింది. హైదరాబాద్ సంధ్య కన్వ్కషన్‌లో ఇటీవల జరిగిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో మెగా అభిమానులు విక్రం, రామారావుల సేవలను గుర్తించి పురష్కారంను హీరో వరుణ్‌తేజ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన చిరు అభిమానులు పురష్కారం అందుకున్న వీరిని అభినందించారు.

జమ్మలమడుగు డివిజన్‌లో వర్షపాతం వివరాలు

జమ్మలమడుగు: జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్‌లో గురువారం నమోదయిన వర్షాపాతం వివరాలు ఇలా ఉన్నాయి. డివిజనల్ ఘణాంకాధికారి రాజమన్నార్ తెలిపిన వివరాల మేరకు గురువారం దువ్వూరు మండలంలో అత్యధికంగా 36.2 మి.మీ వర్షపాతం నమోదయ్యిందని, అత్యల్పంగా కొండాపురం మండలంలో 1మి,మీ వర్షాపాతం నమోదయ్యిందని తెలిపారు. మండలాల వారీగా జమ్మలమడుగు మండలంలో 28.4 మి.మీ, మైలవరంలో 16.4 మి.మీ ,పెద్దముడియం 22.4 మి.మీ, ముద్దనూరు 9.4 మి.మీ, ప్రొద్దుటూరు 25.6 మి.మీ, చాపాడు 34.2మి.మీ, పులివెందుల 3.4మి.మీ, తొండూరు 2.2 మి.మీ, వేముల 2మి.మీ, వెంపల్లి 17.2మి.మీ, లింగాల1.2 మి.మీ, వర్షాపాతం నమోదయ్యిందని తెలిపారు.

విద్యాసంస్థల బంద్ బాధాకరం


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: విద్యాసంస్థలను గురువారం యాజమాన్యాలు బంద్ చేయడం బాధాకరమని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.కర్నూలులో గిరిజన విద్యార్థినీ చావుకు కారకులైన వారిని శిక్షించాలని విద్యార్థి సంఘాలు కోరడంతో వారిపై కేసులు నమోదు చేయించడం దారుణమన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,డీవైఎఫ్ఐ, ఆర్‌ఎస్‌యు, ఏఐఓఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల యాజమాన్యాలలో ఐక్యత అవసరం

జమ్మలమడుగు రూరల్: విద్యాసంస్థల యాజమాన్యాలలో ఐక్యత అవసరమని బాలాజీ విద్యాసంస్థల డైరెక్టర్ రవీంద్రారెడ్డి అన్నారు. గురువారం జమ్మలమడుగులో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్‌లు నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, రమేష్‌రెడ్డి ,మోహన్‌రెడ్డి, రంగస్వామి, దస్తగిరి పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అపోహలు వీడండి

ప్రొద్దుటూరు క్రైం : తట్టు, రూబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తుందని, అయితే దీనిపై కొందరికి అపోహలు ఉన్నాయని వీటిని విడనాడి తమ పిల్లలకు ఆ వ్యాక్సిన్ వేయించాలని మున్సిపల్ కౌన్సిలర్ గోనా సరస్వతి అన్నారు. గురువారం స్థానిక ఒకటో వార్డు బొల్లవరంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె తన కుమారునికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడంతో పాటు తమ వార్డు పరిధిలోని పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని సూచించారు.

ఊరూరా కొలువయ్యేందుకు తరలిన గణపయ్య


మైలవరం: గ్రామాలకు తరలుతున్న గణపయ్యలు


గణపతి దేవుని ట్రాక్టర్లలో ఎక్కిస్తున్న భక్తులు

మైలవరం: మండలంలోని పలు గ్రామాలకు వినాయక చవితి పండుగను పురష్కరించుకొని జమ్మలమడుగు పట్టణం నుంచి ట్రాక్టర్లతో ఉత్సవ కమిటీ నిర్వాహకులు బొజ్జగణపయ్యలను పల్లెలకు తరలిస్తున్నారు. బుధవారం జమ్మలమడుగు నుంచి కమ్మవారిపల్లె, చిన్నకొమ్మెర్లతో పలుగ్రామాలకు బొజ్జగణపయ్యలను తీసుకెళ్ళి నిలబెట్ట నున్నారు. గురువారం వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రత్యే పూజల నిర్వహించనున్నారు. ఆదివారం, మంగళవాల్లో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

జై గణేశ...జైజై గణేశ

ముద్దనూరు: వినాయకచవితి పండుగను పురష్కరించుకొని బుధవారం ఘణనాధులను భ క్తులు తీసుకెళ్ళారు. స్థానిక కొత్త ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఉన్న గణపయ్యలను తీసుకెళ్లేందుకు గ్రామాలను ప్రజలు తరలిచ్చి ఉత్సాహంగా, ఉల్లాసంగా ట్రాక్టర్లలో తరలించారు. మండల కేంద్రంలో వీధి వీధిన గణనాధులకు భక్తులు నిలుపుతున్నారు. మండలంలో దాదాపు 70 వినాయక విగ్రహాలను నిలుపుతున్నట్లు తెలుస్తోంది. పాత బస్టాండు సమీపంలో గణపతి పూజకు అవసరమైన చెరుకులు, పండ్లు, ఆకులతో దుకాణాలు మెరుస్తున్నాయి.

జువారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

ఎర్రగుంట్ల: జువారి కర్మాగారం ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాంటు వీపీ వైయస్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 200లకుపైబడి విగ్రహాలను పంపిణీ చేశామన్నారు. పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాలనీ ఉద్యోగులకు, ఇతరులకు ఈవిగ్రహాలను పంపిణీచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు మహిళలు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయక చవితి ఏర్పాట్లు

కొండాపురం : మండలంలో వాడవాడలా వినాయక చవితి పండుగను నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కొండాపురం, తాళ్లప్రొద్దుటూరుతో పాటు ప్రతి గ్రామంలో కూడా బొజ్జగణపయ్యలను ఏర్పాటుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే వేదికలను ఏర్పాటుచేసి అందంగా తీర్చిదిద్దనున్నారు. మండలంలో చాలా భాగం ఆదివారం నిమజ్జనాన్ని నిర్వహించనున్నారు.

తరలి వెళుతున్న బొజ్జగణపయ్యలు


లారీలో విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలో వినాయక చవితి పండుగ సందడి నెలకొంది. మార్కెట్ రోడ్డు పాత బస్టాండు, ముద్దనూరు రోడ్డు ప్రజలలో కళకళలాడింది. వినాయక చవితి పండుగ సందర్భంగా మార్కెట్‌లో మామిడాకులు . చెరుకులు తదితర పూజా వస్తువులు వ్యాపారులు పెట్టారు. అలాగే పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు, మోరగుడిలోని రచ్చబండ వద్ద ,కరెంటు ఆఫీసు ఎదురుగా గణపతి విగ్రహాలను ఉత్సవ కమిటీల వారు ట్రాక్టర్లు ,లారీలలో తరలించారు, అలాగే పాత బంస్టాండులోని మెఫ్మా ఆధ్వర్యంలో మట్టి వినాయ విగ్రహాలను విక్రయించారు.

శివాలయంలో గణపతి ఉత్సవాలు

ప్రొద్దుటూరు టౌన్ : శివాలయంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ప్రసాదరావు తెలిపారు. ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోస్పేట్ నుంచి 13 అడుగుల మట్టి విగ్రహంను తెచ్చి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 25వ తేదీ సాయంత్రం దైవభక్తిగీతాల పోటీలు, 26 మద్యాహ్నం చెస్ పోటీలు, 27 మద్యాహ్నం ముగ్గుల పోటీలు, రాత్రి దంపతులకు అంత్యాక్షరీ పోటీలు, 28వ తేదీ జానపద నృత్యాలు, 29వ తేదీ ఏక్ మినిట్ పోటీ ఉంటుందన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మల్లిఖార్జునరావు, శివశంకరయ్య గోనా ప్రభాకర్‌రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

● గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

వినాయక చవితిని పురష్కరించుకుని వసంతపేట రోటరీక్లబ్ వద్ద గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25వ తేదీ సాంస్కృతిక కార్యక్రమాలు, 26వ తేదీ భగవద్గీతపై ఉపన్యాసం, 28 మద్యాహ్నం అన్నదానం, రాత్రికి నృత్యపోటీలు, 27 మద్యాహ్నం ముగ్గుల పోటీలు, 28వ తేదీ నిమజ్జనం ఉంటుందని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో హోమం, ప్రతిష్ఠ



జమ్మలమడుగు రూరల్: మండలంలోని దేవగుడి గ్రామంలో గురువారం శివాలయంలో ,శ్రీ తలకంఠేశ్వరి దేవి ఆలయంలో కుంబాభిషేకములు, సీతా, రామ ,లక్ష్మణ,హనుమంతు విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. శివాలయంలో మంత్రి ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు జయశ్రీ, శివనారాయణరెడ్డి, తదితరులు హోమం చేశారు. అలాగే తలకంఠేశ్వరీ దేవి ఆలయంలో ఎంపీపీ అరుణ, మాజీ సర్పంచ్ మహాలక్ష్మి తదితరులు హోమం నిర్వహించి పూజలు చేశారు, అన్నదానం నిర్వహించారు. మంత్రి సోదరుడు గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కాటిరెడ్డి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

ప్రొద్దుటూరు క్రైం : అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థుల్లో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారి ఎస్ఎండీ సాదిక్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర ఎం.సుబ్డిరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా ఫైర్ ఆఫీసర్ సాదిక్ హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉండన్నారు. అగ్నిప్రమాదాలు జరగడానికి కారణాలు వివరిస్తూ, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా ఇండ్లల్లో గ్యాస్ లీక్ ప్రమాదాలు, కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల గురించి తెలియజేశారు. ఇంటిలో విద్యుత్తు వైరింగ్ బాగుండాలని, వీటికి వినియోగించే వైర్, పరికరాలు ఐఎస్ఐ మార్కు ఉన్నవే వాడాలన్నారు. అదే విధంగా గ్యాస్ లీక్ అయినట్లు వాసన వస్తూనే, వెంటనే ఇంట్లో కిటికీలు తెరవాలని, ఆ గ్యాస్ బయటికి వెళ్లేంత వరకు స్విచ్‌లు వేయకూడదన్నారు. ప్రిన్సిపాల్ సుబ్బిరెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక అధికారులు, సిబ్బంది చెప్పిన వాటిని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశం అనంతరం అగ్నిప్రమాదం జరిగినపుడు, గ్యాస్ లీకై మంటలు రేగినపుడు ఏఏ చర్యలు తీసుకోవాలో డెమో ద్వారా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు చూపిస్తూ, వారి చేత చేయించి వారిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి మల్లిఖార్జునరాజు, స్టెప్ సూపర్‌వైజర్ సుబ్బారావు, అగ్నిమాపక సిబ్బంది గంగాధర్, బాష, సంజీవరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ప్రమాదాల నివారణపై డెమో నిర్వహిస్తున్న దృశ్యం





రక్తదానం అందించడంలో

యువత ముందుకు రావాలి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



పోస్టర్లు విడుదల చేస్తున్న వాసు తదితరులు

కడప,అర్బన్: రక్తదానం అంటే ప్రాణ దానం చేసినట్లేనని, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు యువత ముందుండాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జీవిత సభ్యులు అబ్దుల్ కరీ ముల్లా రూపొందించిన రక్తదానం చేయండి - రక్తదాతలు కండి అనే పోస్టర్‌ను గురువారం శ్రీనివాసరెడ్డి, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్మోహన్‌రెడ్డి, తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర రెడ్డి, కార్పొరేటర్లు జాకీర్ హుసేన్, ఆదినారాయణ, రాజగోపాల్, శివారెడ్డి పాల్గొన్నారు.

ఎన్జీవో కాలనీలో భారీ విగ్రహం, సెట్టింగ్



ఎన్జీవో కాలనీలో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్



ప్రత్యేక సెట్టింగ్‌తో మండపం లోపలి భాగం

కడప, కల్చరల్ : నగరంలోని ఎన్జీవో కాలనీలో వినాయకచవితి సందర్భంగా కొన్నేళ్లుగా అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారీ సెట్టింగ్‌తో మండపాన్ని తీర్చిదిద్దుతున్నారు. పండుగకు ఈ వినాయకుడు ప్రత్యేకతను నిలుపుకుంటున్నాడు. దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తారు. అందుకు తగ్గట్లుగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

900 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

వేంపల్లె: స్థానిక స్వామివివేకానంద హైస్కూల్లో 900 మంది విద్యార్థినీ విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయించారు. కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని పిలిపించి విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌ను వేయించారు. ప్రతి పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభావతి పాఠశాల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ తాజుద్దీన్, సీహెచ్‌ఓ సుబ్బారావు, హెచ్‌ఈ బాబాఫక్రుద్దీన్, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది రమణమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణలో మేముసైతం

మట్టి ప్రతిమలు తయారు చేసిన చిన్నారులు



తయారుచేసిన మట్టి విగ్రహాలతో చైతన్య విద్యార్థులు

వేంపల్లె: కాలుష్య నివారణలో మేముసైతం అంటూ పలువురు చిన్నారులు ముందుకొచ్చారు. చవితి పర్వదినం కోసం స్వయంగా మట్టి ప్రతిమలను తయారుచేసుకుని ప్రతిష్ఠించి పూజ చేసుకోవాలని పెద్దల సూచన మేరకు గురువారం స్థానిక చైతన్య హైస్కూల్లో మట్టి ప్రతిమలను తయారు చేశారు. వివిధ రూపాల్లో తయారు చేసి ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమల తయారీ కోసం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మట్టి ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఎండీ చేతన్‌రెడ్డి అభినందించారు.

వినాయక చవితికి ఏర్పాట్లు

వినాయక చవితి పర్వదినం కోసం ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో వినాయక ప్రతిమల, విగ్రహ విక్రయ కేంద్రాల వద్ద రద్దీగా కనిపించింది. వేలాది రూపాయలు వెచ్చించి విగ్రహాలను కొనుగోలు చేసి ప్రతిష్ఠకు సన్నద్ధమవుతున్నారు. పూజా సామగ్రి దుకాణాల వద్ద రద్దీగా కనిపించారు.

ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయం



రామాంజనేయప్రసాద్‌తో పాటు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

చక్రాయపేట: మహదేవపల్లె ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయ ప్రసాద్, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, ప్రభాకర్ సేవలు ప్రశంసనీయమని ఎంఈఓ రవీంద్రనాయక్ కొనియాడారు. గురువారం మహదేవపల్లె ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన వారిని సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పని చేస్తూ సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని, నాణ్యమైన విద్యనందించారని, ఫలితంగా ఆ గ్రామ పరిధిలోని ఏ విద్యార్థి కూడా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకపోవడం హర్షణీయమన్నారు. ఉపాధ్యాయుల పిల్లలను అదే పాఠశాలలో చేర్పించడం విశేషమన్నారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు రాజానాయక్, సుబ్బరాయుడు తదితర ఆధ్వర్యంలో బదిలీ అయిన వారిని సన్మానించారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ శోభారాణి, సర్పంచు కుమారి, వెంకటేశ్వర్లు, రామచంద్ర, రామకృష్ణ, ప్రసాద్‌రెడ్డి, మల్లీశ్వరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'కశ్యప'కు దరఖాస్తు చేసుకోవాలి

వేంపల్లె: బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న కశ్యప పథకం కింద పింఛన్ కోసం అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు, రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గాయత్రి, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ విజ్ఞప్తి చేశారు. 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 60 ఏళ్లు నిండిన బ్రాహ్మణులు వృద్ధాప్య పింఛన్‌కు అర్హులని, వెంటనే దరఖాస్తు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

పంట నమోదు తప్పనిసరి

సింహాద్రిపురం: ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ బాలగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో సుమారు 80శాతం పంట నమోదు పూర్తిచేశామన్నారు. ఇంకా మిగిలిపోయిన రైతులు తప్పనిసరిగా ఎంపీఈఓలను కలిసి పంట నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, పంటల బీమా తదితర సమస్యలపై లబ్ధి పొందాలంటే రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని ఏఓ ఒక ప్రకటనలో రైతులకు సూచించారు.

పులివెందులలో చవితి సందడి

కిటకిటలాడిన దుకాణాలు ● పండుగ సరుకుల ధరలకు రెక్కలు

పులివెందుల టౌన్: పులివెందులలో చవితి పండుగ పురస్కరించుకుని గురువారం పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు, ప్రతిమల కొనుగోలుకు వచ్చిన వారితో, పండుగ సరుకుల కొనుగోలుదారులతో రోడ్లు కిటకిటలాడాయి. పులివెందుల చుట్టుపక్కల ప్రాంతాల వారు రావడంతో మెయిన్‌బజార్, పార్నపల్లెరోడ్డు, పాతమార్కెట్, పాతబస్టాండ్ వద్ద రద్దీ మరింత ఎక్కువైంది. విగ్రహాల ధరలకు కళ్లెం వేయలేకపోయారు. 3 అడుగుల నుంచి 13 అడుగుల విగ్రహాల వరకు విక్రయించారు. ఒక్కొక్క విగ్రహం రూ. 500 నుంచి రూ. 18వేలు పలికింది. ఇంట్లో పూజగదిలో ఉంచుకునే మట్టి విగ్రహాలకు సైతం గిరాకీ పెరగడంతో రూ. 50 నుంచి రూ. 300 వరకు ధర పలికాయి. పండ్లు, టెంకాయలు, బెల్లపు చెరుకులు, వెగలకాయలు, మామిడాకులు, అరటి ఆకులు, బేకరీలు, వస్త్రదుకాణాలు, రంగవల్లుల షాపులు జనాలతో కిక్కిరిశాయి. పల్లె ప్రాంతాల నుంచి పండుగ సరుకుల కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో పులివెందులలో పండుగ సందడి కనిపించింది. బంతిపూలు కిలో రూ. 180, అరటిపండ్లు డజను రూ. 50తో అమ్మగా వెలగపండ్లు, చెరుకుగడలు కొనలేని పరిస్థితి నెలకొంది. గరిక, పూజా సామగ్రి ధరలు సామాన్యునికి అందనంత ఎత్తులో నిలిచాయి. వ్యాపారులు ఇష్టమొచ్చిన ధరలకు విక్రయించారు.



తాతను చంపిన మనవడు అరెస్టు

వేంపల్లె: తాతను హత్య చేసిన కేసులో నిందితుడు మైకేల్‌మదనకామరాజును సీఐ రామకృష్ణుడు అరెస్టు చేశారు. వేంపల్లె మండలం తాళ్లపల్లెలో పెద్దగంగన్నపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం పాఠకులకు విదితమే. ఈ కేసులో నిందితుడుగా ఉన్న మనువడు మైకేల్‌మదనకామరాజును గురువారం పోలీసులు అరెస్టు చేశారు.

మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోండి

వేంపల్లె: వేంపల్లె కందుల ఓబుళరెడ్డి ఐటీఐలో మిగులు సీట్లకు 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రసాదరావు పేర్కొన్నారు. ఫిట్టర్, సివిల్, డీజల్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్ బ్రాంచ్‌లో సీట్లు మిగిలాయని 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

27 నుంచి ఆర్టీసీ పార్శిల్ సర్వీస్

పులివెందుల టౌన్: 27వ తేదీ నుంచి ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం అజ్మతుల్లా పేర్కొన్నారు. స్థానిక గ్యారేజి వద్ద ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ లాభాల్లోకి వెళ్లేందుకు ట్రాఫిక్ లాభాలతో పాటు కమర్షియల్‌గా ఆదాయం తెచ్చేందుకు ఏఎన్ఎల్ రద్దుపరిచి సరికొత్త పద్ధతిలో ఆర్టీసీ పార్శిల్ సౌకర్యం ఏర్పాటు చేసిందన్నారు.

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: వివేకం
వేంపల్లె	
తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

సిద్ధమయ్యా.. గణపయ్యా....!



వేడుకలకు ముస్తాబైన వీధి

పులివెందుల టౌన్: చవితి సందడి వచ్చేసింది ఊరూవాడా ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గణపతిని ప్రతిష్ఠించేందుకు మంటపాలు సిద్ధం చేశారు. పులివెందులలో ఏటా భారీగా విగ్రహాలు ఏర్పాటులో భాగంగా పలుచోట్ల చలువపందిళ్లు వేశారు. ఈ ఏడాది భారీ సెట్టింగ్‌లతో వేడుకలకు సిద్ధం చేశారు. పట్టణంలో ఎక్కడచూసినా వినాయక చవితి సందడి నెలకొంది. పట్టణంలోని మారుతిథియేటర్ రోడ్డు, చౌడమ్మ వీధి వెనుక భారీ విగ్రహాల ఏర్పాటుకు ఆ వీధి ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆ ప్రాంతమంతా విద్యుత్ దీప కాంతులతో ముస్తాబైంది. పట్టణంలో భారీ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కొందరు ప్రజలు సిద్ధమయ్యారు. వినాయక గుడిలో ఏర్పాట్లు పూర్తిచేశారు. పోటాపోటీగా గణపతులను ప్రతిష్ఠించనున్నారు వివిధ ప్రాంతాల్లో వెలసిన గణపతి ఉత్సవ కమిటీ ఉత్సవ పందిళ్లలో గణపతి నవరాత్రుల హడావిడి చేస్తున్నారు.

సరిహద్దు రైతులకు రుణ ఇక్కట్లు

సింహాద్రిపురం: కడప, అనంతపురం జిల్లాల సరిహద్దు రైతులకు రుణ ఇక్కట్లు మొదలయ్యాయి. వివరాల్లోకెళితే... కడప జిల్లా రైతులకు అనంతపురం జిల్లాలో, అనంతపురం జిల్లా రైతులకు కడప జిల్లాలో పొలాలున్నాయి. అలాంటి వారికి బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వాలంటే ఇరు జిల్లాల అధికారులు ఒకరిమీద ఒకరు పెట్టుకోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కడప జిల్లా బ్యాంకర్లు సింహాద్రిపురం మండల నివాసితులైతేనే రుణాలు మంజూరు చేస్తామంటున్నారు. అయితే అనంతపురం జిల్లా వాసులకు కడప జిల్లాలో రెసిడెన్స్ ధృవీకరణ పత్రం ఎక్కడి నుంచి తేవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

అనంతపురం జిల్లా రైతులకు కడప జిల్లాలో భూములుంటే ఆ జిల్లా బ్యాం కుల్లో రుణాలు తీసుకోవాలంటున్నారు. దీంతో రైతులు ఎక్కడా రుణాలు పొందని వారిగా మిగిలిపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కోవలో అనంతపురం జిల్లా యల్లనూరు మండలం వెంకటాంపల్లె వాసి రాజశేఖర్‌రెడ్డి అతని తండ్రి రోశిరెడ్డికి సింహాద్రిపురం మండలం గురిజాల, బిదినంచెర్ల గ్రామాల్లో భూములున్నాయి. వారి ఆధార్‌కార్డు అనంతపురం జిల్లాదిగా ఉండడంతో ఇటు కడప, అటు అనంతపురం జిల్లాల బ్యాంకుల వారు రుణాలు ఇవ్వడం లేదని రాజశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సింహాద్రిపురం మండలంలో ఐదెకరాల పొలం ఉన్నా ఎటువంటి రుణాలు పొందలేకున్నారని వాపోతున్నారు. ఈవిషయంలో ఉన్నతాధికారులుచర్యలు తీసుకుని పంట రుణాలు మంజూరు చేయాలని పలువురు రైతులు కోరారు.

చిన్నపాటి వర్షానికే... నీటిలో పాఠశాల

● అవస్థలు పడ్డ ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఖాజీపేట: చిన్నపాటి వర్షానికే పాఠశాలలోకి మోకాటి లోతు నీళ్లు విద్యార్థులు ఉపాధ్యాయులు నానా అవస్థలు పడ్డారు. వివరాల్లోకి వెళితే.... ఖాజీపేట బస్టాండు ప్రాంతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వుంది. గత కొన్ని సంత్సరాలుగా పాఠశాలకు వానగండం తప్పడం లేదు. ఆట స్థలంతో పాటు ప్రాంగణం మొత్తం తుంపర పడితే నీరంతా బయటికి పోయే వీలు లేకపోవడం అటుంచి.. గేటు ముందున్న మురికి కాలువ నీరు కూడా పాఠశాలలోకే ప్రవేశిస్తుంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల కష్టాలు చెప్పనలివికాదు. పాఠశాలకు వెనుక వైపు నీరు వెళ్లేందుకు అవకాశం వున్నా. ప్రహరీ వుండి నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేయలేకపోవడంతో నీరంతా పాఠశాల ఆవరణలోనే నిలుస్తోంది. దీనికి తోడు ఖో..ఖో.., వాలీబాల్, కబడ్డీల కోర్టుల కోసం గుంతలు తీసి వుండగా నీరు మొత్తం ఆ గుంతల్లో చేరి ప్రాంగణం మొత్తం ముకికి గుంటలా తయారయింది. ఒక్కరోజు వానకే మోకాటి నీళ్లు నిలబడడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. తమ గోడు ఎవరికి చెప్పుకొంటే తీరుతుందో అర్థం కాక వారు సతమతమవుతున్నారు.


పాఠశాల ప్రాంగణంలో నిలిచిన నీరు


నీటిని మళ్లించేందుకు కాలువ చేస్తున్న విద్యార్థులు

బ్రహ్మంగారిమఠంలో...


పాఠశాలల్లో నిలిచిన వర్షపునీరు

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక బాలికల పాఠశాలలో ఇటీవల కురిసిన వర్షానికి విద్యార్థు లు ఇబ్బందులకు గురవుతున్నారు. గతం లో కూడా ఉపాధి అధికారులకు తెలియజేసినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టలేదని ప్రధానోపాధ్యాయుడు సిద్దయ్య తెలిపారు. అలాగే పాఠశాల ఎదుట వర్షపునీరు నిల్వడంతో వంట ఏజెన్సీవారు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో మట్టిని తోలించాలని పాఠశాల చైర్మన్ బోలా శ్రీనివాసులు తెలిపారు.

ముప్పై రెండేళ్ళలో చేయలేనిది... మూడున్నర ఏళ్లలో అభివృద్ధి

● ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల ఫైర్

మైదుకూరు : మీ రాజకీయ జీవితం 32ఏళ్ళు... మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచావ్.. మైదుకూరును ఏం అభివృద్ధి చేశావ్... మేము మున్సిపాలిటీలో అధికారం చేపట్టి మూడున్నర ఏళ్లు. మున్సిపల్‌లో ఆర్థిక లోటుతో జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉన్నా కూడా, మా పార్టీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ కృషి పట్టుదలతో కోట్ల రూపాయలు నిధులు తెప్పించి ఎన్నో అభివృద్ధి పనులు చేశారంటూ మున్సిపల్ చైర్మన్ రంగసింహాతో పాటు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై మండిపడ్డారు. మంగళవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ఇసుమంతైనా అభివృద్ధి జరగలేదంటూ ఆరోపణలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ముస్లిం మైనార్టీల కోసం ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి, సొంత నిధులతో గదులు నిర్మించారని, తాగునీరు కొనుగోలు చేసి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగు నీరు అందించామని, 40 కొత్త బోర్లు వేపించారని, చెరువులకు నీటిని నింపిన ఘనత సుధాకర్‌యాదవ్‌దే అని వారు తెలిపారు. ఇప్పటికే 1700 వీధిలైట్లు, వేయించామని, దాదాపు 1000కిపైగా పింఛన్లు ఇప్పించామని, కోట్లాది రూపాయలతో వివిధ పథకాల ద్వారా 80శాతం వరకు సిమెంట్‌రోడ్లు వేపించామని, మరో 6 నెలల్లో మట్టిరోడ్లే కనిపించకుండా వందశాతం సిమెంట్‌రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ సొంతభవనం కోసం తెలుగుగంగ కాలనీలో ఎకరా స్థలం కేటాయింపు జరిగిందని 1.9 కోట్లతో భవనం నిర్మిస్తామని, ఖాజీపేటకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు ప్రకటించిన రూ.5 కోట్లలో ఇప్పటికే


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రంగసింహా, కౌన్సిలర్లు

1.9 కోట్లరూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఇక పట్టణ సుందరీకరణకు రూ.10లక్షలతో హరిత మైదుకూరు చేస్తామని తెలిపారు. కోట్ల రూపాయలు విలువైన స్థలాన్ని గ్రంథాలయం కొరకు కేటాయించామని, తెలుగుగంగ నుంచి మైదుకూరు నియోజకవర్గం శాశ్వత నీటి పథకం కోసం 84.5 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నామని, ఇది ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలుసుకోవాలని కోరారు. తమ నాయకుడు పుట్టా సుధాకర్‌యాదవ్ మాటల మనిషికాదని, చేతల మనిషి అని, మైదుకూరు నియోజకవర్గాన్ని కసీతో అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్ ఏపీ రవీంద్ర, కౌన్సిలర్లు చెంచురామయ్య, సిద్దేశ్వరి, తాజ్ రియాజ్, గంగయ్య తదితరులతో పాటు పార్టీ నాయకులు అమీర్, శాంతినగర్ ప్రసాద్, పసల బాలసుందరం పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమ శిక్షణ ముఖ్యం


మాట్లాడుతున్న సీబీఐటీ, వీబీఐటీ కళాశాలల కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి

చాపాడు : విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి అన్నారు. సీబీఐటీ, వీబీఐటీ కాలేజీలల్లో గురువారం ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ క్రమశిక్షణతో సమాజంలో, జీవితంలో రాణించవచ్చని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకోవాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వారి పిల్లలను మంచి క్రమశిక్షణతో పెంచుకోవాలన్నారు. కమ్యూనిషన్‌స్కిల్ సంబంధిత సబ్జెక్టుల్లో నైపుణ్యం బాగా సంపాదించాలని కోరారు. ఇది ఉద్యోగ అవకాశాలకు దోహద పడుతుందన్నారు. ప్రిన్సిపళ్లు పాండురంగన్ రవి, శ్రీనివాసులరెడ్డిలు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం


ఉపాధ్యాయులకు సన్మానం చేసిన దృశ్యం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లె కాంప్లెక్స్‌కు సంబంధించిన ఎద్దులాయపల్లె, చెంచయ్యగారిపల్లె, మల్లేపల్లె, లింగాలదిన్నెపల్లె, తోట్లపల్లె గ్రామాల్లోని పాఠశాలల్లో ఇటీవల బదిలీ అయ్యారు. వీరిని స్కూలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుబ్రమణ్యం, శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను నేర్చుకుంటే ప్రయోజకులు అవుతారని పేర్కొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు


ఆర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్

దువ్వూరు : రైతుల భూసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రైతులు భూమి ఆన్‌లైన్, సర్వేలకు సంబంధించిన ఆర్జీలను అందజేశారు. సర్పంచ్ తుమ్మల వెంకటకొండారెడ్డి, సహకార పరపతి సంఘం అద్యక్షుడు మస్తాన్‌రెడ్డి, ఆర్ఐ బాలనారాయణస్వామి, వీఆర్‌వో రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

దువ్వూరులో ఉద్యోగికి సన్మానం

దువ్వూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమణారెడ్డి బదిలీపై పదోన్నతిపై వెళ్లారు. సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ రావడంతో ఎంపీడీవో రమణారెడ్డి సిబ్బంది కలిసి రమణారెడ్డిని సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏపివో లక్ష్మినారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాన్ని పరిశీలించిన డీఎస్పీ


పోలీసులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

చాపాడు : మండలంలోని చిన్నవరదాయపల్లె ఫ్యాక్షన్ గ్రామాన్ని ప్రొద్దుటూరు డీఎస్పీ శ్రీనివాసులు గురువారం సాయంత్రం పరిశీలించారు. గ్రామంలో ఏర్పడిన ఘర్షణ విషయమై గురించి ఆయన పోలీసు సిబ్బందిని, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇకపై ఎలాంటి గొడవలు పాల్పడకుండా శాంతియుతంగా జీవించాలని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో కొట్లాటలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ఎస్ఐ శివశంకర్‌కు సూచనలు ఇచ్చారు.

గ్రామసభను సద్వినియోగం చేసుకోండి

మైలవరం: ప్రభుత్వం రైతు సేవలో రెవిన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఐ రామకృష్ణా రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కోన అనంతపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరించేందుకు రైతులకు కోసం గ్రామ సభ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రభాకర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాలకు వాన దెబ్బ

భారీ వర్షానికి ఉరుస్తున్న తరగతి గదులు ● దెబ్బతిన్న పైకప్పు ● ఆందోళనలో విద్యార్థులు


ఉరుస్తుండటంతో తరగతి గదిని ఖాళీ చేసిన విద్యార్థులు

ఎర్రగుంట్ల: మేధావుల కర్మాగారంగా పేరుగాంచిన ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాలకు వానదెబ్బ తగిలింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పాఠశాల మొత్తం ఉరుస్తోంది. దీంతో విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చునేందుకు వీల్లేకుండా పోయింది. తడవకుండా ఉండే కొన్ని రూముల్లో విద్యార్థులనంతా కూర్చోబెట్టారు. పాఠశాలలో సుమారు 1150మంది విద్యార్థులున్నారు. ఇటీవల విద్యార్థుల సంఖ్య బాగా పెరగడంతో 'ఈ' సెక్షన్లకు వరకు ఏర్పాటు చేశారు. దీంతో తరగతి గదుల కొరత తీవ్రంగా ఉంది. మరో పది రూములు కావాలని ఎస్‌ఎస్‌ఏకి సంవత్సర క్రితం ఎంపీ సీఎం రమేష్‌ద్వారా కోరినా స్పందించలేదు. పాఠశాల ముందుభాగం చిన్నపాటి చెరువును తలపిస్తోంది.

● మాజీ హోం మంత్రి మైసూరారెడ్డి, ఐఏఎస్ అధికారి జవహర్‌రెడ్డి, సౌత్ ఇండియా చార్టెర్డ్ అకౌంట్స్ అధ్యక్షుడు యర్రంరెడ్డి ఈశ్వరప్రసాద్‌రెడ్డి లాంటి ఎందరో మేధావులు చదువుకున్న పాఠశాలకు సుమారు 50 ఏళ్ల పైబడి చరిత్ర ఉంది. పాఠశాల పునాదులు బలిష్టంగా ఉన్నా స్లాబ్ మాత్రం పూర్తిగా దెబ్బతినడంతో చిన్నపాటి వర్షానికే కారుతోంది. చెక్క దంతెలు దెబ్బతిన్నాయి. ఎక్కడ ఊడి పడతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులున్నారు. దాతలు, ప్రభుత్వం స్పందించి మ రమ్మతులు చేయించాలని, కొత్త గదులు మంజూరు చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా జకరయ్య


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అధ్యక్షుడు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల బీజేపీ అధ్యక్షునిగా బడిగించల జనకయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. మండల శాఖ అధ్యక్షునిగా పనిచేస్తున్న ఎం.విజయభాస్కర్‌రెడ్డి పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేఖంగా పనిచేస్తున్నాడని, క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని గురువారం ఎర్రగుంట్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. దీంతో ఆయన్ను పార్టీనుంచి బహిస్కరించినట్లు తెలిపారు. కార్యకర్తల సమావేశంలో జనకయ్యను నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరి జే.సుబ్బారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజు, కే.రామాంజనేయులు, రామాంజనేయరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఉత్తీర్ణతకు ప్రత్యేక ప్రణాళిక


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న దృశ్యం

ఎర్రగుంట్ల: పదిలో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధంచేసినట్లు పోట్లదుర్తి హెచ్‌ఎం అరుణకిరణ్ తెలిపారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చదువుపై చూపాల్సిన శ్రద్ధ తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల సాదర్యాన్ని బట్టి తాముకూడా ఒత్తిడి తేకుండా సులభపద్దతిలో బాగా చదువు నేర్చుకునేందుకు తగిన శ్రద్ధ వహిస్తామన్నారు. అలాగే ప్రత్యేక తరగతులు ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఉన్న సమస్యలను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగిరెడ్డి, హరిహరప్రసాద్, ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వబంధుత్వదినం



ప్రొద్దుటూరు క్రైం : బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రధమ అధ్యక్షురాలు బాబీ ప్రకాశ్‌మణి 10వ పుణ్యస్మృతి దినంను పురస్కరించుకుని స్థానిక వికాస్‌విహార్ మానసిక వికలాంగుల శిక్షణా కేంద్రంలో బ్రహ్మకుమారీస్ (విజయనగరంవీధి) వారి ఆధ్వర్యంలో విశ్వబంధుత్వ దినంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంశాంతి భవన్ నిర్వాహకురాలు రాజయోగిని శాంత మాట్లాడుతూ 1922 జూన్1న అప్పటి ఉమ్మడి భారతదేశం సింద్ హైదరాబాద్ (పాకిస్తాన్)లో జన్మించిన ప్రకాశ్‌మణి బాబీజీ 14వ ఏట సంస్థలో చేఇర మానవజాతి ఉద్దరణకై సామజశాంతికై తన జీవితాన్ని ఆర్పించారన్నారు. 38 సంవత్సరాల పాటు సంస్థ యొక్క అధ్యక్షతను చేపట్టి జాతి, కుల, లింగ, వయోబేధాలు లేకుండా మానవుల్లో విశ్వబంధుత్వాన్ని మేల్కొల్పి, అధ్యాత్మిక ప్రతిభతో 131 దేశాలలో సంస్థ శాఖలను విస్తరింప చేయడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆమె అధ్మాత్మికశక్తితో సశక్తురాలు అవ్వటమే కాకుండా మహిళా లోకానికి, విద్యార్థులకు అదర్శప్రాయంగా నిలిచిన ప్రకాశ్‌మణి బాబీజీని ఐక్యరాజ్య సమితి 1987లో పీస్ మెసెంజర్ అవార్డుతో సన్మానించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వికాస్‌విహార్ కేంద్రంలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్రీయ సేవా సమితి వికాస్‌విహార్ నిర్వాహకురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

సొంతింటి కలను నెరవేర్చుకోండి

జమ్మలమడుగు రూరల్: పేదలు సొంతింటి కలను నెరవేర్చుకోవాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ తులసి అన్నారు. గురువారం సాయంత్రం 5గంటలకు పురపాలక సంఘాలలో గృహ నిర్మాణ పథకం అనే అంశం పై సభాభవనంలో ఇండ్లులేని పేదలకు సమావేశం జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ క్రేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీఎంఏవై ఎన్‌టీఆర్ నగర్ పథకం కింద పక్కా ఇండ్ల నిర్మాణం చేపడుతుందన్నారు.
నాణ్యమైన ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇండ్లు అనేది వ్యక్తుల ఆత్మగౌరవం పెంపొందించేందుకు, కుటుంబాలలో సంతోషాన్నినింపేందుకు, మహిళలకు రక్షణ కల్పించేందుకు ఇళ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేశారన్నారు.
26 వ తేదీ రాజీవ్‌నగర్ కాలనీ ఈ పథకానికి భూమి పూజ ఉంటుందని అందరూ రావాలని కోరారు. కమిషనర్ లక్ష్మీరాజ్యం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



ప్రొద్దుటూరు పుట్టపర్తిసర్కిల్: సిరినగరి ప్రొద్దుటూరు పట్టణంలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మట్టి గణపతి ప్రతిమల ఉచిత పంపిణీని చేపట్టారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు, సంఘాల వారు నందమూరి యువ సేవా సమితిల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమల ఉచిత పంపిణీని నిర్వహించారు. గాంధీరోడ్డులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, స్థానిక మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ ఆసంరఘురామిరెడ్డిలు మట్టిగణపతి ప్రతిమలను చేశారు. నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో నందమూరిఇ అభిమాన సంఘాల గౌరవాధ్యక్షులు డాక్టర్ వీరాంజనేయులు వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. వైఎంఆర్ కాలనీలో ఓస్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోనూ ప్రతిమలను పంపిణీ చేశారు.



ఎస్‌డబ్ల్యూఎంకు అనుకూలమైన స్థలాలే ఇస్తాం: తహసీల్దార్

చెన్నూరు: సాలిడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ కింద గ్రామ పంచాయతీలలో షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు, వాన పాముల ఎరువు తయారీ చేసుకునేందుకు అన్ని విధాలా అనుకూలమైన స్థలాలనే అందిస్తామని తహసీల్దార్ సత్యానందం అన్నారు. మండలంలోని కొండపేటలోని దౌలతాపురం రోడ్డులో పక్కన వున్న స్థలాన్ని ఎంపీడీవో మహబూబ్‌బీతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ స్థలం అన్ని విధాలా అనుకూలమైనదన్నారు. కేవలం కంపచెట్లు తొలగించుకుంటే ఎస్‌డబ్ల్యూఎంకు ఉపయోగకరంగా వుండడంతో పాటు మొక్కలు కూడా పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ పరమేశ్వరరెడ్డి, వీఆర్‌వో రెడ్డిశంకర్ పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించండి

● కలెక్టర్‌ను కోరిన చైర్మన్ శివారెడ్డి

చెన్నూరు: కడప మార్కెట్‌యార్డు అభివృద్ధిపరంగా బాగా వుండడంతో పాటు వచ్చిన రైతులు నష్టాలపాలు, దళారులపాలు కాకుండా సహకరించాలని చైర్మన్ ఐ.శివారెడ్డి కలెక్టర్ బాబూరావునాయుడును కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. మార్కెట్‌యార్డులో వసతులు, జరగాల్సిన అభివృద్ధి, వున్ననిధులు, రాబోవు నిధులు విషయమై మాట్లాడడంతో పాటు రైతులకు ప్రత్యేకించి చేయాల్సిన పనులు, రైతుల సమస్యలపై వివరించారు. గతం కన్నా ప్రస్తుతం యార్డు పనితీరు మెరుగయ్యేలా తనవంతు గట్టి కృషి చేస్తానని కలెక్టర్‌కు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తరలుతున్న గణపయ్యలు

సీకేదిన్నె/వల్లూరు/చెన్నూరు: దేశవ్యాప్తంగా శుక్రవారం వినాయకచవితి పండుగను జరుపుకోనుండడంతో అందుకు ఏర్పాట్లు ముందుగానే చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వివిధ గ్రామాలలో కమిటీల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేశారు. మండపాల ఏర్పాట్లలో కొందరు వుండగా మరికొందరు గణపతి విగ్రహాలను తీసుకురావడంలో యువత నిమగ్నమయ్యారు. కడప, ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను ఆటోలు, ట్రాక్టర్లలో తీసుకురావడం జరిగింది. ప్రజలు వారిళ్లలో పూజించేందుకు మట్టి గణపతి ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఇష్టపడ్డారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమవంతుగా మట్టి గణపతిలను వినియోగిస్తూ సహకరిస్తున్నారు. విగ్రహాల ఏర్పాటుకు పోలీసు, విద్యుత్ శాఖ అనుమతులు తప్పక తీసుకోవాలని రూరల్ సీఐ హేమసుందరరావు తెలిపారు. ఆది నిమ్మాయపల్లె, కేసీకెనాల్ ప్రాంతాల్లో నిమజ్జనం చేయనుండటంతో ఇప్పటికే పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు. వేదాస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి నిర్వహించారు. ఈ సందర్భంగా వినియకచవితి కథను పిల్లలకు చదివి వినిపించారు.



వేదాస్‌లో చవితి సంబరాలు చేస్తున్న చిన్నారులు















ఓటమి భయంతోనే టీడీపీ దాడులు : ఎంపీ

పులివెందుల టౌన్: నంద్యాలలో టీడీపీ ఓటమి భయంతోనే వైసీపీ నేతలు, అభిమానులపై దాడులకు దిగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డిపై అభిరుచి మధు అనుచరులు దాడులకు ప్రయత్నించడం దారుణమన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి ఓటమి తప్పదనే భావంతోనే ఇలాంటి కార్యక్రమాలకు దిగుతున్నారన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు టీడీపీ అనేక కుయుక్తులు పన్నిందన్నారు. మధు గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరపడం, మధు వేటకొడవలితో బీభత్సం సృష్టించడం అది టీడీపీ నేతలకే చెల్లిందన్నారు.

సింహాద్రిపురంలో చవితికి ముమ్మర ఏర్పాట్లు

కిక్కిరిసిన దుకాణాలు ● తరలుతున్న గణనాథుల విగ్రహాలు





గ్రామాలకు తరలివెళ్తున్న గణనాథులు, సింహాద్రిపురంలో పూల అంగళ్ల వద్ద రద్దీగా ఉన్న జనం

గణనాథులను కొలువుదీర్చేందుకు యువత ముమ్మరంగా చర్యలు చేపడుతోంది. గ్రామగ్రామాన వినాయక విగ్రహాలను తీసుకొచ్చి వేదికను ఏర్పాటు చేస్తున్నారు. హిందువులకు భాద్రపద మాసంలో వచ్చే మొదటి పండుగ, విఘ్నాలను తొలగించే అధినాయకుడు ఇష్టమైన పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా నిర్వహించుకుంటారు. ఇంతటి ప్రశస్తికలిగిన పండుగను సృహుద్భావవాతావరణంలో చేసుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని పోలీసులు చవితి వేడుక కమిటీ సభ్యులకు సూచించారు. అంతేకాకుండా పూజా కార్యక్రమాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు పెట్టే మైకులకు పోలీసుల అనుమతి తప్పనిసరని అధికారులు ప్రకటిస్తున్నారు. వేదికకు అవసరమయ్యే విద్యుత్ కోసం విద్యుత్ అధికారుల నుంచి మీటర్లు తెచ్చుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఇవన్నీ అటుంచితే వేడుకలు పూర్తయ్యాక గనణాథున్ని నిమజ్జనం చేసేందుకు బావులు, చెరువులు, నదులను ఎంచుకుంటారు. ఈ దఫా కరువు తాండవిస్తుండడంతో గణనాథున్ని ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియకుంది. వివరాల్లోకెళితే....

సింహాద్రిపురం: మండలంలో అన్ని గ్రామాల్లో వినాయకచవితి ప్రతిమల ఏర్పాట్లు ముమ్మరంగా జరిగాయి. ఈ సందర్భంగా సింహాద్రిపురంలో ఎక్కడచూసినా ప్రజలు భారీసంఖ్యలో దర్శనమిచ్చారు. వినాయక ప్రతిమలు కొనుగోలు చేసే అంగళ్ల వద్ద, పూలు పండ్లు, టెంకాయల మండీల వద్ద ప్రజలు రద్దీగా కనిపించారు. ఈ సందర్భంగా వాడవాడలా వినాయక ప్రతిమలు నెలకొల్పేందుకు కమిటీ సభ్యులు పూర్తిసన్నాహాలు చేసుకున్నారు.

కొలువుదీరనున్న గణనాథులు

చక్రాయపేట: నేటి నుంచి ప్రారంభం కానున్న చవితి పండుగ కోసం గణనాథులు కొలువుదీరనున్నారు. మండలానికి దాదాపు వంద విగ్రహాలు చేరుకున్నాయి. శుక్రవారం తెల్లవారు జాము నుంచి గణనాథునికి పూజలందనున్నాయి. గంగారపువాండ్లపల్లె, మహదేవపల్లె, కె ఎర్రగుడి, బురుజుపల్లె గ్రామాల్లో దాదాపు 20 అడుగుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. చక్రాయపేట, బాటలోపల్లె, కొప్పులోల్లపల్లె, మహదేవపల్లె, ఆంజనేయపురం, నాగులగుట్టపల్లె, చిలేకాంపల్లె, ఎర్రగుడి తదితర గ్రామాల్లో శుక్రవారం విగ్రహాలు కొలుదీరనున్నాయి. ఉత్సవాల కోసం పోటీపడి భక్తులు భారీవిగ్రహాలు తెచ్చుకున్నారు. పోలీసుల అనుమతి లేనిదే మైకులు, రికార్డింగ్ డ్యాన్సులు ఉండకూడదనడంతో పోలీసుల అనుమతుల కోసం కమిటీ సభ్యులు క్యూ కట్టారు.

ప్రశాంతంగా వేడుకలు చేసుకోండి

వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా చేసుకోవాలని ఎస్ఐ సంజీవరెడ్డి కమిటీ సభ్యులకు సూచించారు. సింహాద్రిపురం పోలీస్‌స్టేషన్‌లో కమిటీ సభ్యుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న ప్రతిమల వద్ద భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోమని అనవసరమైన సంఘటనలు చోటుచేసుకునేలా పరిస్థితులు కల్పిస్తే దానికి పూర్తిబాధ్యత కమిటీ సభ్యులదేనని ఎస్ఐ వారికి సూచించారు. ఇప్పటికే సుమారు 52 మంది పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకున్నారని ఎస్ఐ తెలిపారు. వారంతా ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి



మండలంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వివరించారు. వెల్లడించిన అంశాల్లోకెళితే....

వేముల

?: శాంతి భద్రతల పరిస్థితి

!: మండలంలో ప్రస్తుతం శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి.

?: ఫ్యాక్షన్ ఏఏ గ్రామాల్లో ఉంది, పరిస్థితి ఏమిటి

!: నాలుగు ఫ్యాక్షన్ గ్రామాలున్నాయి. పెద్దజూటూరు, చింతలజూటూరు, నారేపల్లె, కొండ్రెడ్డిపల్లె. ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నాయి.

?: మట్కా జూదంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

!: మట్కాపై కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మండలంలో గ్రామగ్రామాన్ని పరిశీలిస్తున్నాం. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగలేదు.

?: పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందా

!: సిబ్బంది కొరత లేదు.

?: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

!: మండలంలో బెస్తవారిపల్లె, చాగలేరు గ్రామాల వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నాం. లైసెన్సులు లేనివారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

?: చవితి పండుగకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

!: మండలంలో వినాయక చవితి సందర్భంగా గ్రామాలకు అనుమతులు తప్పని సరి. మైక్ పర్మిషన్ తప్పక ఉండాలని కమిటీ మెంబర్లకు సూచిస్తున్నాం. ఏదైనా సంఘటన జరిగినా కమిటీలదే బాధ్యత. ఇప్పటి వరకు 25 విగ్రహాలకు అనుమతులు ఇచ్చాం.

?: అక్రమ మైన్స్‌లపై ఏం చర్యలు తీసుకుంటున్నారు

!: ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు. వస్తే చర్యలు తీసుకుంటాం.

3పీడీఎల్ 23: మధుసూధన్‌రెడ్డి, ఎస్ఐ, వేముల

మట్కా రహిత సమాజాన్ని నిర్మిద్దాం



విజేతలతో కరస్పాండెంట్ రమణారెడ్డి, ఎస్ఐ తదితరులు

వేంపల్లె: మట్కా రహిత సమాజాన్ని నిర్మించేందుకు సమష్టికృషి చేయాలని ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావడానికి పిల్లలు కృషిచేయాలని సలహా ఇచ్చారు. వేంపల్లె పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పరివర్తన పేరుతో మట్కా నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో చంద్రిక, నితీష, మునితేజ, క్రాంతి, లావణ్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులు పొందారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం రూ. 10వేలు ఆదాయం పొందాలి

వేంపల్లె: ప్రతి కుటుంబం కనీసం రూ. 10వేలు ఆదాయం పొందేలా ఉపాధి మార్గాలను పెంపొందిస్తామని డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ వసంతకుమారి పేర్కొన్నారు. వెలుగు ద్వారా రుణసౌకర్యం, ఇతర పథకాల ద్వారా స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తామన్నారు. వేంపల్లె వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో ఏపీఎం ఖాదర్‌వల్లి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మాబుచాన్, లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

తొండూరు: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కనకదుర్గయ్య పేర్కొన్నారు. గురువారం ఊడవగండ్లలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా రైతుల భూసమస్యలను, రికార్డుల్లో తప్పులు దొర్లిఉంటే సరిచేస్తామన్నారు. అనంతరం రైతులు తమ సమస్యలపై దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో ఆర్ఐ పద్మావతి, సర్వేయర్ ప్రభాంజనేయులు, వీఆర్వో గంగాధర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చవితి శుభాకాంక్షలు

పులివెందుల టౌన్: జిల్లా ప్రజలకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక ఉత్సవాలు వైభవంగా చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆయన ఆకాంక్షించారు.

ముమ్మరంగా ప్రచారం

పులివెందుల టౌన్: పట్టణంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల ప్రచార ముమ్మరంగా సాగుతోంది. గురువారం గురుప్రసాద్ ప్యానల్ తరపున తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు జగన్నాథరెడ్డి ఇతర నేతలు ఓటర్ల వద్దకెళ్లి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సంఘ నేతలు కృష్ణారెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపసర్పంచును పరామర్శించిన తులసిరెడ్డి



శివమ్మకు నివాళులర్పించి శ్రీనివాసులరెడ్డిని పరామర్శిస్తున్న దృశ్యం

వేంపల్లె: వేంపల్లె మండలం టి వెలమవారిపల్లె ఉపసర్పంచు దొంతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తల్లి శివమ్మ మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి పరామర్శించారు. గురువారం ఆ గ్రామానికి వెళ్లిన తులసిరెడ్డి శివమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతికి సంబంధించిన వివరాలను కుమారుడు శ్రీనివాసులరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచు రహీం తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి బొమ్మలే శ్రేష్టం

ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పులివెందుల టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి బొమ్మలను వాడాలని ఎస్ఐ రవి పిలుపునిచ్చారు. స్నేహిత అమృత హస్తం సేవా సమితి కార్యాలయంలో అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో మట్టి వినాయక బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు.



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ రవి